

ప్రతిభావంతుల ఎంపైర్

జర్నీ JOURNEY

- ఛాలెంజింగ్ కెరీర్ క్రికెట్ అంపైరింగ్
- ప్రతిభావంతులే ఈ సామ్రాజ్యాన్ని ఏలగలరు
- ప్రతి బంతిపై నిర్ణయం కీలకమే
- అటువంటి విధుల్లో సమర్థవంతుడనిపించుకున్న విశాఖ వాసి
- కుంచా పార్థసారథి ఘనత ఇది

... సెంటర్‌స్ప్రెడ్‌లో

ఆంధ్రజ్యోతి విశాఖ సిటీ

andhrajyothy.com | ఆదివారం 13 ఆగస్టు 2017 | 16 పేజీలు

స్వాతంత్ర్య సంబరాలకు ఏర్పాట్లు

- పోలీస్ పరేడ్ గ్రౌండ్ సిద్ధం
- 400 మంది ఉద్యోగులకు పురస్కారాలు

3

నాట్య విద్యాభారతి డాక్టర్ యామిని



డాక్టర్ యామిని కృష్ణమూర్తి

విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన నేషనల్ ఎమినెన్స్ అవార్డు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నాట్యకళాకారిణి పద్మవిభూషణ్ డాక్టర్ యామిని కృష్ణమూర్తిని సన్మానించారు. ఈ సందర్భంగా నాట్య విద్యా భారతి అవార్డుతోపాటు స్వర్ణ కమలం, లక్ష రూపాయల నగదు బహూకరించి సత్కరించారు.

... మెయిన్‌లో

జపాన్ శాస్త్రవేత్తకు గీతం ఫౌండేషన్ అవార్డు



డాక్టర్ టకాకి కజిత

నోబెల్ బహుమతి గ్రహీత, జపాన్ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ టకాకి కజిత గీతం ఫౌండేషన్ అవార్డును యూనివర్సిటీ గౌరవ ఛైర్మన్ ఎంవీవీఎస్ మూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం జరిగిన విశ్వవిద్యాలయం 37వ వ్యవస్థాపక దినోత్సవంలో అవార్డుతోపాటు రూ.పది లక్షల నజరానాతో సత్కరించారు.

... మెయిన్‌లో

టోల్ దోపిడీ



ఇంకెన్నాళ్లు?

- అగనంపూడిలో కొనసాగుతున్న టోల్‌గేటు
- రోజుకు రూ.16 లక్షల ఆదాయం
- జీవీఎంసీ పరిధిలో ఉన్నా కొనసాగింపు
- ప్రభుత్వం డీనోటిఫై చేసినా పట్టించుకోని అధికారులు
- ఎంపీ ప్రయత్నాలకు మోకాలడ్డు
- హైకోర్టులో గాజువాక బార్ అసోసియేషన్ కేసు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

అగనంపూడి టోల్‌గేటు ద్వారా జాతీయ రహదారుల సంస్థ విశాఖ ప్రజలను దోచుకుంటోంది. జాతీయ రహదారి విస్తరణ జరిగిన వెంటనే ఇక్కడ టోల్‌గేట్ ఏర్పాటు చేసి రుసుములు వసూలు చేయడం ప్రారంభించారు. సుమారుగా 19 ఏళ్లు కావస్తోంది. అప్పట్లో రహదారి నిర్మాణానికి రూ.60 కోట్లు వ్యయం కాగా, ఇప్పటివరకు ఫీజుల ద్వారా రూ.200 కోట్లు వసూలు ... మిగతా 14వ పేజీలో

ఎంతో ప్రత్యేకం.. ఎడమ చేతివాటం.!



- నేడు ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే..
- వందలో పది మందికి 'లెఫ్ట్ హ్యాండ్' వినియోగం
- బ్రెయిన్‌లో కుడి, ఎడమ భాగాల ప్రభావం వల్లే అలవాటు..
- ఎడమ చేతివాటం వాళ్లకు కొన్ని అనుకూల, ప్రతికూల పరిస్థితులు

2



షాడో బాస్

- కేజీహెచ్‌లో ప్రైవేటు వ్యక్తి పెత్తనం
- హెచ్‌వోడీలు, ఆర్‌ఎంవోల పట్ల దురుసు ప్రవర్తన
- అధికారిక సమావేశాల్లోనే హల్‌చల్
- కిందిస్థాయి సిబ్బందికి వేధింపులు
- ఉద్యోగాలు ఊడిపోతాయంటూ హెచ్చరికలు
- సూపరింటెండెంట్ మెతక వైఖరి

14

నేడు ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే..



చిరు ప్రాయంలో ఎడమ చేతితో తింటే తల్లిదండ్రులు ఒప్పుకోరు... స్కూల్‌లో ఎడమ చేతితో రాస్తే తోటివారి నుంచి ఎగతాళి... ఎడమ చేతితో పనులు చేస్తే సమాజం వింతగా చూస్తుంది. ఏంటీ.. ఎడమ చేతితో పనులు చేయడం వల్ల ఇన్ని సమస్యలున్నాయని అనుకుంటున్నారా..? అవును... ఇది మేమంటున్న మాట కాదండి... సమాజంలోని లెఫ్ట్ హ్యాండర్స్ వ్యక్తం చేస్తున్న ఆవేదన ఇది. వీటితోపాటు అనేక సమస్యలు లెఫ్ట్ హ్యాండర్స్‌ను వేధిస్తున్నాయన్న భావనతో పాటు, సమాజానికి లెఫ్ట్ హ్యాండర్స్‌పై ఉన్న భావనను తొలగించాలని కోరుతున్నారు. ఆదివారం ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..



ఎడమ చేతివాటం.. ఎంతో ప్రత్యేకం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రపంచవ్యాప్తంగా ఎడమ చేతివాటం వారిపై ఉన్న కొన్నిరకాల అపార్థాలు, అపోహలను తొలగించాలన్న ఉద్దేశంతో 1976 ఆగస్టు మూడున మొదటిసారిగా 'లెఫ్ట్ హ్యాండర్స్ డే'ను నిర్వహించారు. ఆ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న లెఫ్ట్ హ్యాండర్స్ ఒక దగ్గర చేరి తమ అనుభవాలను, ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజేయడంతోపాటు లెఫ్ట్ హ్యాండ్ అలవాటు వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలియజెప్పేందుకే ఈ 'డే'ను నిర్వహిస్తున్నారు.

ఎందుకోసం..?

సమాజంలో అధిక శాతం మంది కుడి చేతివాటం వాళ్లే కావడం వల్ల అందుకు అనుగుణంగానే కొన్ని రకాల సాంకేతిక పరికరాలను రూపొందించారు. దీంతో ఎడమచేతివాటం ఉన్నవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతోపాటు చిన్న వయసు నుంచే ఎడమ చేతివాటం వారిపై సమాజంలో ఒక రకమైన చిన్నచూపు ఉంది. కంప్యూటర్ ఆపరేటింగ్ చేసే సమయంలో, పరీక్ష టేబుల్స్‌తో పాటు పలు పరికరాలు, వస్తువులను రైట్ హ్యాండర్స్‌ను దృష్టిలో పెట్టుకునే రూపొందిస్తున్నారు. అటువంటి వాటితో లెఫ్ట్ హ్యాండర్స్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ఈ సమస్యలను ఎదుర్కొంటూనే కుడి చేతివాటం వారితో పోటీ పడుతూ ఎలా ఎదగాలో తెలియజేసేందుకు ఎడమ చేతివాటం క్లబ్‌ను ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఇవీ అనుకూలతలు

సాధారణంగా కుడి చేతివాటం వారితో పోల్చితే ఎడమ చేతివాటం వారిలో కొన్ని రకాల అనుకూలతలు ఉన్నట్టు పలు సర్వేల్లో వెల్లడైంది.

- డ్రైవింగ్ టెస్ట్‌లో కుడి చేతివాటం వారితో పోలిస్తే ఎడమ చేతివాటం వారు విశేషంగా రాణిస్తున్నట్టు వెల్లడైంది. కుడి, ఎడమ చేతివాటం గల బ్రదర్స్, సిస్టర్స్‌కు నిర్వహించిన డ్రైవింగ్ టెస్ట్‌లో 57 శాతం మంది ఎడమ చేతివాటంఉన్నవాళ్లు రాణించి డ్రైవింగ్ టెస్ట్ పూర్తి చేయగలిగారు.
- ఎడమ చేతివాటం వారితో పోలిస్తే కుడి చేతివాటం వారు అధికంగా సంపాదిస్తున్నట్టు పలు సర్వేల్లో వెల్లడైంది. యూఎస్ నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ రీ సెర్చ్ ప్రకారం ఎడమ చేతివాటం వాళ్లు కుడి చేతివాటం వారికంటే 15 శాతం అదనంగా ఆర్జించే పనులను చేస్తున్నట్టు వెల్లడైంది.
- రైట్ హ్యాండర్స్‌తో పోలిస్తే ఎడమ చేతివాటం వాళ్లు అత్యంత వేగంగా కంప్యూటర్ కీ బోర్డ్‌లో టైప్ చేస్తున్నారు. కుడి చేతివాటం వాళ్లు 450 వర్డ్స్ టైప్ చేస్తే లెఫ్ట్ హ్యాండర్స్ 3,400 వర్డ్స్‌ను వేగంగా టైప్ చేయగలరని ఒక సర్వేలో వెల్లడైంది.
- టెన్నిస్, బాక్సింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో కుడిచేతివారితో పోలిస్తే ఎడమ చేతివాటం క్రీడాకారులు అద్భుతంగా రాణించేందుకు అవకాశం ఉంది. వారిలో రైట్, లెఫ్ట్ బ్రెయిన్ పనితీరు వల్ల ఇది సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

వందలో పది మందికి 'లెఫ్ట్ హ్యాండ్' వినియోగం

బ్రెయిన్‌లో కుడి, ఎడమ భాగాల ప్రభావం వల్లే అలవాటు..

ఎడమ చేతివాటం వాళ్లకు కొన్ని అనుకూల, ప్రతికూల పరిస్థితులు

- విజువల్ ఆర్ట్స్ క్రియేషన్‌లో అద్భుతంగా రాణించగల సామర్థ్యం రైట్ హ్యాండర్స్ వారికంటే ఎడమ చేతివాటం వారిలో అధికంగా ఉంటుంది.
- వేగంగా ఆలోచించడంలోనూ, సమస్యలను పరిష్కరించుకోవడంలో రైట్ హ్యాండర్స్ కంటే లెఫ్ట్ హ్యాండర్స్ స్పీడ్‌గో ఉంటారు.

ప్రతికూలతలు కూడా..

- కంప్యూటర్ వినియోగించే సమయంలో కీ బోర్డు, మౌస్ విషయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.
- కత్తెర వినియోగంలో, పరీక్షలు రాసేందుకు అనువైన బెంచ్‌లు, టేబుళ్లు లేకపోవడం.
- బైక్ స్టాండ్ వేసే సమయంలో ఇబ్బంది పడతారు.
- దేవుడి ప్రసాదంతోపాటు మరేదైనా ఎడమ చేతితో తీసుకోవడం.
- సమాజంలో ఎడమ చేతితో పనులు చేస్తున్న వారిని అదోలా చూడడం.

ఎడమ చేతివాటంలో ప్రముఖులు

ఎడమ చేతివాటం కలిగిన వారిలో ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రముఖులున్నారు. అయినా చాలామందికి ఆ విషయమే తెలియదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ఒబామా, బిల్‌గేట్స్, అరిస్టాటిల్, అలెగ్జాండర్, మేడం క్యూరీ, జార్జిబుష్, బిల్‌క్లింటన్, రోనాల్డ్ రాగన్, క్రికెటర్లు అలెన్‌బోర్డర్, సౌరవ్ గంగూలీ, రతన్ టాటా, యువరాజ్‌సింగ్, కరన్ జోహార్, అమితాబ్ బచ్చన్ వంటి ఎంతోమంది ఈ జాబితాలో ఉన్నారు. వీరంతా ఏదో ఒక సందర్భంలో ఎడమ చేతివాటం వల్ల ఇబ్బందులు పడినవారే కావడం గమనార్హం.!



జన్యుపరమైన కారణాల వల్లే..

ప్రపంచవ్యాప్తంగా ఉన్న జనాభాలో 88 నుంచి 90 శాతం మంది ప్రజలు రైట్ హ్యాండర్స్ ఉండగా... ఏడు నుంచి తొమ్మిది శాతం మంది లెఫ్ట్ హ్యాండర్స్, ఒకటి నుంచి రెండు శాతం మంది రెండు చేతులను వినియోగించే వారున్నారని నిపుణులు చెబుతున్నారు. జన్యుపరమైన కారణాల వల్ల మాత్రమే ఎవరైనా రైట్ హ్యాండర్‌గా, లెఫ్ట్ హ్యాండర్‌గా అయ్యేందుకు అవకాశం ఉంది. అటువంటి కారణాలు వారికి తెలియకుండానే అలవాట్లుగా మారి ఆయా చేతులతో జరుగుతుంటాయి. రైట్ హ్యాండర్స్‌కు ఎడమ చేతివైపు ఉండే బ్రెయిన్ 90 శాతం వరకు ప్రభావవంతంగా ఉంటే, ఎడమ చేతివాటం వారికి 50 శాతం మాత్రమే కుడిచేతి వైపు ఉండే బ్రెయిన్ ప్రభావవంతంగా ఉంటుంది. మరో 50 శాతం కుడి, ఎడమ వైపుల ఉండే బ్రెయిన్ ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల ఎడమచేతి అలవాటు ఉన్న వారికి కొంతవరకు కొన్ని రకాల అవకాశాలు అదనంగా ఉంటాయని పలు పరిశోధనల్లో వెల్లడైంది. ఈ కారణం వల్ల మ్యూజిక్, మ్యాథ్స్, స్పోర్ట్స్ వంటి వాటిలో విశేషంగా రాణించేందుకు ఎడమ చేతివాటం వారికి అవకాశం ఉంటుంది.

ఆలోచన విభిన్నంగా ఉంటుంది



రైట్ హ్యాండర్స్‌తో పోలిస్తే లెఫ్ట్ హ్యాండర్స్ ఆలోచన విధానం కొంత విభిన్నంగా ఉంటుంది. ప్రధానంగా లెఫ్ట్ హ్యాండర్స్ నిజాయితీగా, నిక్కచ్చిగా ఉంటారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. అదే సమయంలో ఏదైనా పనిని తలపెడితే దానిని పూర్తి చేసేంతవరకు వదిలిపెట్టని మనస్తత్వం వీరిలో ఉంటుంది. లెఫ్ట్ హ్యాండర్‌గా ఉండడం వల్ల ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బంది అనిపించలేదు. అతి కొద్దిమందిలో మాత్రమే కనిపించే ఈ అలవాటు ఉండడం వల్ల మా పనితీరు, అలవాట్లను చాలా మంది గమనించేందుకు ఆసక్తిచూపిస్తుంటారు.

-ఏపీఎస్ సత్యనారాయణ, లెఫ్ట్ హ్యాండర్

పది శాతం మంది లెఫ్ట్ హ్యాండర్స్



సమాజంలో ప్రతి వంద మందిలో పది మంది లెఫ్ట్‌హ్యాండర్స్ ఉన్నారు. ప్రధానంగా మెదడు లోని కుడి, ఎడమ భాగాల పనితీరు ప్రభావం వల్లే రైట్, లెఫ్ట్ హ్యాండర్స్ అలవాట్లు ఉంటాయి. రైట్ సైడ్ మెదడు అధిక ప్రభావవంతంగా ఉన్నవారిలో లెఫ్ట్ హ్యాండర్ అవుతుంటారు. ఫ్యామిలీ హిస్టరీ వంటి అంశాలేమీ దీనికి కారణం కాదు. అయితే లెఫ్ట్ హ్యాండర్ కావడం వల్ల కొన్ని ఇబ్బందులు, అనుకూలతలు కూడా ఉన్నాయి.

-డాక్టర్ ఎం.మధుసూదన్‌బాబు, ప్రముఖ వైద్యుడు



వర్షంలో ఆగని ప్రయాణం..

భారీ వర్షం

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నగరంలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోత, ఎండ తీవ్రతతో అనిశ్చిత వాతావరణం నెలకొంది. మధ్యాహ్న సమయానికి మేఘాలు కమ్ముకొని ఉరుములతో కూడిన వర్షం మొదలైంది. నగరంలో అన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. బీచ్ రోడ్ పరిసరాల్లో వర్షం ఎక్కువగా కురిసింది. మధ్యాహ్న సమయంలో ఇళ్లకు ద్విచక్ర వాహనాలపై వచ్చిన వారంతా తడిసి ముద్దయ్యారు. లోతట్టు ప్రాంతాలు జయమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం కూడా చిరుజల్లులు కురవడంతో వాతావరణం చల్లబడింది.



చెరువును తలపిస్తున్న రోడ్డు

150 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో శనివారం 150 మీటర్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జంక్షన్, ముస్తఫా జంక్షన్, పాత కూర్మన్నపా లెంలో విద్యార్థులు ర్యాలీ చేశారు.



శాంతిస్థాపనలో యువతే కీలకం

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

ఘనంగా యువజనోత్సవం ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

సిరిపురం: శాంతిస్థాపనలో యువతే కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం సిరిపురంలోని వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజనోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవవనరుల అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు. క్రమశిక్షణ, విద్య, సేవాగుణం ఉన్న యువతకు ఉన్నత భవిష్యత్తు చేకూరుతు ందన్నారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అభ్యసించిననాడే దేశ ప్రగతి సాధ్య మన్నారు. జాయింట్ కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ శాంతి దూతలుగా యువతను చూడాలనేదే అంతర్జాతీయ యువజన దినోత్సవ ప్రధాన ఆంశమన్నారు. యువత హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటూ విజ్ఞాన పరిధిని పెంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ సిరి, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి.రమణమూర్తి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి సత్యసాయిశ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్. జిల్లా కోఆర్డినేటర్ ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, ఏయూ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.ఎ.డి.పాల్ పాల్గొన్నారు. యువజనోత్సవాల సందర్భంగా వివిధ ఆంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



విద్యార్థుల నృత్య ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవాలకు ఏర్పాట్లు

ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప హాజరు

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఆగస్టు 15న పోలీసు పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆయనతోపాటు జిల్లా మంత్రులు అయ్యన్న, గంటా శ్రీనివాసరావు ఉత్సవాలకు హాజరుకానున్నారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, పిరమిడ్ ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాల ఏర్పాటుపై సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ పథకాలపై ప్రగతి శకటాలను సిద్ధం చేసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వ్యవసాయ, విద్య, ఆరోగ్యం, ఉద్యాన, గిరిజన సంక్షేమ, గృహనిర్మాణ, నీటియాజమాన్య సంస్థ, అటవీశాఖల తరుపున ప్రగతి శకటాలు స్వాతంత్ర్య దినోత్సవాల్లో ప్రదర్శించనున్నారు. ఈసారి జిల్లాలో ఉత్తమ సేవలందించిన సుమారు 400 మందికిపైగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారాలు అందించేందుకు కసరత్తు జరుగుతోంది. ఆయా శాఖల అధికారుల ద్వారా ఉద్యోగుల సేవల వివరాలను సేకరిస్తున్నారు. పోలీసు శాఖ సాహస ప్రదర్శనలు, బైక్ విన్యాసాలు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి.

ఇగ్నో ఎంబీఏ ప్రవేశపరీక్ష దరఖాస్తుల గడువు పెంపు

ఎంవీపీ కాలనీ: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ఎంబీఏ కోర్సులో నిర్వహించే ప్రవేశపరీక్ష దరఖాస్తుల గడువు ఈనెల 21వ తేదీ వరకు పొడిగించినట్టు ఇగ్నో ప్రాంతీయకేంద్రం సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 50శాతం మార్కులు సాధించనవారు అర్హులని తెలిపారు. రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులు 45 శాతం మార్కులు సాధించిన వారు ఈ ప్రవేశపరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. ఎంబీఏ కాలవ్యవధి రెండేళ్లలో పూర్తవుతుందని తెలిపారు. ప్రవేశపరీక్ష సెప్టెంబరు 24వ తేదీన జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 0891 2511200/300, 8499084428 నంబర్లను సంప్రతించాలని తెలిపారు.

ఎయిర్‌పోర్టు లాంజ్ నిర్మాణం పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): విమానాశ్రయంలో నిర్మాణంలోవున్న లాంజ్ పనులను నెలాఖరు నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. శనివారం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యమంత్రి విశ్రాంతి గది, సందర్శకుల గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈనెలాఖరుకు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ లక్ష్మనారాయణ, ఎన్‌టీపీసీ, గృహనిర్మాణశాఖ అధికారులు ఉన్నారు.



పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

'గరగపర్రు బాధితులకు న్యాయం చేయండి'

ఉక్కుటౌన్‌షిప్: గరగపర్రు ప్రాంతంలోని సాంఘిక బహిష్కరణ బాధితులను జీవన స్రవంతిలో కలిపి దోషులపై చర్యలు తీసుకోవాలనికేంద్ర న్యాయ శాఖ మంత్రి రామ్‌దాస్ అధవాలేను ఉక్కు ఏఐటీయూసీ నాయకులు బి.వెంకటరావు, యేల్లేటి శ్రీనివాసరావు కోరారు. ఢిల్లీలో శనివారం మంత్రిని కలిసి విన్నవించారు. దళితులను వెలివేయడం దుర్మార్గమని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దళితులకు రాజ్యాంగపరంగా హక్కులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

భక్తులతో కిటకిటలాడిన సింహగిరి

సింహాచలం: నాలుగురోజుల వరుస సెలవులు ప్రారంభంకావడంతో వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో శనివారం సింహగిరి కిటకిటలాడింది. వేకువజామున కొండదిగువ వరాహ పుష్కరిణిలో పవిత్రస్నానాలు ఆచరించి సింహాచలానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని భైరవవాకలోని భైరవస్వామిని దర్శించుకుని అమృత కలశాలను సమర్పించి పూజలు చేశారు. అనంతరం పలువురు సింహగిరికి మెట్లమార్గంలో చేరుకోగా మరికొందరు రోడ్డుమార్గంలో బస్సుల్లో చేరుకున్నారు. కేశఖండనశాలలో తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకుని ఆలయంలో తమ ఆరాధ్యదైవం సింహాద్రి అప్పన్నస్వామిని దర్శించుకున్నారు. రద్దీ పెరగడంతో కేశఖండనశాల వద్ద, దర్శనాల క్యూల వద్ద, ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్ద భక్తులు బారులుదీరి కనిపించారు.



దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

మధురవాడ సమీప కారు షెడ్డు జంక్షన్ బస్టాపు దగ్గర షెల్టర్ ఏర్పాటు చేయాలి. జాతీయ రహదారిలో ఉన్న ఈ బస్టాపునకు అధిక సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. షెల్టర్ లేకపోవడం వల్ల వారంతా ఎండా వానలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి షెల్టర్ ఏర్పాటునకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

-మండ హనుమంతరావు, ఎంవీపీకాలనీ

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఆనందపురం, ఆగస్టు 12:

మండలం దబ్బంద విద్యుత్తు ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపడుతున్నందున ఆదివారం వివిధ గ్రామాలలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ రమణ తెలిపారు. దబ్బంద, ఎన్‌జీఆర్‌పురం, గండిగుండం, జీఎస్ అగ్రహారం, మామిడిలోవ, రామవరం తదితర గ్రామాలలో ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

ఒరిగామితో గణిత బోధన సులభం

సింహాచలం : జపాన్ ప్రాచీన కళ 'ఒరిగామి'తో గణిత శాస్త్రాన్ని బోధించడం మరింత సులభం అవుతుందని తెనాలికి చెందిన ఫెసిలిటేటర్ డాక్టర్ ఎం.జి.వి. సీతాపతి అన్నారు. సింహాచలం గురుకుల పాఠశాలలో శనివారం జరిగిన 'ఒరిగామి'తో మానసిక వికాసం అనే అంశంపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ఆయన కాగితాలతో వివిధ ఆకృతులను తయారు చేయడం ద్వారా గణిత శాస్త్రాన్ని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించవచ్చు అని సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

సింహాచలం : వరాహలక్ష్మీ నృసింహస్వామికి శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ సేవ చేశారు. ఆర్జిత సేవల్లో భాగంగా వారానికి ఒకసారి ప్రతి శనివారం సాయంత్రం ఆలయ ఆస్థాన మండపంలో దీనిని నిర్వహిస్తారు. దీనిలో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సింహాసనంపై ఉంచారు. దేవస్థానం నిర్ణయించిన రూ.250 చెల్లించి పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి స్వామివారికి షోడశోపచారాలతో పూజలు చేసి నృసింహ అష్టోత్తర శతనామావళితో అర్చనలు చేశారు. స్వామివారికి హారతలు అర్పించిన అనంతరం భక్తులు ఆస్థానమండపం స్తంభాలకు ఏర్పాటు చేసిన దీపపు కుందెలలో వేయి దీపాలను వెలిగించారు.



ఆలయంలో దీపారాధన చేస్తున్న భక్తులు

అమ్మవారికి లక్ష జాజుల పూజ

భీమునిపట్నం: శ్రావణ మాస పూజల్లో భాగంగా శనివారం భీమిలి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే లక్ష్మి అమ్మవారికి లక్ష జాజుల పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు గుదిమెళ్ల వెంకట అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి గాడు అప్పలనాయుడు, రేలంగి వెంకట అప్పలనరసయ్య, ఆదిమూలం నాగరాజుల పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.



లక్ష జాజులతో అలంకరించిన అమ్మవారు

బీజేపీ బలోపేతానికి కృషి

మధురవాడ : జీవీఎంసీ 5వ డివిజన్‌లో బీజేపీ బలోపేతానికి కృషిచేయనున్నట్లు వార్డు పార్టీ అధ్యక్షుడు బండారు అనిల్‌కుమార్ తెలిపారు. మధురవాడలో శనివారం నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని కోరారు. అనంతరం 5వ వార్డులో కొందరు ఉత్సాహవంతులకు పదవులను పార్టీ కార్యదర్శి పవన్‌కుమార్ ప్రకటించగా, అనిల్‌కుమార్ వారికి నియామక పత్రాలు అందించారు. వార్డు ఉపాధ్యక్షులుగా పడమట భవానీ, జి.అప్పారావు, ఎం.లక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా కొత్తల అరుణప్రసాద్, కోశాధికారిగా గుడివాడ వెంకటరామయ్య, కార్యదర్శులుగా గండేటి చంద్రమోహన్, ఎన్.వెంకటరమణ నియమితులయ్యారు.భీమిలి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కోరాడ శంకరరావు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మల్లువలస జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలతో నాయకులు

మజ్జిపేటలో భాషాదినోత్సవం



పాటలు ఆలపిస్తున్న బాలికలు

భీమునిపట్నం(రూరల్): మండలం మజ్జిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ప్రత్యేకంగా పాటల పోటీలు నిర్వహించారు. భాషా ప్రాధాన్యాన్ని వివరించే విధంగా పాటలు ఆలపించాలని నిబంధన విధించడంతో అందుకు అనుగుణంగా వీరు పాటలు పాడారు. కార్యక్రమంలో పలువురు బాలికలు గ్రూపులుగా ఏర్పడి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజేత బాలికలకు ఆగస్టు 15 నాడు జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో బహుమతులు అందిస్తామని తెలిపారు.

రహదారి పనులకు భూమి పూజ

ఎండాడ: వివేకానందనగర్‌లో రూ.19 లక్షలతో నిర్మించనున్న రహదారి పనులకు టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎండాడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చినగోపీ, జూ పార్కు సలహా సంఘం సభ్యుడు సారిపిల్లి శ్రీనివాస్, టీడీపీ ఆరో వార్డు అధికార ప్రతినిధి చెట్టుపల్లి సన్యాసిరావు, వార్డు తెలుగు యువత ఉపాధ్యక్షుడు మురళీ, రామకృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు దొరబాబు, సూరిబాబు రెడ్డి, మంగాదేవి వివేకానందనగర్, వెల్ఫేర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహ స్వామి సన్నిధిలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి గ్రామానికి చెందిన టి.వెంకటేశ్వరరావు దంపతులు రూ.లక్షా11వేలు విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని దాత కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం ఆలయ ఏఈవో ఆర్వీవీఎస్ ప్రసాద్‌కు నగదు రూపంలో అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అంతరాలయంలో స్వామివారి ఉచిత దర్శనం, వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదం అందజేశారు.

పెరిగిన ఉల్లి, తగ్గిన ఆనప ధరలు

ఈ వారం మార్కెట్ సమీక్ష

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లోని ఈ వారం విక్రయించిన కూరగాయల్లో ఉల్లి ధర పెరిగింది. ఈ సరకు మహారాష్ట్ర నుంచి దిగుమతి అవుతోంది. ప్రస్తుతం తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో పండుతున్న ఈపంటకు ప్రస్తుతం సీజన్. అయితే ఈ ఏడాది ఈ పంటరైతుల చేతికందలేదు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు మహారాష్ట్ర సరకునే తరలిస్తున్నారు. కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు కొద్దిరోజులుగా అంతంత మాత్రంగానే ఉల్లి దిగుమతి అవుతోంది. ఈ శనివారం 50 టన్నుల ఉల్లిపాయలు దిగుమతి అయ్యాయి. వాస్తవానికి కనీసం 100 టన్నుల సరకు అవసరం. అందుకు భిన్నంగా సగానికి సగం సరకు మాత్రమే దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ ఏర్పడింది. పదికిలోల ఉల్లిపాయల ధర 280గా పలికింది. విజయనగరం జిల్లాకు చెందిన మానాపురం, రామభద్రపురంతో పాటు రాజమండ్రి, హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఆనపకాయపాదులు జోరందుకున్నాయి. గత కొద్దిరోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు ఆనపకాయలు విరివిగా పండడంతో రై తులు వీటిని ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. దీనిలో భాగంగా జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు శనివారం 50 కిలోలు పట్టే వంద బస్తాల ఆనపకాయలను రైతులు తరలించారు.

ఇతర కూరగాయలు యథావిధిగా దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ లేక విక్రయ ధర తగ్గింది. శనివారం పదికిలోల ధర వంద రూపాయలు దాటలేదు.

ఇతర కూరగాయల ధరలిలా ఉన్నాయి...

25కిలోల టమాటా రూ.1,000, పదికిలోల కాలీఫ్లవర్ రూ.200, క్యాబేజీ రూ.100, వంకాయలు రూ.150, మరోరకం రూ.200, చేమ రూ.250, కంద రూ.300, క్యారెట్ రూ.300, బీట్‌రూట్ రూ.300, పచ్చిమిర్చి రూ.350, అల్లం రూ.450, దొండ రూ.350, బెండకాయలు రూ.200, బీన్స్ రూ.450, బరబాటీ రూ.360, బీర రూ.350, పొటల్స్ రూ.400, కాకర రూ.250, ఆగాకర రూ.350, దోసకాయలు రూ.150, మునగకాడలు రూ.400 ధర పలికింది.



సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం

రంగుల తెరచాపలు పంపిణీ



భీమునిపట్నం(రూరల్): మండలం నాగమయ్యపాలెం, అన్నవరం తదితర తీర గ్రామాలలో మత్స్యకారులకు రంగుల తెరచాపలను అధికారులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు తెల్ల తెరచాపలను వీరు వినియోగించేవారు.ఈ ప్రాంతంలో మత్స్యకారులకు గుర్తుగా పసుపు రంగులో ఉన్న తెరచాపలను అందించారు. సముద్రంలో ఈ రంగు తెరచాపలతో పడవలు కనిపిస్తే ఇవి అన్నవరం ప్రాంతానికి చెందినవని గుర్తించడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. సాధారణంగా తెరచాప ఖరీదు రూ.5వేలు ఉంటుంది. దీనిని మత్స్యకారులకు రాయితీపై అందిస్తున్నారు. అందువల్ల చాలామంది వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

పాలకుర్తికి ఘన నివాళి



పాలకుర్తి రాంబాబుకు నివాళులర్పిస్తున్న నేతలు

భీమునిపట్నం: భీమిలి అర్బన్ టీడీపీ అధ్యక్షుడు దివంగత పాలకుర్తి రాంబాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భీమిలి, తగరపువలస జోన్ టీడీపీ కమిటీలు నిర్ణయించాయి. శనివారం మంత్రి గంటా క్యాంపు ఆఫీసులో పాలకుర్తి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. భీమిలి, తగరపువలస జోన్‌ల టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్, కార్యకర్తలు పాలకుర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పాలకుర్తి రాజా, జి.పోలిరాజు, రవ్వ వెంకటరావు, పెంటపల్లి యోగేశ్వరరావు, ఎం.వి.గురుమూర్తి, చిలకా నర్సింగరావు, బి.నీలకంఠం, కె.రాంబాబు, ఆర్జి శంకరరావు, కొప్పల కృష్ణారావు, తమ్మిన సూరిబాబు, అప్పికొండ అప్పలనాయుడు, గాడు సన్యాసినాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

ఆనందపురం: స్థానిక విద్యావనరుల కార్యాలయం వద్ద శనివారం మండలంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. సర్వశిక్షా భియాన్ అధికారుల ఆదేశాల మేరకు ఈ పోటీలను ఏర్పాటు చేశారు. కబడ్డీ, పరుగు పందెం, ఖోఖో, నృత్యాలు తదితర పోటీలు నిర్వహించారు. విద్యావనరుల కేంద్రానికి చెందిన దివ్యాంగ శాఖ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సరోజినిల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.

అప్పన్న సేవలో ప్రముఖులు

సింహాచలం: వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని శ్రీకాకుళం జిల్లా ఐఏఎస్ అధికారి రోణంకి గోపాల కృష్ణ శనివారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారులు స్వామి ప్రసాదం అందించారు.

అపర్ణా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ సమీపంలో ఉన్న అపర్ణ ఆర్ఎంసీ కంపెనీలో విధుల నుంచి తొలగించిన ఎనిమిది మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం కంపెనీ ఎదుట ఆందోళన చేపట్టారు. అపర్ణలో అన్యాయంగా కార్మికులను తొలగించి కంపెనీ యాజమాన్యం ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులతో పనులు చేయిస్తోందని సీటూ నగర కార్యదర్శి డి.అప్పలరాజు ఆరోపించారు. కార్మికులను తిరిగి పనిలోకి తీసుకునే వరకు నిరసన శిబిరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కనీసం కార్మికులు, కార్మిక సంఘాల నాయకులతో కూడా అపర్ణా యాజమాన్యం చర్చించడానికి అంగీకరించడం లేదని అప్పలరాజు అన్నారు. ఇప్పటికైనా సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి యాజమాన్యం అంగీకరించాలని ఆయన కోరారు. ఈ నిరసన శిబిరంలో త్రినాథ్, బాబు, పి.రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమ ఎదుట దీక్ష చేస్తున్న కార్మికులు

అభివృద్ధి పనులు ప్రారంభం

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ కె.పద్మ శనివారం ప్రారంభించారు. ఈగ్రామంలోని ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి నిర్మించిన ఎన్టీఆర్ సుజలధార పథకాన్ని, రూ.5లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.సూరమ్మ, కార్యదర్శి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

వేయి చేతుల గణపతి విగ్రహం పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ సెంటర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకో ఫ్రెండ్లీ వేయి చేతుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు రాఖేష్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన వేయి చేతుల వినాయక విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాఖేష్ మాట్లాడుతూ దేవరాపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.పర్యావరణ సహిత మట్టి విగ్రహం రూపొందిస్తున్నామన్నారు. ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించడమే తమ ధ్యేయమన్నారు. ఏపీఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నియంత్రణలో ప్రతి ఒక్కర్ని భాగస్వామ్యం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. దీనిని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీ సాయంత్రం 7గంటల నుంచి 8గంట వరకు ప్రజలందరూ విద్యుత్ వాడకం నిలిపి వేసి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకునే వారు 7095233883 నంబరులో సంప్రతించాలని కోరారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

విద్యార్థినులకు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ

భీమునిపట్నం: పట్టణంలోని నిరుపేద విద్యార్థినులకు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ అందించనున్నామని కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 15వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ కేంద్రంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు బేసిక్స్, వర్డ్, ఎక్సెల్, ఎం.ఎస్.ఆఫీసు కోర్సులలో అనుభవజ్ఞులైన శిక్షకులచే బోధన జరుగుతుందని చెప్పారు. ప్రతిరోజు కలిగొట్ల వారి వీధిలో ప్రారంభించబోయే ఈ కేంద్రంలో మధ్యాహ్నం 3నుంచి 4.30 గంటలవరకూ ఈ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనాథ బాలలకు అన్నసమారాధన

భీమునిపట్నం: కృష్ణాకాలనీ నవజీవన్ అనాథ ఆశ్రమంలో బాలలకు శనివారం ఆనందపురం మండలం బాకూరుపాలెంకు చెందిన కోరాడ ఆదినారాయణ తదితరులు అన్నసమారాధన నిర్వహించారు. ఆదినారాయణ అన్న లక్ష్మణరావు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిన్నారులకు కంచాలు పంపిణీ



పిల్లలకు కంచాలు అందిస్తున్న దృశ్యం

ఆనందపురం: మండలం కుసులవాడ పంచాయతీలో కుసులవాడ, గొల్లలపాలెం ఎస్సీ కాలనీలో పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు కంచాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ షిణగం అప్పలస్వామి 25వ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుమారులు పంపిణీ చేశారు. కంచాలతో పాటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పట్నాయకుని ఓంకారనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

భీమునిపట్నం: మండలం కాపులుప్పాడలో శనివారం డ్రైనేజీ నిర్మాణ పనులకు పంచాయతీ సర్పంచ్ నారు సంతోష్ ఎల్లాజీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ బోర బంగారురెడ్డి, తెలుగుదేశం నాయకులు శీరపు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

భీమునిపట్నం: భీమిలి బీచ్‌రోడ్డు నగరపాలెం వద్ద ఉన్న ది ప్రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఆ స్కూల్ చైర్మన్ దమిందర్‌సింగ్, ప్రిన్సిపాల్ ఎస్లిన్ కౌర్ ఆనంద్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటైంది.

ఆ స్కూల్‌లోని 5 నుంచి పదో తరగతి విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

గోశాల గిరిజన కాలనీలో అభివృద్ధి పనులు

సింహాచలం: గోశాలలోని సింహగిరి నిర్వాసితులైన గిరిజనుల కాలనీలో మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ.20లక్షల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు టీడీపీ నగర ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ తెలిపారు. గోశాల లే అవుట్‌లో ప్రారంభమైన అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం కాలనీకి చెందిన గిరిజనులతో సమస్యలపై చర్చించారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

•జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు

భీమునిపట్నం: భారీ వర్షాల కారణంగా మూడు రోజులు అప్రమత్తంగా వుండాలని భీమిలి జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడు ప్రజలను కోరారు. భారీ వర్షాలు వున్నాయని జిల్లా, జీవీఎంసీ ఉన్నతాధికారులు తెలియజేసినందున భీమిలి జోనల్ కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల వారు వెంటనే జోనల్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.

అలాగే, కాలువల్లో చెత్తచెదాలతో రహదారులపై మురుగు ప్రవహించే పరిస్థితుల్లో కూడా సంబంధిత శానిటేషన్ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. భీమిలి జోనల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆర్.రవికుమార్: 8008303034కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే, భీమిలిలో శానిటరీ మేస్త్రీలు ఆర్.రవి, బి.నాగేంధ్ర, బి.పోలిరాజులకు 9110308599, 8309743203, 9618390322లకు ఫోన్ చేయాలని కోరారు. అలాగే, తగరపువలస ఏరియా ప్రజలు శానిటరీ మేస్త్రీలు బి.పరదేశి, జి.పైడిరాజు, బి.వెంకటరమణలకు 9963238062, 9059663040, 7893733959లకు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన తెలిపారు.





ASTROLOGY

★ మీ జాతకం తెలుసుకొనుటకు, సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించండి. నవగ్రహ జ్యోతిష్యాలయం, అక్కయ్యపాలెం. సంప్రః 9493426459
AJV_394576



AGRI BUSINESS

NURSERY

★ ఇకోఫ్రెండ్స్ నర్సరీ : మలబారు, వేప, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, కొబ్బరి అన్నిరకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్. సంప్రః 9848311236, 9246651236
AJV_394605



AUTOMOTIVE

AUTOMOTIVE

WANTED VEHICLE

Maruti Omni Vehicle Business Purpose కొరకు మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న వెహికల్ కావలెను.

అగరబత్తి మార్కెటింగ్ సేల్స్ చేయుటకు సేల్స్ బోయ్స్ / గర్ల్స్ కావలెను.

9052534730
9393202010



BOREWELLS

★ **SREE RAM** బోర్‌వెల్స్, 41/2 మరియు 61/2 బోర్లు అనుభవజ్ఞులైన డ్రిల్లర్లతో హైప్రజర్ ప్రూ, కంప్రెసరులతో వేయుట మా ప్రత్యేకత. ఫోన్ : 8106655999, 7287876666
AJV_394553



BUSINESS OFFER

★ శరవేగముగా అభివృద్ధిచెందుతున్న ప్రముఖ ఫుడ్ ఇండస్ట్రీ కొరకు పార్టనర్స్, ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌బాయ్స్, గర్ల్స్ కావలెను. సం॥ప్ర॥ 9705721102, 8523049296
AJV_394601

LOANS

★ **అతితక్కువ సమయంలో** అన్ని రకముల హౌసింగ్, మార్టిగేజ్, కనస్ట్రక్షన్ అన్ని బ్యాంకు లోన్సు ఇప్పించబడును. సంప్రః 9581503068, 9494131255
AJV_394577

CHANGE OF NAME

I, Undersigned **KELAMANE BINA SHETTY (Old Name),** R/o.43-17-4, TSN Colony, Venkata Raju Nagar, Visakhapatnam-530002. Shall hence forth be known and called as **GOLLAPALLI BHAGYALAKSHMI (New Name), W/o. GOLLAPALLI KAMARAJU VARA PRASAD.**



CATERING

★ **శ్రీ భారత్ కేటరింగ్,** 60 ft. Road, Near జయభేరి మారుతి, నక్కవానిపాలెం, విశాఖ-13. వెజ్ & నాన్‌వెజ్ కేటరింగ్ తక్కువ ధరకు రుచిగా చేయబడును. సంప్రః 9246613452, 8885513452.
AJV_394560



EDUCATION

ADMISSIONS

B.Tech., Diploma & ITI, Staad Pro (1 Month) - Rs.3,000/-
Auto Cad (1 Month) - Rs.2,500/-
Photoshop (1 Month) - Rs.1,000/-
MS Office & Internet Skills 15 Days - Rs.750/-
❖ 1 Year Diploma in Sanitary Inspectors Course
❖ 6 Months Diploma & Fire & Safety Course
All India Institute of Local Self Government
Ph: 9701692923, 7989951772, 0891-2730158

SPOKEN HINDI

★ **3 భాషలు** క్షుణ్ణముగా తెలిసి 30సం॥ అనుభవం కలిగి మీ అభిరుచికి తగ్గట్టు అన్ని వయస్సుల వారికి హిందీ, ఇంగ్లీష్ నేర్పబడును. హోమ్ ట్యూషన్ కలదు. ఫోన్: 9705870344
AJV_1442

JOB Oriented Training
In Hardware & Networking } Rs.3999/-
Windows Servers Administration } Rs.4999/-
VMware (Datacenter) } Rs.7999/-
Minimum Inter Pass | 100% JOB ASSISTANCE 8 Yrs MNC Exp Trainer
RITT INSTITUTE | 3 rd Lane Dwarakanagar 7993984289 8886338313

COACHING CENTRE

★ **Ganesh Institute,** MVP. Inter - State, CBSE, ICSE, MPC, IIT-JEE, EAMCET, Engg. Maths, VI to X - State, CBSE, ICSE with IIT ✆ 9866100246
AJV_394554

pacs Professional Success Gurus
PSH Academy AND Counselling Services
Best Coaching for
Group-IV
S.I, Constables, VRO/VRA, RRB
Experienced Faculty
@ Madhurawada
Near Kommadi Jn:
Admissions in Progress
Register Quickly
Cell : 7288941177, 9848797790.

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, B.Com, MBA, AMIE)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459



ELECTRONICS

TV REPAIRS

★ **ఒక్క ఫోన్ కాల్‌తో** మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్స్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856
AJV_394573



HEALTH CARE

AYURVEDIC

● డా॥ పద్మజరాణి (Ex. పతంజలి డా॥) డయాబెటిస్, థైరాయిడ్, SEX సమస్యలు మరియు అన్ని రకముల వ్యాధులకు ఖచ్చితమైన ఆయుర్వేదిక్ చికిత్స చేయబడును. House Visiting available. అక్కయ్యపాలెం. ఫోన్ : 9505617699.
AJV_394603

SBI Life
REQUIRED AGENCIES
(Your Business our Support)
Part/Full Time: S.O.'s/CA's/Tax Consultants/Teachers/Financial Advisors/Retd./VRS/House wives/ Any Other Marketing/Interested persons. (Age: 25 to 65 Years)
98496 40288 Manager Recruitment



OLDAGE HOME

★ **వృద్ధులకు మంచాన** ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. 9640428395.
AJV_394604

★ **మదర్** గోల్డెన్ ఓల్డేజ్ హోమ్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలంగా మంచాన ఉన్నవారికి మా ఆశ్రమంలో భోజన, వసతి, డాక్టరు, నర్సు, ఆయా 24 గ॥లు మీ ఇంటి వద్దకే మా ఆశ్రమ సేవలు లభించును. ✆ 9247245777, 9550831319
AJV_394574



PEST CONTROL

★ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి, సర్వీసు ఇవ్వబడును. ✆ 9000253382, 9010001239
AJV_394566



SEPTIC TANK

★ **పూజిత** సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో (ఒక్క లోడు 2000 రూ॥) ఇరుగు పొరుగు వారికి ఎటువంటి అసౌకర్యము లేకుండా క్లీన్ చేయబడును. ✆ 8978328679
AJV_394668



TOURS & TRAVELS

అమర్‌నాథ్ యాత్ర

అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్ ద్వారా అమర్‌నాథ్ యాత్రకు వెళ్ళిన భక్తులు అందరూ సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. వారి యొక్క బంధువులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
NAD కొత్తరోడ్, విశాఖపట్నం.
కొణతాల వి.నూకేశ్వరరావు,
సెల్: 9393129281



MARRIAGE SERVICES

SWEET HOME

★ **మీ అమ్మాయికి / అబ్బాయికి** సంబంధం కావాలా? హిందు, క్రిస్టియన్, ముస్లిం సంబంధాలు చాలా కలవు. Engineers, Doctors, Govt., Pvt., 2nd Marriage. 0891-2739003, 9849072372., www.sweethomemarrage.com.
AJV_383135

MARRIAGE BUREAU

★ **వసుంధర మేరేజ్ బ్యూరో** క్రిస్టియన్ సంబంధాలు చూడబడును. సంప్రః 70360 86687, 90634 46020
AJV_394673



REAL ESTATE

FLATS FOR SALE

★ **Hyd Banjara Hills,** Road No.10, Taj Krishna Hotel Backside, Naveen Nagar, N/F Road Side Flat for Sale. 2000 sft. 3 BHK and Big Hall, Fully Furnished, Free Hold, Lift & Open Car Parking, 25 yrs. Old (Full Condition) Flat. Rate 75 Lakhs. Cont.: 9885180930
AJV_394612

★ **2 & 3 BHK** All facings, under construction, Ready to Occupy flats available. Madhurawada, Kommadi, PM Palem, Sagarnagar. 80% Loan available. Cont: 9849741114, 9966584353.
AJV_394737

★ **G/F 2 BHK 1050 sft.,** 1 BHK 450 sft. E/F, Old Construction @ Rs.2,500/- with Car Parking, Prahladapuram, Near Bus Stand, VSP. Cont.: 7396928261, 8309151337
AJV_394617

★ **1 BHK** MIG Flat at APHB Colony, Pedagantyada First Floor Flat for Sale and Ready for occupation. Cont.: 81437 62449
AJV_394670

★ **2 BHK Flat** for Sale. 1305 sft. West Facing at Survana Srinivas. Gated Community. Near Tunglam, Gajuwaka. 98480 46744, 84980 60848
AJV_394664

★ **3 BHK DLX** 1300 sft. 100% Vastu Nr. Cricket Stadium, P.M. Palem, NH-5, 2nd Bit, Ozone Valley, 500 sq.yds. Vuda 64X70. Cont.: 9505926246
AJV_

★ **2 BHK** 1000 sft. 2nd/F W/F Marthand Apartment, Ramnagar Bazar, VSP-2 @ 40 Lakhs. No Brokers. Cont.: 9505926246
AJV_

★ **830 sft. 2 B/R** Remodel Flat for Sale. E/F at Pragathi Apts. Nr. Manorama Theatre, Allipuram. Cont.: 9505926246
AJV_

★ **PM Palem & Madhurawada** 2 BHK Flats for Sale upto 2.6 Lakshs Subsidy on Home Loans, Apartment Starts from 26 Lakhs. Cont.: 9505926246
AJV_

★ **రూ.23 లక్షలకే** చినముషిడివాడలో 1050 sft. 2 BHK W/F 4th Floor Flat with Car Parking & Lift అమ్మకమునకు కలదు. సంప్రః 9494160277, 8639758895
AJV_Apparao

PLOT FOR SALE

★ గ్రీన్ ఫీల్డ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు "భోగాపురం" దగ్గరలో ఉడా అప్రూవల్ ప్లాట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్‌తో అమ్మకం. చ॥గ॥ రేటు రూ.7,200/-లు. సంప్ర: 9177367188.
AJV_394616

★ **NH-43** తగరపువలస-విజయనగరం రఘు, లెండీ కాలేజి దగ్గరలో L.P.No.18/2016 ఉడా అప్రూవల్ ప్లాట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. సంప్ర: 9177367188.
AJV_394616

★ **రూ.666/-లకే గజం,** 12.5 సెంట్లు (600 గజాలు) రూ.3,99,600/-. 10 మామిడి, కొబ్బరి మొక్కలతో చోడవరం, అర్జునగిరి, విశాఖ. సంప్ర॥ 86393 09509
AJV_394667

★ **100 Acres** Gated Community Vuda Approved Layout. 90, 167, 200, 300 sq.yds. Kothavalasa - 3,500/-, Bhogapuram - 8,000/-. Cont.: 80994 55556, 98496 26454
AJV_394661

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **99897 89749**
AJB_375

★ **534 Sq Y. Vuda Plot,** 80/60, W/F 40 ft. Road, 50 Metres from 300 ft. Road, 10 km from Kothavalasa, Towards Vizianagaram, for Sale @ 30 Lakhs. Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.
AJV_394973

VUDA PLOTS
అమ్మకమునకు కావలెను
నేషనల్ హైవే ఫేసింగ్ 30 ఎకరాలు
గేటెడ్ కమ్యూనిటీ, రాబోయే భోగాపురం
ఇంటర్నేషనల్ ఎయిపోర్ట్ దగ్గర
Bank Loan available
Pls. call only Customers
Cell:**9121728506**

HOUSE FOR SALE

★ **సింహాచలం S.R. పురం** లక్ష్మిపురం, పెందుర్తి, కొత్తవలసలో ఇల్లులు, Flats 17 లక్షలు నుండి 1.5 కోట్లు వరకు. వుడా పంచాయితీ స్థలాలు 2,500 నుండి 50 వేల వరకు (లోను). అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర. 8985896889, 9885211918
AJV_383933

★ అనకాపల్లి ఆనందిని హోమ్స్ వుడా అప్రూవ్డ్ లే అవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్ 26 లక్షలు నుండి. సంప్ర: 9502839924, 9848039898.
AJV_394672

★ **New Individual** 2000 sft. Duplex House in 150 sq.yds. 3 BHK Deluxe Features Nr. IT Sez, Madhurawada. Cont.: 9505926246
AJV_394748

★ **4 BHK** Independent Villa in Sheelanagar 2930 sft. in 339 sq.yds. with Furniture and 3 Car Parking. Cont.: 9505926246
AJV_394748

HOUSE FOR SALE

★ **House for Sale** in MVP Colony, Sector-6, Corner and Good Facing Bit 140 sq.yds. No Brokers. Cont.: 9505926246
AJV_394748

★ **వేపగుంటకు** 5 కి.మీ. దూరంలో పినగాడిలో 100 అడుగుల రోడ్డు ప్రక్కన 60 గజాల్లో ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. 9951357805, 7036174435
AJV_394748

FOR RENT

★ **For Rent A.C.** Mini party hall Birthday's or any small party's, Opp. Saibaba temple, Sriharipuram, Old SBI building backside, Sharna Hotel. Cont: 90005 55610.
AJV_394656

LEASE / RENT

● **Madhavadhara VUDA** Layout Nr. RTA Office 8500 Sft. Commercial space useful for Schools / Colleges / Offices / Banks. Cont.: 9133810454.
AJV_394607

★ **షీలానగర్,** వేంకటేశ్వర కాలనీలో 10,000Sft., E/F స్కూల్స్, కాలేజి, హాస్టల్స్, హాస్పటల్స్, బ్యాంక్స్ & ఏదైనా కమర్షియల్ కొరకు ఇవ్వబడును. ✆ 9000329777
AJV_394671

WANTED LAND

★ **Wanted 2000 sq.yds** to 1 ac. Land for Lease for Gowshala with Water facility and shed preferred in and around Vizag towards Madhurawada area preferable. Cont.: 7020480778
AJV_394579

TO-LET

★ **3 BHK Flat** for Rent Gated Community with CC TV Coverage. RO Water, M.Water & Car Parking best eminities at Gajuwaka Police Station Road. Ph: 9701347293
AJV_383948

★ **3BHK Flat with car parking,** for Rent at Muralinagar @ 10,000/. Contact : 9604295346. Visakhapatnam.
AJV_394614

COMMERCIAL

★ **1500 Sft.** Anandpuram Market Road, Ground Floor, Rent for Super Market / Banks / Offices / Showrooms. ☎ : 9866808744.
AJV_383949

INSURANCE

★ **LIC పాలసీలు** నేషనల్ & జనరల్ ఇన్సూరెన్స్, బైక్, కారు, బస్ etc., మరియు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు, డోర్‌స్టెప్ సర్వీస్ కలదు. సంప్ర॥ 8977651622, 7989359332
AJV_394575

మరిన్ని క్లాసిఫైడ్స్ 7వ పేజీలో..

ఆధ్యాత్మిక ద్వారం.. సాగర తీరం

చురుగ్గా ఇస్కాన్ ఆలయ సముదాయ నిర్మాణ పనులు

నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు





ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

ఎండాడ: సాగరతీరంలోని ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కన్సెసియస్‌నెస్ (ఇస్కాన్) విశాఖకే కాదు రాష్ట్రానికే తలమానికం. ఈ ఇస్కాన్ దేవాలయ సమూహం. ఏటా రథయాత్ర, జన్మాష్టమి, రాధాష్టమి, ఇస్కాన్ ఉత్సవ్ వంటి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తారు. వీటితోపాటు చిన్నారులకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక భావంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇస్కాన్‌లో విభిన్నమైన ధార్మిక పరంపరలు, వైవిధ్యంతో కూడిన సాంప్రదాయాలు దర్శనమిస్తాయి.

కొనసాగుతున్న నిర్మాణాలు..

ఇస్కాన్‌లోని రాధాకృష్ణుల విరాట్ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. విశాల స్థలంలో బృహత్ ప్రణాళికతో తీరానికే తలమానికంగా దేవాలయ నిర్మాణం జరుగుతోంది. రాధాకృష్ణ దేవాలయంతో పాటు జగన్నాథ, బలదేవ, సుభద్ర, రామ, లక్ష్మణ, సీతా విగ్రహాలు, గౌరనితాయ్, నరసింహ స్వామి, వేంకటేశ్వరస్వామి దేవాలయాలతో కూడిన సముదాయం పనులు కొనసాగుతున్నాయి. గోవిందాస్ రెస్టారెంట్, ఆడియో, వీడియో గ్రంథాలయం, శ్రీభక్తి వేదాంత బహిరంగ కళాక్షేత్రం, పుష్కరిణి, ప్రభుపాద గంట స్తంభం, అన్నదాన వంటశాల, తులసీ మండపం, హరినామ మండపాలతోపాటు వైదిక ప్లానిటోరియం, ధ్యాన మందిరం, నేచురోపతి సెంటర్ వంటి పలు నిర్మాణాలు పూర్తయితే సాగర తీరం ఆధ్యాత్మిక కేంద్రంగా వెల్లివిరుస్తుందని ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు.

నేటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు

ఆదివారం నుంచి నాలుగు రోజులపాటు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు సాంబదాస్ పేర్కొన్నారు. మాయాపూర్ భక్తుల భజనలు, కృష్ణలీలల నాటకాలు, శ్రీకృష్ణ జన్మలీలలు, ఆధ్యాత్మిక ప్రవచనా ఏర్పాటు చేయనున్నారు జన్మాష్టమి రోజున ఉదయం నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. రాత్రి 11.30కు పుష్పాభిషేకం, అర్థరాత్రి 12 గంటలకు మహా హారతి నిర్వహించనున్నామన్నారు.

'హరేకృష్ణ' ఆధ్వర్యంలో 15న కృష్ణాష్టమి వేడుకలు

జగదాంబ సెంటర్: హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు సంస్థ ప్రతినిధి యధురాజ దాస చెప్పారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆళ్వార్‌దాస్ గ్రౌండ్‌లో వేడుకలు జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా భక్తులు హరేకృష్ణ మహామంత్రాన్ని 108 ఫలకాల మీద 108 సార్లు జపిస్తారన్నారు.

సాయంత్రం 6.30 గంటలకు, రాత్రి పది గంటలకు నేత్రపర్వంగా అభిషేకం నిర్వహిస్తామన్నారు. ప్రఖ్యాత కళాకారులు వెంకటకృష్ణ గణేష్ త్యాగరాజ్, కె.సరస్వతి, చైతన్య బ్రదర్స్, మండపాక శారదచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ భవాని

మొక్కుబడిగా...

జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు అధికారుల డుమ్మా

దిగువస్థాయి సిబ్బంది రావడంతో... చప్పగా సాగిన చర్చ

అధికారుల తీరుపై చైర్‌పర్సన్ అసహనం

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ అధ్యక్షతన శనివారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడి తంతుగా సాగాయి. ఒక్క శాఖ నుంచి కూడా జిల్లాస్థాయి అధికారి హాజరుకాలేదు. కిందిస్థాయి ఉద్యోగులు హాజరు కావడంతో సభ్యులు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించడం వ్యర్థమని భావించారు. అధికారుల తీరుపై చైర్‌పర్సన్ అసంహనం వ్యక్తం చేశారు. అంశాల వారీగా ఏడు సమావేశాలను నిర్వహించాల్సి వుండగా, ఆరో స్థాయీ సంఘం మినహా మిగిలిన వాటిని నిర్వహించారు.

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అమలు తీరుపై స్థాయీ సంఘ సమావేశాల్లో అంశాల వారీగా సభ్యులు హాజరై చర్చించారు. ఏడు సంఘాల సమావేశాలు మొక్కుబడిగా కానిచ్చేశారు. వాస్తవానికి పలువురు జడ్పీటీసీ సభ్యులు సమావేశానికి హాజరై అనేక సమస్యలను అధికారుల ముందుంచాలని భావించారు. కానీ పలు శాఖలకు చెందిన ముఖ్య అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టడంతో నిరాశకు గురయ్యారు. ఆయా శాఖలకు చెందిన దిగువస్థాయి సిబ్బందిని పంపడంతో సభ్యులు ప్రశ్నలు అడగడం వ్యర్థమని భావించారు. ముఖ్యంగా కేజీహెచ్, ఆరోగ్యశ్రీ, 108 విభాగాలకు చెందిన ముఖ్య అధికారులు సమావేశానికి రాలేదు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అన్ని మండలాల్లో శతశాతం అందుతున్నా, భీమిలి మండలంలో ఎందుకు అందడం లేదో కారణాలు చెప్పాలని భీమిలి జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు, వెలుగు ఏపీడీని ప్రశ్నించారు. ప్రతినెలా 25వ తేదీలోగా అందిన దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపుతున్నామని, ఈ నెలలో వారికి పింఛన్ మంజూరవుతుందని సమాధానమిచ్చారు. దివీస్ ల్యాబ్స్‌లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు.

వైద్య, ఆరోగ్య శాఖపై జరిగిన చర్చలో 108 వాహనాలకు చెందిన సిబ్బంది, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సిబ్బంది హాజరు కాకపోవడాన్ని మునగపాక జడ్పీటీసీ సభ్యుడు దాడి లక్ష్మినారాయణ ప్రస్తావించారు. ఈఎన్‌టీ ఆస్పత్రిలో ప్రతి చోటా డబ్బు అడుగుతున్నారని, దీనిపై దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చైర్‌పర్సన్ లాలం భవానీ... జడ్పీ స్థాయీ సంఘ సమావేశానికి ముఖ్య అధికారులు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమైన సమావేశాలకు కూడా అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ప్రశ్నించారు. సమావేశానికి హాజరుకాని ఆయా శాఖల అధికారుల నుంచి వివరణ కోరాలని సీఈవోను ఆదేశించారు.

దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తలకు వేధింపులు ఎక్కువ అవుతున్నాయని, కేంద్రాలకు చిన్న గుడ్లు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశానికి జడ్పీ సీఈవో జయప్రకాష్ నారాయణన్, డ్వామా పీడీ కళ్యాణ చక్రవర్తి, డీఈవో జి.నాగమణి, ఐసీడీఎస్ పీడీ చిన్మయిదేవి, వ్యవసాయ శాఖ జేడీ శివప్రసాద్, పాడేరు జడ్పీటీసీ సభ్యురాలు పి.నూకరత్నం, చింతపల్లి జడ్పీటీసీ ఎం.పద్మకుమారి, ఆయా కమిటీలకు చెందిన శాఖల అధికారులు హాజరయ్యారు.



చిన్ని కృష్ణుడు.. గోపికల సందడి

శ్రీప్రకాశ్‌లో కృష్ణాష్టమి వేడుకలు

ఆశీల్‌మెట్ట: శ్రీప్రకాశ్ విద్యానికేతన్‌లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబరాన్నంటాయి. కృష్ణాష్టమిని పురస్కరిచుకుని పాఠశాల ఆవరణను సుందరంగా అలంకరించారు. ప్రాంగణం గోకులాన్ని తలపించింది. విద్యార్థులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రదర్శించిన నృత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది. 'మురిపాల ముకుంద..', 'యశోద..' అంటూ చిన్నారులు బృందగానం చేశారు. విద్యార్థుల ప్రదర్శనలు తిలకించడానికి విచ్చేసిన తల్లిదండ్రులకు ఉట్టికొట్టడం, కుండల అలంకరణ తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాన్ని పెంపొందించేలా పోటీలు నిర్వహించారు.



గోపిక.. బాలకృష్ణుడు..

దానంతో పునర్జన్మ



'కళ్లు లేవని నీవు కలత పడవద్దు...నా కళ్లు నీవిగా చేసుకుని చూడు'...అన్నాడో సినీకవి. అవయవ దానం చేసిన వ్యక్తి చేసే ఉపకారం ఇదే. ఓ వ్యక్తి కళ్లు ఇద్దరికి చూపు నివ్వగలవు. ఇద్దరు కిడ్నీ రోగుల ప్రాణాలను నిలపగలవు. ఓ వ్యక్తి లబ్‌డబ్‌ను పునరుజ్జీవనం చేయగలదు. ఇంతటి ఉపయుక్తమైన అవయవాలు వృథాగా మట్టిలో కలిసిపోతున్నా పట్టించుకునే నాథుడు లేడు. అవయవ దానంపై అవగాహన లేక ఎదురవుతున్న సమస్య ఇది.

- ప్రాణాలు కాపాడే అవయవ దాతలు
- ఒకరి ద్వారా 18 మందికి ప్రాణదానం
- డోనర్స్ కోసం లక్షలాది మంది ఎదురు చూపు
- జిల్లాలోనే మూడు వేల మంది రోగులు
- చైతన్యం కరువై మట్టిలో కలిసిపోతున్న అవయవాలు
- సకాలంలో సేకరిస్తేనే అవయవాలూ ఉపయుక్తం
- బ్రెయిన్ డెడ్ కేసుల్లో అన్ని అవయవాలతో ప్రయోజనం
- ప్రజా చైతన్యంతోనే సమస్యకు పరిష్కారం

నేడు జాతీయ అవయవదాన దినోత్సవం

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

'పుట్టిన వానికి మరణం తప్పదు...మరణించిన వానికి జననం తప్పదు...అనివార్యమగు దీనిపై శోకింప తగదు'...భగవద్గీతలోనిది ఈ జీవిత సత్యం. జీవితం క్షణభంగురం. మృత్యువు ఎప్పుడు ఏ రూపంలో కబళిస్తుందో చెప్పలేం. చనిపోయినా పది మంది జీవితాల్లో వెలుగునిచ్చే అవకాశం ఉన్న మహోన్నత కార్యక్రమం 'అవయవ దానం'. చనిపోయినా మన కళ్లతో లోకాన్ని చూడొచ్చు. శ్వాసకోశాలతో ఊపిరి పీల్చవచ్చు. కిడ్నీలు, లివర్, గుండె...ఇలా మన శరీరంలోని ప్రతి అవయవం విలువైనదే. ప్రాణాన్ని నిలిపేవే. ఈ విషయంపై అవగాహన లేకే చాలామంది అవయవాలు చనిపోగానే మట్టిలో కలిసిపోతున్నాయి. మరోవైపు కొన్ని లక్షల మంది అవయవ దాతల కోసం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కావాల్సింది ప్రజల్లో 'చైతన్యం' అంటున్నారు నిపుణులు. నేడు అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

చీకటిలో వెలుగు దివ్వె

మరణం అనివార్యం. అంతమాత్రాన చూస్తూ చూస్తూ ఏ మనిషి చనిపోయేందుకు అంగీకరించ లేం. ఆ ప్రాణం విలువ వారి కోసం ఎదురు చూస్తున్న వారికే తెలుస్తుంది. కొన్ని ప్రాణాలు కాపాడగలిగితే ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపేవాళ్లం కావచ్చు. దేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదం చనిపోతున్నారు. వీరిలో కొందరైనా అవయవ దానానికి అంగీకరిస్తే ఏటా కొన్ని లక్షల ప్రాణాలు కాపాడవచ్చంటున్నారు వైద్య నిపుణులు. రోగం, ప్రమాదం వల్ల కొందరి శరీరంలోని కొన్ని అవయవాలు దెబ్బతింటాయి. ఇటువంటి వారికి మృతుల శరీరంలో జీవం ఉన్న అంగాలను అమర్చితే వారిని బతికించుకోవచ్చు. విశాఖ జిల్లాలోనే మూడు వేల మంది వివిధ రకాల అవయవాల కోసం ఎదురు చూస్తున్నారు. వీరంతా 'జీవన్‌దాన్'లో తమ పేర్లు నమోదు చేసుకుని దాతల కోసం ఎదురు చూస్తున్నారు.

దేశ్యాప్తంగా ఒకే పరిస్థితి

అవయవాల కోసం ఎదురు చూసే వారి సంఖ్య దేశవ్యాప్తంగా ఒకేలా ఉంది. దేశంలో దాదాపు ఐదు లక్షల మంది కిడ్నీ సంబంధిత సమస్యల తోను, 80 వేల మంది లివర్, 50 వేల మంది గుండె, లక్ష మంది కార్నియా సంబంధిత సమస్యలతో బాధపడు తున్నారు. మన రాష్ట్రంలో అన్ని జిల్లా ల్లోనూ వేల సంఖ్యలో రోగులు న్నారు. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా మన దేశంలో 0.5 శాతం మంది మాత్రమే అవయవ దానానికి ముందుకు వస్తున్నారు. కేవలం రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వస్తే లక్షలాది మంది ప్రాణాలు కాపాడవచ్చు.



అవయవ దానం చేయాలంటే...

అవయవ దానం చేయాల నుకునే వ్యక్తులు తమ సమ్మతిని తెలియజేస్తూ మెడికల కళాశాలకు విల్లు రాయాల్సి ఉంటుంది. దీనిని ఇద్దరు వారసులు, మరో ఇద్దరు సాక్షులతో సబ్ రిజిస్ట్రార్ ఎదుట సంతకం చేయించాలి. దాన్ని తరు వాత రిజిస్టర్ చేయించి మెడికల్ కళాశాలకు అందించాలి. అనంతరం వైద్యకళాశాల సదరు వ్యక్తిని దాత గా గుర్తించి ఓ గుర్తింపు కార్డును జారీ చేస్తుంది. జీవన్‌దాన్ వెబ్‌సైట్ లోగానీ, ఏదైనా ఎన్‌జీవో సంస్థ ద్వారాగానీ అవయవదాతగా నమో దు చేసుకునే అవకాశముంది. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో అవయవ దానంపై అవగా హన కార్యక్రమాలు, పేర్లు నమోదు, సర్టిఫికెట్లు, ప్రశంతా పత్రాలు అంద జేత వంటి కార్యక్రమాలు జరుగు తున్నాయి. అవయవదానం ఎవ రైనా చేయవచ్చు.



ఆస్పత్రులకు అనుమతి

అవయవాల మార్పిడి చేయాలంటే ఆసుపత్రుల వైద్యులు తమ పేర్లను జీవన్‌దాన్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది ఆసుపత్రులకు జీవన్‌దాన్ నుంచి అనుమతులున్నాయి. ఉత్తరాంధ్ర వైద్యదాయని కేజీహెచ్‌తోపాటు ప్రైవేటు ఆసుపత్రులు అపోలో, మణిపాల్, సెవెన్‌హిల్స్, ఎన్‌ఆర్‌ఐ, పినాకిల్, శ్రద్ధ, ఓమ్ని, ఆర్కే ఆసుపత్రులకు జీవన్‌దాన్ అనుమతులు మంజూరు చేసింది. వీటిలో కొన్ని ఆసుపత్రులకు కిడ్నీ, హార్ట్, లివర్ మార్పిడికి అనుమతి ఉండగా, మరికొన్ని ఆసుపత్రులకు ఇతర అవయవాల మార్పిడికి అనుమతులున్నాయి. హార్వెస్ట్ చేసే అనుమతి (అవయవాలు సేకరించే) మాత్రం అన్ని ఆసుపత్రులకు ఉంది.

ఒకరు... 18 మంది ప్రాణాలు కాపాడవచ్చు

బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలను సేకరించి 18 మంది ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి గుండెతోపాటు రెండు జతల కవాటాలు, రెండు కిడ్నీలు, రెండు కళ్లు, కాలేయం, ఊపిరితిత్తులు, క్లోమం, ప్రాంకియాసిస్, కర్ణభేరి, గాల్‌బ్లేడర్, యూరినరీ బ్లేడర్, చర్మం, ఎముకలు, కండరాలు, ఎముకల్లోని మజ్జ వంటివి సేకరించవచ్చు. బతికున్న వ్యక్తుల శరీరం నుంచి కొన్ని అవయవాలు సేకరించవచ్చు. ముఖ్యంగా, రక్తం, ఒక కిడ్నీ, కాలేయం (మూడోవంతు భాగం) దానం చేయొచ్చు. కిడ్నీ, కాలేయ దానంపై ప్రభుత్వం కొన్ని ఆంక్షలను విధించింది. దీని ప్రకారం రక్త సంబంధీకుల నుంచి తప్ప ఇతరుల నుంచి వీటిని సేకరించకూడదు.

గంటల వ్యవధిలో...

అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు పక్కదోవ పట్టకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం 1994లో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం అవయవాల అమ్మకం నిషేధం. బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించిన వ్యక్తి నుంచి అతని కుటుంబ సభ్యుల అనుమతితో మాత్రమే అవయవాలు సేకరించాలి. సేకరించిన అవయవాలను నిర్దేశిత సమయంలో అమర్చాలి. కాలేయాన్ని 12 నుంచి 15 గంటలు, గుండె 4 నుంచి 6 గంటలు, ఊపిరితిత్తులు 4 నుంచి 8 గంటలు, కిడ్నీలు 24 నుంచి 48 గంటల్లోగా అమర్చాలి.

అపోహలతోనే దూరం

అవయవదానం పట్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం, కొన్ని రకాల అపోహలు ఉండడం వల్ల చాలామంది వీటికి దూరంగా ఉంటున్నారు. పదేళ్ల క్రితం వరకు అవయవ దానం చేయాలన్న విషయం చాలామందికి తెలియదు. మనిషి చనిపోతే అంతిమ సంస్కారం సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని, లేదంటే అతని ఆత్మ మనచుట్టూనే తిరుగుతుందని నమ్మేవారు. ఈ కారణంగానే అవయవ దానాన్ని పాపంగా భావించే వారూ ఉన్నారు.

బ్రెయిన్ డెడ్‌ను ఎలా గుర్తించాలి

ప్రమాదం, నివారణ సాధ్యంకాని వ్యాధుల వల్ల కొందరు కోమాలోకి వెళ్లిపోతారు. మళ్లీ తిరిగి స్పృహలోకి రాని పరిస్థితులు ఉంటే వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారిస్తారు. ఇటువంటి పరిస్థితుల్లో వీరి మెదడు నుంచి ఇతర అంగాలకు సంకేతాలు అందవు. వైద్యులు దీన్ని గుర్తించి వెంటిలేటర్ సహాయంతో ఎక్కువ ఒత్తిడితో శరీరంలోకి ఆక్సిజన్‌ను పంపిస్తారు. దీనివల్ల కణాలకు శక్తి అంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి శరీర అవయవాలు కొన్ని గంటల పాటు పనిచేస్తాయి. ఈ సమయంలో అతని నుంచి సాధ్యమైనంత వేగంగా అవయవాలు సేకరించి అదే బ్లడ్ గ్రూప్, ఇతర అంశాలు సరిపోలిన వ్యక్తికి అమర్చగలిగితే స్వీకరణ వ్యక్తి బతికేందుకు అవకాశం ఉంటుంది.

ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చాలి



అవయదానం పట్ల ప్రజల్లో అవగాహన లేదు. వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. కొద్దిమంది ముందుకు వచ్చినా వేల మందికి ప్రాణదానం చేయొచ్చు. ప్రభుత్వాలు కూడా ఈ దిశగా ప్రోత్సహించాలి. తెలంగాణ మాదిరిగా మన రాష్ట్రంలో అవయవ దానాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తేవాలి. దీనివల్ల నిరుపేదలకు మేలు జరుగుతుంది. జిల్లాలో దాతల కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య భారీగానే ఉంది. సావిత్రిబాయి పూలే ట్రస్ట్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టి కొంతమేర సఫల మవుతున్నాం.

- గూడూరు సీతామహాలక్ష్మి, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్

ప్రజల్లో మార్పు వస్తేనే...



ప్రజల్లో మార్పు వస్తేనే అవయవదాన కార్యక్రమం విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కుటుంబ సభ్యుల్లో అవయవ దానం పట్ల సదభిప్రాయం లేక పోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతోంది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి గతంలో అవయవ దానానికి అంగీకార పత్రాన్ని ఇచ్చినా చనిపోయిన తరువాత కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదు. ఇదే ప్రధాన సమస్య. దీనివల్ల ప్రాణాలు కాపాడే అవయవాలు వృథాగా పోతున్నాయి. జిల్లాలో మూడు వేల మంది రోగులు దాతల కోసం ఎదురు చూస్తున్నారు. కొంతమందైనా కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందుకు వస్తే ఎన్నో జీవితాల్లో వెలుగు నింపవచ్చు.

- సిహెచ్.ఇందిర, జిల్లా ట్రాన్స్‌ప్లాంట్ కో-ఆర్డినేటర్

ప్రతిభావంతుల ఎంపైర్



- ఛాలెంజింగ్ కెరీర్ క్రికెట్ అంపైరింగ్
- రోజంతా విధుల నిర్వహణ కత్తిమీద సాము

కళ్లు మూసి తెరిచేలోగా బాల్ బ్యాట్స్‌మన్ వైపు దూసుకు వెళ్తుంది... క్షణాల్లో పదకొండు గొంతులు 'హౌజాట్' అంటూ శబ్దం చేస్తాయి. వెంటనే అంపైర్ 'అవుట్ ఆర్ నాట్ అవుట్' అన్న విషయం వెల్లడించాలి. క్రికెట్‌లో అంపైర్‌కి బాల్‌బాల్‌కి ఎదురయ్యే అనుభవం ఇది. కేవలం ఐదు నుంచి పది సెకన్ల వ్యవధిలో కీలక నిర్ణయం తీసుకునే శక్తి సామర్థ్యాలు ఉన్న వారే అంపైరింంగ్‌లో రాణించగలరు. తన 'ఎంపైర్'ను సృష్టించుకోగలరు. అంతర్జాతీయ క్రికెట్ అంపైర్‌గా తనదైన స్థానం పదిలం చేసుకున్న తొట్టతొలి విశాఖ వాసి కుంచా పార్థసారథి. 12 వన్డేలు, రెండు టెస్ట్ మ్యాచ్‌లకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ఆయన ఇదో గురుతరమైన బాధ్యత అంటారు. 'అంపైరింగ్ అంటే కత్తిమీద సాములాంటిది. ఇప్పటిలాంటి సాంకేతిక పరిజ్ఞానం అప్పట్లో లేదు. కళ్లు, చెవులనే నమ్ముకుని అంపైరింగ్ చేసేవాడిని' అంటున్న పార్థసారథి జీవితంలోని కొన్ని సంఘటనల సమాహారమే ఈ వారం 'జర్నీ'.

జర్నీ

- ప్రతిభావంతులే ఈ సామ్రాజ్యాన్ని ఏలగలరు
- ప్రతి బంతిపై నిర్ణయం కీలకమే
- నిర్ణయం తప్పయితే నవ్వులపాలే
- అటువంటి విధుల్లో సమర్థవంతుడనిపించుకున్న విశాఖ వాసి
- **కుంచా పార్థసారథి ఘనత ఇది**
- అంపైర్ కళ్లు, చెవులనే నమ్ముకోవాలి
- మా రోజుల్లో ఇప్పటి సదుపాయాలు లేవు
- సమర్థత చాటుకున్నందుకు ఇప్పటికీ గర్వపడుతుంటా

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

బాల్యం నుంచి క్రీడాసక్తి ఉన్న ఆ యువకుడికి ఉదయం లేచించి మొదలు ఆటలపైనే ధ్యాస. తొలిరోజుల్లో ఫుట్ బాల్‌పై ఉన్న మోజు సోదరులను చూశాక మనసు క్రికెట్ వైపు మళ్లింది. పాఠశాల నుంచి రాగానే ఇంట్లో పుస్తకాలు పడేసి మూడు కర్రలు, బ్యాట్, బాల్‌తో మైదానానికి వెళ్లడమే పని. చీకటి పడేవరకు ఆట, ఆ తర్వాతే ఇల్లు...ఇదే జీవితం. అంతగా క్రికెట్‌పై మక్కువ పెంచుకున్న ఆ బాలుడు ఓ సందర్భంలో భిన్నంగా ఆలోచించాడు. అండర్-25లో ఆడిన తర్వాత అంపైర్‌గా వెళితే ఎలా ఉంటుందని ఆలోచించాడు. అప్పటికే ఇంట్లో అన్న అండర్-25 క్రీడాకారుడు, తమ్ముడు, సమీప బంధువు ఒకరు రంజీ ప్లేయర్లు. ఈ పరిస్థితుల్లో అంపైర్‌గా రాణించడమే మంచిదని మెలకువలపై దృష్టి సారించాడు. స్వయంకృషితో అంతర్జాతీయ స్థాయిలో అంపైర్‌గా తన 'ఎంపైర్' సృష్టించుకున్నారు. 27 ఏళ్లుగా విశాఖ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సేవలందిస్తున్న కుంచా పార్థసారథి ఘనత ఇది. అంపైరింగ్ అనగానే...అబ్బో అదో సవాల్ అనే ఆయన తనను పలకరించిన 'ఆంధ్రజ్యోతి' వద్ద అంతరంగాన్ని ఆవిష్కరించారు.

విశాఖ వాసినే

పూర్వీకుల నుంచి వైజాగ్ మా సొంతూరు. నీలమ్మవేపచెట్టు సమీపంలో మా ఇల్లు. నాన్న కె.ఎ.నరసింహమూర్తి బ్యాంకు అధికారి. అమ్మ విమల గృహిణి. నాకు ముగ్గురు సోదరులు, నలుగురు అక్కచెల్లెళ్లు. సెయింట్ ఆంథోనీ పాఠశాలలో హైస్కూల్ విద్య, ఏవీఎన్‌లో పీయూసీ, బీకాం స్పెషల్ కోర్సు పూర్తి చేశాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంకాం చదివాను.

స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగం

చదువు పూర్తయ్యాక 1968లో స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చింది. ఆటలపై నాకు ఉన్న మక్కువను గుర్తించి బ్యాంకు యాజమాన్యం ప్రోత్సహించింది. విశాఖ పరిసరాల్లోనే పనిచేసే అవకాశం కల్పించింది. 2001 వరకు బ్యాంకు అధికారిగా పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేశాను.

ఫుట్‌బాల్ ఆట అంటే మక్కువ



అప్పట్లో విశాఖ ఫుట్‌బాల్‌కు స్వర్ణ యుగం. నాన్న కూడా ఫుట్ బాల్ ఆడేవారు. వైజాగ్‌లో 20 నుంచి 30 క్లబ్‌లు ఉండేవి. 1960 దశకంలో ఎక్కడ పడితే అక్కడ ఖాళీ స్థలాలు ఉండడంతో విద్యార్థుల నుంచి యువత వరకు ఫుట్‌బాల్ ఆడేవారు. నాకు కూడా చాలా ఇష్టం. జిల్లా స్థాయిలో గ్రిగ్స్ పోటీల్లో ఫుట్‌బాల్, బేస్‌బాల్, వాలీబాల్ ఉండేవి. తీవ్ర పోటీ ఉండేది. పాఠశాలల్లో ప్రతిష్ఠాత్మకంగా పోరాడే వాళ్లం. క్రికెట్ ఉండేది కాదు. చదువు ఎంత ఇష్టమో, ఆటలంటే అంత ఇష్టం. ఇంటిలో ప్రోత్సాహం వల్ల జీవితం ఆటల్లో గడిచిపోయింది.

ఏయూ తరపున క్రికెట్ ఆడా

ఫుట్‌బాల్ ఆడుతుండగా కొందరు మిత్రులు ప్రోత్సాహంతో క్రికెట్‌పై మక్కువ ఏర్పడింది. ఖాళీ దొరికితే మూడు కర్రలు పాతేసి క్రికెట్ ఆడేవాళ్లం. 1959లో అన్నయ్య మురళీధర్, మరికొందరు కలిసి మెట్రో క్రికెట్ క్లబ్ ప్రారంభించారు. ఇప్పటికీ ఈ క్లబ్ కొనసాగుతోంది. 1961లో ఈ క్లబ్‌లో సభ్యత్వం తీసుకున్నా. ప్రస్తుతం దీనికి మా కజిన్ శ్యామ్ అధ్యక్షుడిగా, నేను కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాం. డిగ్రీకి చేరాక 1964 నుంచి అంతర్ వర్సిటీ పోటీల్లో ఐదేళ్లు ఏయూకు ప్రాతినిధ్యం వహించాను. అప్పటి ఏయూ క్రీడాధికారి సుదర్శనరావు హయాంలో క్రీడలకు గట్టి పునాది పడింది. విశాఖలో ప్రతి ఆటలో ఏయూ, ఆంధ్రా మెడికల్ కళాశాలల విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ ఉండేది.

అంపైరింగ్ కత్తిమీద సాము

క్రికెట్‌లో అంపైరింగ్ కత్తిమీద సాములాంటిది. మ్యాచ్ ప్రారంభమయ్యాక తొలి బంతి నుంచి చివరి బంతి వరకు అప్రమత్తంగా ఉండాలి. అంపైర్ అనేవాడు కళ్లు, చెవులనే నమ్ముకోవాలి. నిస్పక్షపాతంగా, న్యాయపరంగా నిర్ణయాలు వెల్లడించాలి. 1999లో ముంబయిలో జరిగిన మ్యాచ్‌కి చేసిన అంపైరింగ్ ఎంతో సంతృప్తినిచ్చింది. రిఫరీ కూడా అభినందించారు. నేను అంపైర్‌గా పనిచేసిన అన్ని మ్యాచ్‌ల్లోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాను. ఇప్పుడు థర్డ్ అంపైర్ ఉన్నారు. మ్యాచ్ మొత్తం లైవ్‌లో చూపిస్తున్నారు. మైదానంలో ఏ జట్టు అభ్యంతరం చెప్పినా వెంటనే రీప్లే అవుతుంది. వాస్తవం వెల్లడవుతుంది. మా కాలంలో రీప్లే అన్నది లేదు. లైవ్‌లో కూడా ఇప్పుడున్నంత సాంకేతిక పరిజ్ఞానం లేదు. దీంతో అంపైర్ నిర్ణయమే కీలకం. అందువల్ల చాలా అప్రమత్తంగా వ్యవహరించేవాళ్లం. అప్పట్లో క్రీడాకారులు కూడా మైదానంలో హుందగా, మర్యాదగా వ్యవహరించే వారు. ఇప్పుడు మైదానంలోనే తిట్టుకుంటున్నారు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రారంభించిన సంప్రదాయం ఇది. మా రోజుల్లో క్రీడాకారులు దేశ ప్రతిష్ఠ కోసం సర్వశక్తులూ ఒడ్డేవారు. ఇప్పుడంతటి చిత్తశుద్ధి కనిపించదు. క్రీడాకారులకు పుష్కలంగా డబ్బులు వస్తున్నాయి. అద్భుతమైన సదుపాయాలు సమకూర్చుతున్నారు. అప్పట్లో ఇవేవీ అంతగా లేవు.

కుటుంబంలో నలుగురు క్రికెటర్లు

మా ఇంట్లో అన్న మురళీధర్, నేను అండర్-25కు ఆంధ్రా తరపున ఆడాం. తమ్ముడు శంకరరావు, కజిన్ శ్యామ్‌లు రంజీకి ప్రాతినిధ్యం వహించారు.

కుటుంబం

భార్య మహాలక్ష్మి. ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్‌గా పని చేసి పదవీ విరమణ చేసి పదవీ విరమణ చేసింది. కూతుర్లు హరిత, సౌమ్యలు ఇద్దరూ అమెరికాలో ఉంటున్నారు.

పీఎంపాలెం స్టేడియం నిర్మాణంలో భాగస్వామ్యం



నగరంలోని ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణంలో భాగస్వామినయినందుకు గర్వపడుతుంటాను. విశాఖ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా 1989 నుంచి పనిచేస్తున్నాను. విశాఖలో 1963లో క్రికెట్ అసోసియేషన్ ప్రారంభించారు. తొలిరోజుల్లో అర్బన్ జిల్లా ఎస్పీ షెల్డన్ ఈ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా వ్యవహరించే వారు. చాలాకాలం ఐపీఎస్‌లు సంఘానికి నాయకత్వం వహించగా తరువాత కలెక్టర్లు అధ్యక్షులుగా ఉన్నారు. మధ్యలో ఒకసారి కలెక్టర్ కాకుండా డి.వి.సుబ్బారావు అధ్యక్షుడిగా పనిచేశారు. క్రికెట్ అసోసియేషన్‌లో ఉండగానే మున్సిపల్ స్టేడియంలో అనేక అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి. పోతినమల్లయ్య పాలెం స్టేడియంకు 1998లో పునాది పడింది. స్టేడియం పూర్తికి నాలుగేళ్లు పట్టింది. బీసీసీఐకి సంబంధించి నంత వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలి అంతర్జాతీయ స్టేడియం ఇదే. తరువాత ఉప్పల్ స్టేడియం వచ్చింది. పీఎంపాలెం స్టేడియం నిర్మాణం తరువాత 2003లో బోర్డు ప్రెసిడెంట్ ఎలెవన్, న్యూజిలాండ్ మధ్య తొలిమ్యాచ్ జరిగింది. ఈ స్టేడియంతో నాకు ఎంతో అనుబంధం ఉంది.

2 టెస్ట్‌లు...12 వన్‌డేలు

అండర్-25 ఆడిన తర్వాత అంపైరింగ్ వైపు వెళ్లాను. అవసరమైన మెలకువలు నాకునేనుగానే తెలుసుకున్నాను. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రంజీ మ్యాచ్‌లు జరగడానికి ముందు ఐదు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. 1978లో కేరళ రాష్ట్రం పాల్గాట్‌లో జరిగిన రంజీ మ్యాచ్‌కు తొలిసారి అంపైరింగ్ బాధ్యతలు నిర్వహించాను. ఆ తర్వాత ఫస్ట్‌క్లాస్, అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేశా. 12 వన్డేలకు అంపైరింగ్ చేశాను. రెండు అనధికార టెస్ట్‌లకు అంపైరింగ్‌గా పనిచేశాక 2004లో రిటైర్ అయ్యాను. తొలి టెస్ట్‌మ్యాచ్ 1994లో బెంగళూరులో ఇండియా-శ్రీలంక మధ్య, రెండోది 1997లో కోల్‌కతాలో ఇండియా-ఆస్ట్రేలియా మధ్య జరిగింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ విజయం సాధించింది. 1993లో పూనేలో ఇండియా-జింబాబ్వే మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌కి



ముంబయికి చెందిన సురేశ్‌శాస్త్రితో కలిసి అంపైరింగ్ చేశాను. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మా ఇద్దరికీ తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఇది. అజరుద్దీన్ సారథ్యంలో ఎక్కువ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేశాను. తర్వాత ద్రావిడ్, సచిన్, సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో ఆడే మ్యాచ్‌లకు అంపైరింగ్ చేశాను. మనదేశం 1996లో ప్రపంచ కప్‌ను నిర్వహించినప్పుడు పాకిస్థాన్‌లో జరిగిన ఐదు మ్యాచ్‌లకు థర్డ్ అంపైర్‌గా వెళ్లాను. ప్రపంచ ప్రఖ్యాతి అంపైర్ స్టీవ్‌బక్నర్‌తో పనిచేసే అవకాశం ఈ సమయంలోనే దక్కింది. తటస్థ అంపైరింగ్ విధానం అమల్లోకి వచ్చిన తరువాత కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌కి పనిచేశా. ప్రస్తుతం విశాఖ నుంచి రవికాంత్‌రెడ్డి, ఎం.రవికుమార్‌లు బీసీసీఐ అంపైర్లు పనిచేస్తున్నారు. ఇంకా మరో ఇద్దరు స్కోరర్లు ఉన్నారు. కోచ్‌లు తయారయ్యారు. నగరానికి చెందిన వేణుగోపాల్ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడాడు. సీనియర్, ఇతర ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లకు మొత్తం 13 మందిని తయారు చేశాం.

మిగతా ఆటలను మింగేసిన క్రికెట్

క్రికెట్ పాపులర్ అయ్యాక మిగిలిన క్రీడలను మింగేసింది. ఇప్పుడు క్రికెట్‌కు విపరీతమైన క్రేజ్. నగరంలో 70 వరకు క్రికెట్ క్లబ్‌లున్నాయి. ఇంకా డివిజన్లు, శిక్షణ సంస్థలున్నాయి. మ్యాచ్‌కి అనేక సదుపాయాలున్నాయి. వీడీసీఏ ఆధ్వర్యంలో ఏటా వేసవిలో శిక్షణ ఇస్తున్నాం. వీరంతా పీఎంపాలెం బి-మైదానంలోను, వన్‌టౌన్ మున్సిపల్ స్టేడియం, ఉక్కు, జింక్, కోరమాండల్ మైదానాల్లో సాధన చేస్తుంటారు.

విశాఖలో పది కార్లే ఉండేవి

మాతోపాటే విశాఖ కూడా పెద్దదయింది. నీలమ్మ వేపచెట్టు దగ్గర నుంచి సెయింట్ ఆంథోని పాఠశాలకు వరకు నడిచి వెళ్లేవాళ్లం. ఏయూలో చదువుకున్నప్పుడు బస్ కోసం చూసి రాకపోతే నడిచి వెళ్లేవాళ్లం. అప్పట్లో విశాఖలో పది మంది వద్దే కార్లు ఉండేవి. నంబర్ బట్టి అది ఎవరి కారో చెప్పేసేవాళ్లం. ఎక్కడ చూసినా ఖాళీ స్థలాలే. ఆంధ్రవిశ్వవిద్యాలయం మైదానాలు పిల్లలతో కళకళలాడుతుండేవి. అటువంటి ఏయూలో ఇప్పుడు ఆటలాడే వారు చాలా తక్కువ మంది కనిపిస్తారు.

సినిమా గైడ్



● **లై :** లీలామహల్, వెంకటేశ్వర, మెలోడి (మార్నింగ్ షో), కామేశ్వరి (2 ఆటలు), గోకుల్, సంగం, లక్ష్మీనరసింహా స్ర్కీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
● **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శారద, శ్రీరామ, శ్రీకన్య, విమ్యాక్స్-2, ఊర్వశి (2 ఆటలు), సుకన్య (గోపాలపట్నం)
● **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, వెంకటేశ్వర, కామేశ్వరి, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ స్ర్కీన్-1 (104 ఏరియా), మౌర్య, నరసింహ (గోపాలపట్నం)
● **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (2 ఆటలు) (కంచరపాలెం)
● **గౌతమ్‌నంద :** మెలోడి (3 ఆటలు), పరమేశ్వరి (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
● **నక్షత్రం :** విమ్యాక్స్-3 (2 ఆటలు), శ్రీనరసింహ (గోపాలపట్నం)
● **దర్శకుడు :** విమ్యాక్స్-3 (2 ఆటలు)


రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	26
ఆగాకర	110	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	28
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	37
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	28	బంగాళాదుంపలు	11
బెండకాయలు	28	ఉల్లిపాయలు	30
బరబాటి	34	ఉల్లిపాయలు (దేశీవాళి)	24
బీన్స్	52	టమాటా	44
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	40
బీట్‌రూట్	28	మునగకాయలు (కిలో)	46
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	26	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	32	దేవుడు చిక్కుడు	66
క్యాబేజీ	20	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	17	వెల్లుల్లి	55
కాప్సికమ్	48	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	38
దోసకాయలు	22	మిర్చి (తెలుపు)	36
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	14

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	91.00	87.00
విత్ స్కిన్	127.00	144.00
స్కిన్ లెస్	150.00	154.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	357
విజయనగరం	361
శ్రీకాకుళం	361

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

● మృతుడు బుల్లయ్య డిగ్రీ కళాశాల స్టూడెంట్
● మరొకరికి తీవ్రగాయాలు
● తిమ్మాపురం వద్ద స్కూటర్ డివైడర్‌ను ఢీకొనడంతో ప్రమాదం

భీమునిపట్నం : భీమిలి-విశాఖ బీచ్‌రోడ్డులో తిమ్మాపురం వద్ద శనివారం రాత్రి స్కూటర్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో నగరంలోని బుల్లయ్య కళాశాల డిగ్రీ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి స్నేహితుడైన ఇంటర్ విద్యార్థి తీవ్ర గాయాలపాలై నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

నగరంలోని 104 ప్రాంతానికి చెందిన ఆదిత్య సింగ్ (21), సిద్ధాంత్ భట్ స్నేహితులు. వీరిలో ఆదిత్య సింగ్ బుల్లయ్య కళాశాలలో డిగ్రీ చదువుతుండగా, సిద్ధాంత్ భట్ సీతమ్మధారలోని ప్రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. శనివారం రాత్రి స్కూటర్‌పై భీమిలి వైపు నుంచి నగరంలోకి వస్తుండగా,



ఘటనా స్థలంలో ఆదిత్య సింగ్ మృతదేహం

తిమ్మాపురం వైన్‌షాపు సమీపంలో వీరి వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆదిత్య సింగ్ అక్కడికక్కడే మృతి చెందగా, సిద్ధాంత్ భట్ తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడు నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి తండ్రి ఆదిత్య సింగ్ తండ్రి కమలేష్ సింగ్‌కు భీమిలి పోలీసులు ఫిర్యాదు చేశారు. భీమిలి ఎస్‌ఐ శ్రీను, పీఎం పాలెం ట్రాఫిక్ సీఐ వెంకటరమణ ఘటనా స్థలికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కారు ఢీకొని రిక్షా కార్మికుడి మృతి

మధురవాడ : జాతీయ రహదారిపై మధురవాడ ఎత్తు వంతెన సమీపంలో శనివారం కారు ఢీకొని రిక్షా కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. జీవీఎంసీ ఐదో వార్డు పరిధిలోని దోబీకాలనీకి చెందిన పులుగు తాతబ్బాయ్ (60) రిక్షాకార్మికుడు. శనివారం ఉదయం రహదారి దాటుతుండగా



నగరం నుంచి మధురవాడ వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన తాతబ్బాయ్ అక్కడిక్కడే మృతి చెందాడు.

మృతుడి కుమారుడు గౌరునాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్కే బీచ్ వద్ద మరో 10 మంది గజఈతగాళ్లు

బీచ్‌లో ప్రమాదాల నివారణకు జీవీఎంసీ చర్యలు

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : బీచ్‌లో ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ, జీవీఎంసీ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. బీచ్‌లో స్నానాలకు దిగి ఎంతోమంది ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారు.

ఈ నేపథ్యంలో బీచ్‌లో మరణాలను నియంత్రించేందుకు జీవీఎంసీ, పోలీస్ శాఖలు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాయి. ఆర్కేబీచ్ వద్ద అదనంగా పది మంది గజ ఈతగాళ్ల నియామకానికి జీవీఎంసీ అంగీకారం తెలిపింది. బీచ్‌లో మరణాలను నియంత్రించాలంటే సముద్ర తీరం వెంబడి గజ ఈతగాళ్లను నియమించడం ప్రధానమని పోలీస్ అధికారులు గుర్తించారు. ఇందుకోసం అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందించాలని జీవీఎంసీని కోరారు. పోలీస్ శాఖ తరపున గజ ఈతగాళ్లను కమ్యూనిటీ గార్డులుగా ఎంపిక చేసి వారిని బీచ్‌లో నియమించినట్టయితే వారి వేతనాలను జీవీఎంసీ చెల్లించేందుకు కొన్నాళ్ల కిందట అంగీకరించింది. దీంతో ప్రస్తుతం 18 మంది గజ ఈతగాళ్లు యారాడ నుంచి సాగర్‌నగర్ వరకూ బీచ్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు.



పోలీసు అధికారులతో కొత్తగా నియమితులైన కమ్యూనిటీ గార్డులు

అయితే ఆర్కే బీచ్ ప్రాంతంలో సందర్శకుల తాకిడి ఎక్కువగా వుండడం వల్ల సముద్రంలో స్నానాలకు దిగి ప్రమాదంలో వున్నవారిని గుర్తించడం కమ్యూనిటీ గార్డులకు ఇబ్బందిగా మారుతున్నది. దీనివల్ల వారికి సమాచారం తెలిసి ఘటనాస్థలానికి చేరుకునే సరికే జరగాల్సిన నష్టం జరిగిపోతున్నది.

ఈ నేపథ్యంలో డీసీపీ-1గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పకీరప్ప ఆర్కే బీచ్‌లో అదనపు కమ్యూనిటీ గార్డుల నియామకానికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్‌కు విజ్ఞప్తి చేశారు. వినాయకచవితి సందర్భంగా సందర్శకుల తాకిడి బీచ్‌కు మరింత పెరుగుతుంది. కాబట్టి సాధ్యమైనంత త్వరగా కమ్యూనిటీ గార్డుల నియామకానికి చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్‌ను కోరారు. దీంతో ఇప్పుడున్న ఐదుగురు కమ్యూనిటీ గార్డులు కాకుండా అదనంగా మరో పది మందిని నియమించేందుకు హరినారాయణన్ అంగీకారం తెలిపారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో వారికి ఇప్పటికే శిక్షణ పూర్తయినందున ఆదివారం నుంచే వారంతా విధులకు హాజరుకానున్నారు.

వేధింపులకు పాల్పడిన యువకుడిపై ఫిర్యాదు

ఆశీల్‌మెట్ట : ప్రేమిస్తున్నానని వేధిస్తున్న యువకుడు అసభ్యకర మెసేజ్‌లు పంపిస్తున్నాడంటూ ఎంవీపీ పోలీసులకు ఓ విద్యార్థిని ఫిర్యాదు చేసింది. వివరాలిలా ఉన్నాయి.

పెదవాల్తేర్‌కు చెందిన యువతి నగరంలోని ఎన్‌బీఎం లా కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్నది. అదే కళాశాలలో చదువుతున్న మద్దిలపాలేనికి చెందిన విజయబాబు తనను ప్రేమిస్తున్నాని వేధిస్తున్నాడంటూ యువతికి దగ్గరయ్యాడు. అతడి ప్రవర్తన బాగా లేకపోవడంతో విజయబాబును యువతి దూరం పెట్టింది. ఈ నేపథ్యంలో తన మొబైల్‌కు విజయబాబు అసభ్యకర మెసేజ్‌లు పంపిస్తున్నాడంటూ బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ మళ్ల మహేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖ సెంట్రల్ జైలుకు రిటైర్డ్ తహసీల్దార్ రామారావు

● నాలుగు రోజులు విచారించిన సిట్

విశాఖపట్నం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : విశాఖ భూకుంభకోణం ఆరోపణలపై మూడు రోజులుగా సిట్ విచారణలో ఉన్న భీమిలి మండల మాజీ తహసీల్దారు బీటీవీ రామారావును తిరిగి జైలుకు తరలించారు.

భీమిలి మండల తహసీల్దారుగా పని చేసిన కాలంలో రామారావు నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, మాన్‌సస్ భూముల తారుమారు చేశారంటూ ఫిర్యాదులు అందడంతో ఈ రిటైర్డ్ తహ సీల్దార్‌పై భీమిలి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. అతడిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన భీమిలి పోలీసులు విశాఖ సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించారు. రామారావుపై అందిన ఫిర్యాదులు, అభియోగాలపై విచారణకు న్యాయస్థానాన్ని సిట్ అనుమతి కోరింది. ఈ మేరకు అనుమతి లభించడంతో ఈ నెల 8 నుంచి రామారావును సిట్ అధికారులు ఏలేరు అతిథిగృహంలో విచారించారు. శనివారంతో నాలుగు రోజుల గడువు ముగియడంతో రామారావును తిరిగి విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. నాలుగు రోజుల పాటు విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు అనేక కీలక విషయాలను రాబట్టినట్టు తెలిసింది. ఆయన నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా భీమిలి మండలంలో సిట్ బృందాలు సోమవారం నుంచి క్షేత్ర పరిశీలన నిర్వహించి, తదుపరి చర్యలకు కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నారు.

లాడ్జిలో యువకుడి ఆత్మహత్య

మహారాణిపేట : నగరంలోని ఓ లాడ్జిలో యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.

శ్రీకాకుళం జిల్లాలోని భామిని గ్రామానికి చెందిన ఉప్పాడ కల్యాణచక్రవర్తి (29) ఈ నెల 9న రాత్రి ఏడు గంటల సమయంలో నగరంలోని కెప్టెన్ రామారావు జంక్షన్‌లో ఉన్న ఓ లాడ్జిలో దిగాడు. తాను పరీక్ష రాసేందుకు వచ్చినట్టు పేర్కొన్నాడు. అనంతరం 10వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రూమ్ లోపలకు వెళ్లి బయటకు రాలేదు. అతడు ఎంతకూ బయటకు రాకపోవడతో లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి లోపల చూడగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. దీనిపై లాడ్జి నిర్వాహకులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రూమ్ తలుపులు తీసి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

డైట్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు పట్టాలు అందిస్తున్న గ్లోబల్ డైరెక్టర్ రమణమూర్తి

అనకాపల్లి టౌన్ : డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పట్టాల ప్రదానోత్సవం ఆనందోత్సాహాల నడుమ సాగింది. 2013- 2017 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బీటెక్ విద్యార్థులకు ముఖ్య అతిథి ఏయూ రెక్టార్ ప్రొఫెసర్ ప్రసాద్‌రెడ్డి, గ్లోబల్ డైరెక్టర్ పి.రమణమూర్తిలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యనభ్యసించడంలో చూపే శ్రద్ధ నూతన ఆలోచనా శైలిపై కూడా చూపాలన్నారు. మరో అతిథి గ్లోబల్ డైరెక్టర్ పి.రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో కూడిన ప్రయత్నాలు చేయాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థి పాత్ర దేశాభివృద్ధికి ముడిపడి ఉంటుందని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ భారతీయ ఇంజనీర్ల మేథస్సు ప్రస్తుతం ప్రపంచాన్ని శాసించే అంతర్జాతీయ కంపెనీలకు అవసరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమరేంద్రతో పాటు ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.






కార్యక్రమానికి హాజరైన వారినుద్దేశించి మాట్లాడుతున్న గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి... పక్కన పుస్తకావిష్కరణ చేస్తున్న నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత, మూర్తి తదితరులు

ఘనంగా గీతం వ్యవస్థాపక దినోత్సవం

విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపిన నోబెల్ గ్రహీత డాక్టర్ టకాకి కజిత ప్రసంగం

అంతర్జాతీయ వర్సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ఎండాడ, ఆగస్టు 12: దేశంలో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో నిలుస్తూ కీర్తి ప్రతిష్ఠలను సొంతం చేసుకున్న గీతం విశ్వవిద్యాలయం 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్‌లోని యల్లాప్రగడ సుబ్బారావు ఆడిటోరియంలో జరిగిన వ్యవస్థాపక ఉత్సవాలకు భారీగా విద్యార్థులు, అధ్యాపకులు, నగర ప్రముఖులు తరలివచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత భౌతికశాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత, టోక్యో విశ్వవిద్యాలయం కాస్మిక్ రే రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ టకాకి కజితకు గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి గీతం ఫౌండేషన్ అవార్డుతో పాటు పది లక్షల రూపాయల నగదును అందజేశారు. అనంతరం డాక్టర్ టకాకి కజిత విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగం శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యతను తెలియజేసింది. భౌతిక శాస్త్రంలో జరుగుతున్న పరిశోధనలు, వివిధ గ్రహాలపై పదార్థ విజ్ఞానం అంశంపై జరుగుతున్న అధ్యయనాలను ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ బోధన, పరిశోధనలతో విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ వర్సిటీగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని అన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజితను గీతం ఫౌండేషన్ అవార్డుతో సత్కరించడం 'గీతం'కు లభించిన గౌరవంగా అభిప్రాయపడ్డారు. గీతంలో విద్యనభ్యసిస్తున్న వారిలో స్వదేశీ భావనను పెంపొందించడానికి గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నామని గీతం చాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదం కంటే స్వదేశీ నినాదమే సరైనదని అన్నారు. యువతరం స్వదేశీ భావనను అర్థం చేసుకుని అనుసరించాలని పిలుపునిచ్చారు.

గీతం వీసీ ప్రొఫెసర్ ఎంఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ రానున్న కాలంలో సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో సంయుక్త పరిశోధనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఇప్పటివరకు 5,340 పరిశోధనా పత్రాలను వెలువరించామని, దీంతో పాటు మరింత నాణ్యతతో వీటిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళ్లే దిశగా అడుగులేస్తున్నామన్నారు. గీతం మూడు ప్రాంగణాలలో ఐటీ ఆధారంగా ఈ-గవర్నెన్స్‌ను అమలు చేయడం, టెలి ఎడ్యుకేషన్, పది పరిశోధన కేంద్రాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు కె.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ప్రొ వైస్ చాన్సలర్ ఎన్.శివరామకృష్ణ, ప్రొఫెసర్లు ఎన్.శివప్రసాద్, పీవీ శివపుల్లయ్య, రిజిస్ట్రార్ ఎం.పోతరాజు, యూజీసీ వ్యవహారాల డైరెక్టర్ సీహెచ్ రామకృష్ణ, గీతం కార్యదర్శి బీవీ మోహన్‌రావు, పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసేవారికి అవార్డులు

గీతం వర్సిటీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు వుంటుందని అవార్డుల ప్రదానోత్సవంతో రుజువు చేశారు. ఉత్తమ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ముఖ్యఅతిథి అవార్డులను అందజేశారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ వి.శ్రీనివాస్, డాక్టర్ ఎలిజిబెత్ రాణి, డాక్టర్ తాళ్లూరి శేఖర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.మాతృశ్రీ అన్నపూర్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యూవీ ఆదినారాయణరావు, ఉత్తమ అధ్యాపకుల అవార్డులు అందుకోగా... బోధనేతర సిబ్బందిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీఎన్ఆర్ గోవిందరాజులు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సీనియర్ అసిస్టెంట్ బి.రమాదేవి, గీతం హరితవనాల సూపర్‌వైజర్ పి.వెంకటేశ్వరరావు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సుదీర్ఘ కాలంగా అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.రామరాజు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. గీతం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన బెస్ట్ స్పీకర్ అవార్డు పోటీలలో విజేతలుగా నిలిచిన గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ విద్యార్థి ఎస్.రవీనారెడ్డి, గీతం బెంగళూరు ప్రాంగణం విద్యార్థి జి.సాయి అభిగ్న, గీతం స్కూల్ ఆఫ్ లా విద్యార్థిని ఆస్టా పాండేలకు బహుమతులు అందజేశారు.



సాంస్కృతిక ప్రదర్శనలు..



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. జాతీయత భావాన్ని పెంపొందించే విధంగా బృంద గానాలతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని విద్యార్థులు వీనులవిందుగా వినిపించారు. రిథమ్‌కు తగ్గట్టుగా నృత్యం చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు.

భరత్, సుమంత్ డబుల్ సెంచరీలు

కేఎస్‌సీఏ టోర్నీ ఫైనల్స్‌లో ఆంధ్ర



విశాఖపట్నం (స్పోర్ట్సు): ఓపెనర్ కెప్టెన్ శ్రీకర్ భరత్, మాజీ కెప్టెన్ సుమంత్ డబుల్ సెంచరీలతో చెలరేగడంతో మైసూరులో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక కేఎస్‌సీఏ క్రికెట్ టోర్నీలో ఆంధ్ర జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఆతిథ్య కేఎస్‌సీఏతో జరిగిన కీలక మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర తొలి ఇన్నింగ్‌లో ఆరు వికెట్లకు 591 పరుగుల భారీ స్కోరు చేసి డిక్లేర్ చేశారు. ఓపెనర్ శ్రీకర్ భరత్ (218; 26 ఫోర్లు, 2 సిక్సర్లు), బి.సుమంత్ (202 నాటౌట్; 21 ఫోర్లు, ఒక సిక్సర్) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి డబుల్ సెంచరీలు సాధించారు. డీబీ ప్రశాంత్‌కుమార్, ఎన్.జ్యోతి సాయికృష్ణ చెరో 48 పరుగులతో తోడ్పాటిచ్చారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కేఎస్‌సీఏ జట్టులో ఓపెనర్ అభిషేక్ రెడ్డి (155 నాటౌట్), మయంక్ అగర్వాల్ (100) సెంచరీలు చేయడంతో ఒక వికెట్‌కు 310 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ పూర్తి కాకపోవడంతో టోర్నీ నిబంధనల ప్రకారం స్విన్ ఆఫ్ కాయిన్ పద్ధతిలో విజేతను నిర్ణయించాల్సి వచ్చింది. స్విన్ ఆఫ్ కాయిన్‌లో ఆంధ్ర గెలుపొంది ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. డబుల్ సెంచరీలతో అద్భుతంగా రాణించిన శ్రీకర్, సుమంత్‌లను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ అభినందించారు.

తపాలా ఉద్యోగుల సహకార సంఘంలో నిధులు గోల్‌మాల్

రూ. రెండు కోట్ల వరకు అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు

కలెక్టర్‌కు ఫిర్యాదు

అనకాపల్లి, ఆగస్టు 12: అనకాపల్లి డివిజన్ తపాలా ఉద్యోగుల సహకార సంఘంలో పెద్ద ఎత్తున నిధులు గోల్‌మాల్ అయ్యాయని, అనేక అవకతవకలు జరిగాయని పలువురు సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు కోట్ల రూపాయల మేర జరిగిన అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ సహకార చట్టాల సంఘం-1964 సెక్షన్ 51 ప్రకారం సంఘం లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు. 1999-2000 నుంచి ఇప్పటి వరకు సహకార సంఘంలో జరిగిన అక్రమాలను వినతిపత్రంలో వివరంగా పొందుపరిచారు. దీనిలోని సమాచారం ప్రకారం... 650 మంది సభ్యులున్న ఈ సొసైటీకి అధ్యక్షుడిగా వున్న 15 ఏళ్ల నుంచి సంఘాన్ని తన గుప్పెట్లో పెట్టుకుని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. షేర్ క్యాపిటల్‌లో 42 లక్షల రూపాయల లోటు కనిపిస్తున్నదని, ఇందుకు సంబంధించి పద్దులు సరిగా లేవని పేర్కొన్నారు. 2015-16 ఫైనల్ ఆడిట్ నివేదికలో ఈ విషయాన్ని ప్రస్తావించారని చెప్పారు. కంటింజెన్సీ ఛార్జీల రూపంలో నాగేశ్వరరావు నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. 2005వ సంవత్సరంలో రూ.1,50,500, 2006లో రూ.1,96,000, 2007లో రూ.2,10,000, 2008లో రూ.2,82 ,000, 2009లో రూ.2,76,000, 2010లో రూ.3,13,000 2011లో రూ.6,13,000, 2012లో రూ.6,53, 000, 2013లో రూ.7,85,000, 2014లో రూ.7,35,000, 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.7,36,000... వెరశి మొత్తం 50,49,500 రూపాయలను కంటింజెన్సీ ఖర్చులుగా చూపించారని నాగేశ్వర రావు చూపించారన్నారు. కంటింజెన్సీ ఛార్జీలను భారీగా చూపించి, లాభాలను తగ్గించేసి తద్వారా వ్యక్తిగతంగా లబ్ధిపొందారని ఆరోపించారు. ఇలా చేయడం వల్ల సభ్యులకు, సంఘానికి నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తపాలా ఉద్యోగుల సహకార సంఘం పాలక వర్గ సమావేశాలు, సర్వసభ్య సమావేశాలు సరిగా నిర్వహించడంలేదని వారు చెప్పారు. లక్షలాది రూపాయల ఎఫ్‌జీ బాండ్ల లావాదేవీల్లో దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. సభ్యులకు గత 15 ఏళ్లుగా డివిడెండ్లను చెల్లించడంలేదని, నిబంధనల ప్రకారం ఆదాయంలో ఆరు శాతాన్ని డివిడెండ్ రూపంలో పంపిణీ చేయాలని సర్వసభ్య సమావేశాల్లో సభ్యులు డిమాండ్ చేస్తున్నప్పటికీ అధ్యక్షుడు పట్టించుకోవడం ఆరోపించారు. సొసైటీ నగదు లావాదేవీలను బ్యాంకు ఖాతా ద్వారా నిర్వహించాలని, కానీ నగదును అధ్యక్షుడు తనవద్దే ఉంచుకొని వ్యక్తిగతంగా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. సభ్యులు కాని వారి నుంచి డిపాజిట్లను సేకరించారన్నారు.తప్పులు, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు సొసైటీని ఏపీ మేక్స్ 1995 చట్టం కిందికి తీసుకురావాలని అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నారని, గత సర్వసభ్య సమావేశంలో దీనిని చాలా మంది వ్యతిరేకించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సభ్యులకు రుణాలు మంజూరు చేసేటప్పుడు ఒక్కొక్కరి నుంచి రెండు వేల రూపాయల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపి తపాలా ఉద్యోగుల సహకార సంఘం అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 87 మంది సంతకాలు చేసిన ఫిర్యాదును కలెక్టర్‌కు అందజేశారు. అనకాపల్లి తపాలా ఉద్యోగుల సహకార సంఘం సభ్యులు కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుపై సంఘ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావును వివరణ కోరగా, సహకార సంఘంలో అవకతవకలు జరగలేదన్నారు.

అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆశీల్‌మెట్ట : నగరానికి విచ్చేసిన అఖిల భారత అలహాబాద్ బ్యాంక్ అధికారుల సంఘం అధ్యక్షుడు పి.ఆనందరావు డాబాగార్డెన్స్‌లో గల ప్రధాన కార్యాలయంలో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తమ బ్యాంకు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించారు. యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి అధికారుల బదిలీల విషయంలో సహాయం చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కలిసి ఒకే మండల కేంద్రం హైదరాబాద్‌లో ఉండగా పెరిగిన శాఖల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలపాలు పర్యవేక్షించేదుకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే విజయవాడలో మండల కార్యాలయం ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు. ఈ బ్యాంకులకు సంబంధించి 11వ వేతన సవరణ ఒప్పంద ప్రస్తుత స్థితిని తెలిపారు. అధికారుల సమస్యల తెలుసుకొని వాటి పరిష్కారానికి వ్యక్తిగతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం శాఖ చీఫ్ మేనేజర్ కేశవరావు, మధురవాడ చీఫ్ మేనేజరు రాజేష్‌కుమార్, సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్‌బీఎన్‌వీ గిరితో పాటు నగరంలో ఉన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు విజయనగరం. శ్రీకాకుళం శాఖల అధికారులు పాల్గొన్నారు.

అఖిల భారత అలహాబాద్ బ్యాంక్ అధికారుల సంఘం అధ్యక్షుడు పి.ఆనందరావు



సమావేశంలో మాట్లాడుతున్న అఖిల భారత అలహాబాద్ బ్యాంక్ అధికారుల సంఘం అధ్యక్షుడు పి.ఆనందరావు

క్రీడాపాఠశాల ఫలితాలు విడుదల

కడప, స్పోర్ట్స్: రాష్ట్రంలోని ఏకైక క్రీడాపాఠశాల జిల్లా కేంద్రం కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడాపాఠశాల నాలుగో తరగతి ప్ర వేశ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. జూన్ 16, 17వతేదీల్లో మండల హెడ్‌క్వార్టర్ల లో మండల స్థాయి 22, 23వ తేదీల్లో జిల్లా హెడ్‌క్వార్టర్లలో జిల్లా స్థాయి జూన్ 27 నుంచి 31 వరకు గుంటూరు జిల్లాలోని నాగార్జున యూనివర్శిటీలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఎట్టకేలకు 40రోజుల తరువాత విజయవాడలో శాప్ కార్యాలయంలో క్రీడాపాఠశాల ఫలితాలు విడుదల చేశారు.

జిల్లా విద్యార్థుల హవా

జిల్లా స్థాయి నుంచి పాల్గొన్న విద్యార్థుల్లో బాలికల విభాగాల్లో మొదటి రెండు స్థానాలు నిలిచారు. బాలురు నలుగురు ఎంపికయ్యారు.

నూతన విధానంతో నష్టపోయిన జిల్లా

2017-18 విద్యాసంవత్సరానికి సంబంధించి క్రీడాపాఠశాల ఎంపికలో శాప్ అమలు చేసిన నూతన విధానంతో జిల్లా విద్యార్థులు నష్టపోయారు. ఏటా జిల్లా నుంచి కనీసం 10 నుంచి 20 మంది విద్యార్థులు వుండేవారు. ఈ విద్యాసంవత్సరం కేవలం ఆరుగురు మాత్రమే ఎంపికయ్యారు.

ఎంపికైన విశాఖపట్నం జిల్లా విద్యార్థులు

బాలికల విభాగం	బాలుర విభాగం
1. కె.తులసి,	1. ఆర్.సింహాచలం
2. బి.సంధ్య	2. చంద్రశేఖర్
3. హేమశ్రీ	3. కుర్మనాథ్
4. రెడ్డిహేమలత	**స్టాండ్‌బై**
5. ఎస్.రిచిత	1. బి.కోమలి
6. అరుణ	2. నవీన్
7. శ్రీలక్ష్మీ	3. రాముడు
8. కె.అనురాధ	
9. బి.కోమలి	

సిటీ డైరీ

పాదయాత్ర

ప్రపంచ అవయవదాన దినం సందర్భంగా ఉదయం 6 గంటలకు ఆర్కే బీచ్‌రోడ్డులోని కాళీ మాత ఆలయం వద్ద పాదయాత్ర

జయంతి

ఉదయం 10.30 గంటలకు ఏయూ కృష్ణాలైబ్రరీలో ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు

ఆటల పోటీలు

ఉదయం 10.15 గంటలకు బీవీఎఫ్ బ్రిజ్ స్కూలులో ఆటల పోటీలు

ర్యాలీ

సాయంత్రం 5 గంటలకు ఆర్కే బీచ్‌రోడ్డులో అవయవదానాన్ని ప్రోత్సహించాలని కోరుతూ ర్యాలీ

శోభయాత్ర

సాయంత్రం 5 గంటలకు విశాఖ సాగర తీరంలో తెలుగు తల్లి శోభయాత్ర

వేడుకలు

సాయంత్రం 6 గంటల నుంచి ఇస్కాన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పోటీలు

సాయంత్రం 6 గంటలకు కళాభారతిలో జాతీయ స్థాయి సంగీత నృత్యపోటీలు

పాడేరు-విశాఖ బస్సుల్లో కండక్టర్ల పునరుద్ధరణ

పాడేరు: పాడేరు-విశాఖ మధ్య తిరిగే ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రయాణికులకు అసౌకర్యం కలగకూడదనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని విశాఖ డిపో డీఎం రాజశేఖర్ అన్నారు. శనివారం ఇక్కడికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 'విఫలప్రయత్నం' అనే శీర్షికతో ప్రచురితైమన 'ఆంధ్రజ్యోతి' కథనానికి ఆయన స్పందించారు. విశాఖ-పాడేరు ఆర్టీసీ బస్‌ల్లో కండక్టర్ రహిత సర్వీసులు నడపడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధ దాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అధ్యయనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్దేవ్, సొనిటా అలీజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పుజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై ముఠికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్పికర్ మైమైటి యాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా ఉంది. ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమీ ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతుల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న 'లిక్విడ్ డిటర్జెంట్. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:
- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ పెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- ష్రింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు
- పాలిమర్
- ఎఓఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఈఎస్
- ఎస్ఎల్ఐఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్‌ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)
పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

టోల్ దోపిడీ ఇంకెన్నాళ్లు..?



టోల్‌చార్జీల పట్టిక

... మొదటి పేజీ తరువాయి

చేసుకున్నారు. నిబంధనల ప్రకారం ఎప్పుడో దీనిని తొలగించాలి. కానీ రోజుకు రూ.14 నుంచి రూ.16 లక్షల ఆదాయం వస్తుండడంతో అధికారులు, రాజకీయ నేతలు కలిసి దీనిని కొనసాగిస్తున్నారు.

ఎప్పటి నుంచో ఆందోళన

టోల్‌గేట్‌లను మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేయకూడదు. కనీసం 10 కి.మీ. దూరంలో వుండాలి. అగనంపూడిలో టోల్‌గేట్ ఏర్పాటు చేసినపుడు జీవీఎంసీ పరిధి విస్తరించలేదు. ఆ తరువాత అనకాపల్లి వరకు పెరిగింది. కొత్త నిబంధనలను ఏ సంస్థ అయినా విస్మరించడానికి వీల్లేదు. వాటిని అమలు చేయాల్సిందే. జీవీఎంసీ పరిధి పెరిగినందున టోల్‌గేటును అగనంపూడి నుంచి మరో ప్రాంతానికి మార్చాలి. కానీ ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఆ పని చేయలేదు. దాంతో టోల్‌గేటు పరిధిలోని అగనంపూడి, శివాజీనగర్, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నిర్వాసిత కాలనీ ప్రజలు, ఫార్మాసిటీకి వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. నగర పరిధిలో టోల్‌గేటు పెడితే స్థానికులకు ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వాలి. కానీ అధికారులు దాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఎవరైనా సరే టోల్ ఫీజు కట్టాల్సిందేనని ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దీంతో ఈ సమస్య తీవ్రమైంది.

ఎంపీ ఆదేశాలు తెచ్చినా ప్రయోజనం లేదు

ఈ సమస్య పరిష్కారం కోసం విశాఖపట్నం ఎంపీ హరిబాబు తీవ్రంగా ప్రయత్నించారు. టోల్‌గేటును అగనంపూడి నుంచి దూరంగా తరలించాలని ఆదేశాలు తీసుకొచ్చారు. ఆ మేరకు లంకెలపాలెం దగ్గర పెట్టాలని ప్రయత్నించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దీనిని వ్యతిరేకించారు. తన నియోజకవర్గం పరిధిలో పెడితే స్థానికులు ఇబ్బంది పడతారని అడ్డుకున్నారు. దాంతో టోల్‌గేటు మారలేదు.

అసలు టోల్‌గేట్ అవసరమే లేదు

అనకాపల్లి నుంచి వస్తున్న భారీ వాహనాలు విశాఖ నగరం మీదుగా వస్తుంటే ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని, ప్రమాదాలు జరుగుతున్నాయని, బైపాస్ ఏర్పాటు చేయాలని విశాఖ ఎంపీగా పురందేశ్వరి ప్రయత్నించారు. అప్పట్లోనే అనకాపల్లి - ఆనందపురం మార్గం జాతీయ రహదారిగా మారుస్తామని ప్రకటించారు. ఏడాదిన్నర క్రితం ప్రభుత్వం పెందుర్తి- సబ్బవరం- అనకాపల్లి - ఆనందపురం మార్గాన్ని జాతీయ రహదారి-16గా ప్రకటించింది. అంటే అనకాపల్లి- విశాఖపట్నం - ఆనందపురం మార్గం జాతీయ రహదారుల జాబితా నుంచి ఉపసంహరించినట్టే లెక్క. జాతీయ రహదారి కాకపోతే టోల్‌గేటు, ఫీజులు వసూలు చేయకూడదు. అయినా రోజుకు లక్షల రూపాయల ఆదాయం వస్తుండడంతో అంతా కుమ్మక్కై కొనసాగిస్తున్నారు.

కోర్టులో కేసు ద్వారా పోరాటం



గాజువాక నియోజకవర్గం పరిధిలో వచ్చే అగనంపూడి టోల్‌గేటుపై ఎమ్మెల్యే శ్రీనివాసరావు కూడా పోరాటం చేస్తున్నారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే గాజువాక బార్ అసోసియేషన్ తరపున రెండు వారాల క్రితమే హైకోర్టులో కేసు వేయించారు.

పల్లా శ్రీనివాస్, గాజువాక ఎమ్మెల్యే

మద్యం దుకాణాల వివాదంతో స్పష్టత

ఇటీవల న్యాయస్థానం జాతీయ రహదారులను ఆనుకొని మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వవద్దని, వున్నవాటిని తొలగించాలని ఆదేశించింది. దాంతో విశాఖపట్నంలో ఎక్సైజ్ అధికారులు అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు జాతీయ రహదారిని ఆనుకొని వున్నవాటిని తొలగించారు. దీనిపై మద్యం వ్యాపారులు కోర్టుకు వెళ్లారు. కేంద్రం పెందుర్తి-ఆనందపురం మార్గాన్ని జాతీయ రహదారిగా మారిస్తే ఇక ఇది జాతీయ రహదారి ఎలా అవుతుందో చెప్పాలని వారు కేసు వేశారు. వారి వాదనను హైకోర్టు సమర్థించింది. దుకాణాలు పెట్టుకోవడానికి అనుమతించాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించింది. అంతా దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వారికి అనుకూలంగా వుండేలా ఈ మార్గాన్ని రాష్ట్ర రహదారిగా ప్రకటించింది. వీటన్నింటి నేపథ్యంలో అగనంపూడి వద్ద టోల్‌గేటు నిర్వహించడానికి, ఫీజులు వసూలు చేయడానికి వీల్లేదు.

ఇదీ ఆదాయం

ఈ టోల్‌గేటును 1998లో ప్రారంభించారు. ఆ ఏడాది కాంట్రాక్టర్ రూ.3.65 కోట్లకు పాడుకున్నాడు. ఆ మొత్తం అలా పెరుగుతూ వచ్చింది. 2016-17లో ఈ మొత్తం రూ.36.37 కోట్లకు చేరింది. త్వరలోనే మళ్లీ బిడ్స్ ఆహ్వానించనున్నారు. ఈసారి బిడ్ లేకుండా ఏకంగా గేటునే ఎత్తివేయిస్తామని రాజకీయ నాయకులు చెబుతున్నారు. ఎంతవరకు ఫలితం వస్తుందో చూడాలి.

షాడో బాస్

కేజీహెచ్‌లో ప్రైవేటు వ్యక్తి పెత్తనం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కింగ్‌జార్జ్ ఆస్పత్రిలో షాడో సూపరింటెండెంట్ పాలన సాగుతోందా..? ఆస్పత్రిలో అధికారులు, సిబ్బంది ఒక వ్యక్తిని చూసి భయపడుతున్నారా..? అంటే అవుననే అంటున్నారు ఇక్కడి సిబ్బంది. అధికారులపై పెత్తనం, కిందిస్థాయి సిబ్బందిపై దూషణలు వెరసి సదరు వ్యక్తి నియంతలా వ్యవహరిస్తూ ఇక్కడి వారికి ముచ్చెమటలు పట్టిస్తున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్‌కు వ్యక్తిగత సహాయకుడిగా ఉన్న సదరు వ్యక్తి ఇక్కడి అధికారులు, సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తున్నాడని పలువురు విమర్శిస్తున్నారు. పాలనలో సూపరింటెండెంట్‌కు సహాయంగా ఉండే డిప్యూటీ సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు చేసే పనులన్నీ తానే స్వయంగా నిర్వహిస్తున్నాడు. ఒక ప్రైవేట్ వ్యక్తి పాలనలో ఎలా జోక్యం చేసుకుంటారని, ఉన్నతాధికారుల పట్ల కనీస గౌరవం లేకుండా ఎలా వ్యవహరిస్తాడని పలువురు అధికారులు ప్రశ్నిస్తున్నారు.

సర్వం తానై..

కేజీహెచ్‌లో ఆ వ్యక్తి షాడో సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తూ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలను జారీ చేస్తున్నాడన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ వెన్నంటే ఉంటూ అందరికీ ఆదేశాలు జారీ చేయడం, ఉదయం నుంచి సాయంత్రం వరకు సూపరింటెండెంట్ ఛాంబర్‌లో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో సమాచారాన్ని తెప్పించుకుంటారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలకు సూపరింటెండెంట్ కంటే ముందుగానే వెళ్లిపోయి సదరు సిబ్బందిపై పెత్తనం చెలాయించడం పరిపాటిగా మారిందని ఇక్కడి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తిగత దూషణలకు దిగుతూ ఇష్టానుసారం మాట్లాడుతున్నట్టు పలువురు సిబ్బంది తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

సార్.. పర్మిషన్ ఉంటేనే..

కేజీహెచ్‌లోని వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఆర్ఎంవో స్థాయి అధికారులు, వైద్యులు ఎప్పుడైనా కేజీహెచ్ సూపరింటెండెంట్‌ను కలిసేందుకు అవకాశం ఉంటుంది. అయితే, షాడో సూపరింటెండెంట్ వచ్చాక ఇక్కడ సరికొత్త రూల్స్ వచ్చాయని అధికారులు చెబుతున్నారు. సూపరింటెండెంట్ గారిని కలవాలంటే ముందుగా సార్ పర్మిషన్ ఉండాలని, ఆయనకు ఇష్టం లేకపోతే ఎంతటి వ్యక్తయినా బయట ఉండాల్సిందేనని చెబుతున్నారు. అదే సమయంలో వైద్యులుగా ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న సీనియర్ల పట్ల కనీస గౌరవం లేకుండా ఏకవచనంతో సంబోధించడం, వారితో అమర్యాదపూర్వకంగా వ్యవహరించడం ఇతగాడికి పరిపాటిగా మారిందని పలువురు సీనియర్ వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఈ విషయాలన్నీ సూపరింటెండెంట్‌కు తెలిసి జరుగుతున్నాయో, తెలియక జరుగుతున్నాయో అర్థంకాక ఇక్కడి వైద్యాధికారులు సైలెంట్‌గా ఉండిపోతున్నారు. కేజీహెచ్‌లోని ఓ విభాగానికి అధిపతిగా ఉన్న ఒక వైద్యాధికారిని సూపరింటెండెంట్ ముందే ఏకవచనంతో సంబోధించినప్పటికీ ఏమీ అనకపోవడంతో సదరు వైద్యాధికారి తీవ్ర మనస్థాపానికి గురైనట్టు తెలిసింది.

అంతా ఆయన కనుసన్నల్లోనే..

కేజీహెచ్‌లో ఏం జరిగినా.. జరగాల్సి ఉన్నా ఆయనకు తెలియాల్సిందే. ఆయన పర్మిషన్ లేకుండా ఏ పని జరగదని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. ఓపీ, ఐపీకి సంబంధించిన సమాచారం, రోగులకు అందించే భోజన వివరాలు..ఇలా ప్రతి విషయాన్నీ అధికారులు ఆయనకు తప్పనిసరిగా చెప్పాల్సిందే. లేకపోతే ఆయన ఊరుకోడని పలువురు సిబ్బంది చెబుతున్నారు. సదరు వ్యక్తి చెప్పిన పనుల్లో ఏమాత్రం తేడా జరిగినా పరుష పదజాలాన్ని వినియోగిస్తూ దూషిస్తుంటాడని వాపోతున్నారు.

దందాలకు కేంద్రంగా..

కేజీహెచ్‌ను దందాలకు కేంద్రంగా మారుస్తున్నాడనే విమర్శలు కూడా సదరు వ్యక్తిపై ఉన్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ, డైట్ కాంట్రాక్టర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పనితీరులోని లోపాలను చూపిస్తూ కొంత మొత్తాలను డిమాండ్ చేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. అదే సమయంలో కొంతమంది ఉద్యోగాలను కూడా పీకేస్తానంటూ పలువురికి బహిరంగంగానే వార్నింగ్‌లు ఇచ్చిన దాఖలాలు కూడా కేజీహెచ్‌లో కోకొల్లలుగా ఉన్నాయి. ఒక ప్రైవేట్ ఉద్యోగి స్థాయికి మించి చేస్తున్నా సూపరింటెండెంట్ స్పందించకపోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలోనే పక్కకు..

ప్రస్తుతం షాడో సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్న సదరు వ్యక్తి గతంలో ఒకసారి ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా చేసిన ఒకాయనకు సహాయకుడిగా వ్యవహరించారు. అయితే, అప్పట్లో కూడా ఇదే విధమైన దురుసు ప్రవర్తనతో అధికారులను హింసించడంతో పక్కనపెట్టారు. అప్పటి నుంచి బయటే ఉంటూ పలు కంపెనీల్లో పని చేసిన ఈ వ్యక్తి డాక్టర్ అర్జున్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత కేజీహెచ్‌లోకి అడుగుపెట్టాడు. వైద్య రంగంతో కనీస సంబంధం లేని ఒక వ్యక్తిని తీసుకువచ్చి ఈ స్థాయిలో కూర్చోబెట్టడంపైనా పలు విమర్శలు వస్తున్నాయి.

సహాయంగా ఉంటాడనే..



గత కొద్ది రోజులుగా ఆరోగ్యం గా కొన్ని ఇబ్బందులు పడుతున్నాను. దీంతో వ్యక్తిగతంగా సహాయం కోసం నియమించుకున్నాను. అయితే, పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకుంటూ అధికారులకు, సిబ్బందికి ఇబ్బంది కలిగిస్తున్నాడన్న విషయం నా దృష్టికి కూడా వచ్చింది. అది తెలిసినప్పటి నుంచి నేను కూడా దూరం పెడుతున్నాను. పాలన విషయాలకు దూరంగా ఉండమని కూడా చెప్పాను. వ్యక్తిగతంగా నేను పెట్టుకున్నవాడే కానీ, ప్రభుత్వపరమైన నియామకమేమీ లేదు.

- డాక్టర్ అర్జున్, సూపరింటెండెంట్, కేజీహెచ్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరిసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

పదాలు కనుక్కోండి


APRIL WORD SEARCH



a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS
- showers
- underground
- daffodil
- tulip
- bloom
- taurus
- diamond
- earth
- easter
- passover
- fool

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
[illegible] 2017

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 5, 19, 23, 27 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 12న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.
-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	33.2	26.6
విమానాశ్రయం	34.8	27.4

ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శనివారం ఉదయం 7.30 గంటలకు 70, ఎయిర్ పోర్టులో 73, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 93, ఎయిర్‌పోర్టులో 100శాతంగా నమోదైంది.

నగరానికి చేరువలో మెగా గేటెడ్ కమ్యూనిటీ

ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంటున్న ఎంవీవీ స్మార్ట్ సిటీ



విశాఖపట్నం, ఆగస్టు 12: స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో అందుకు తగ్గట్టుగా ఆధునిక సౌకర్యాలతో అతిపెద్ద మెగా గేటెడ్ కమ్యూనిటీగా ఎంవీవీ సిటీ రూపుదిద్దుకుంటోంది. పోతినమల్లయ్యపాలెంలోని అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం ఎదురుగా పది ఎకరాల సువిశాల స్థలంలో ఎంవీవీ సిటీని శరవేగంతో నిర్మిస్తున్నారు. 12 బ్లాకులు, ఒక్కో బ్లాకులో 15 అంతస్థుల చొప్పున అన్నీ త్రీ బెడ్ రూమ్ ఫ్లాట్లు ఉంటాయి. అభిరుచికి, బడ్జెట్‌కు తగ్గట్టుగా ఎవరికి నచ్చినవి వారు ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటివరకు ప్రతిష్ఠాత్మకమైన 60 ప్రాజెక్టులను పూర్తిచేసిన ఎంవీవీ సత్యనారాయణ ఈ సిటీని మరింత ఛాలెంజ్‌గా తీసుకుని అందరినీ ఆకర్షించేలా నిర్మిస్తున్నారు. ఇక్కడ అతిపెద్ద షాపింగ్‌మాల్, రిసార్ట్ ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంటాయి. ఒక ఫ్లోర్ అంతా క్లబ్ హౌస్, అన్ని రకాల స్పోర్ట్స్‌కు ఏర్పాట్లు, టెర్రాస్‌పై స్విమ్మింగ్‌పూల్, జాగింగ్ ట్రాక్, జిమ్, ఫుడ్ కోర్టు... ఇలా అన్ని హంగులు సమకూరుస్తున్నారు. ఇది జీవీఎంసీ అప్రూవ్ చేసిన మెగా లైఫ్‌స్టైల్ ప్రాజెక్ట్. ఇందులో 1,428 లగ్జరీ అపార్ట్ మెంట్లు ఉంటాయి. అన్నీ త్రీ-బీహెచ్‌కే అపార్ట్‌మెంట్లే. ఇవి తూర్పు, పశ్చిమ ఫేసింగ్‌తో ఉంటాయి. 1,300, 1,500, 1,800 చదరపు అడుగులు కలిగివుంటాయి. సూపర్ డీలక్స్ కనస్ట్రక్షన్‌తో వంద శాతం వాస్తు వీటి ప్రత్యేకత. దక్షిణాన 80 అడుగుల అప్రోచ్ రోడ్డు ఉంటుంది. రెండు 6-లెవెల్ అత్రీఃక్లబ్ హౌస్‌లు, మూడు నక్షత్రాల స్థాయి గెస్ట్ సూట్‌లు ఇందులోని ప్రత్యేకతలు. అలాగే వేంకటేశ్వరస్వామి ఆలయం, ఇండోర్ అండ్ అవుట్ డోర్ గేమ్స్, షటిల్ కోర్ట్స్, టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్, స్నూకర్, నెట్‌బాల్, ఆల్ట్రా మోడర్న్ జిమ్ మహిళలకు, పురుషులకు వేర్వేరుగా ఉంటాయి.

సూపర్ మార్కెట్, 250 సీట్ల మినీ థియేటర్, క్లినిక్, స్పా బ్యూటీ పార్లర్, సీసీ టీవీ, సెక్యూరిటీ, బ్యాంక్ ఏటీఎం, నిరంతర విద్యుత్ వంటివి ఎంవీవీ సిటీ ప్రత్యేకతలు. రెండు పాసింజర్ లిఫ్టులు, ఒక కార్గోలిఫ్టు ఇందులో ఉంటాయి. దీని నిర్మాణం షెడ్యూల్ టైమ్‌కే పూర్తవుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 99486 61600, 99129 36600 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.





విశాఖ మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ 'సెవెన్ డే' ప్రారంభం

విశాఖ-కల్చరల్, ఆగస్టు 12: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ సెవెన్ డే మ్యూజిక్, డ్యాన్స్, డ్రామా కార్యక్రమాలు కళాభారతి ఆడిటోరియంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నేషనల్ ఎమినెన్స్ అవార్డుల వారోత్సవాలకు మద్రాస్ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షుడు ఎన్.మురళీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ప్రతిష్ఠాత్మకమైన కళలను ప్రోత్సహిస్తూ ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నాట్యకళాకారిణి, పద్మవిభూషణ్ డాక్టర్ యామిని కృష్ణమూర్తికి జాతీయ పరిపూర్ణ పురస్కారంతో 'నృత్య విద్యాభారతి' బిరుదు, రూ.లక్ష నగదు, స్వర్ణకమలం, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం గ్లోబల్ చైర్మన్ డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్ మాట్లాడుతూ ప్రపంచ పటంలో పేరొందిన కళాకారులను అకాడమీ నిర్వాహకులు విశాఖ వాసులకు పరిచయం చేయడం మన అదృష్టమన్నారు.

ప్రముఖ నాట్యకళాకారిణి పద్మవిభూషణ్ డాక్టర్ యామిని కృష్ణమూర్తికి 'నృత్య విద్యాభారతి' బిరుదు ప్రదానం



డాక్టర్ యామిని కృష్ణమూర్తికి స్వర్ణకమలం బహూకరిస్తున్న గ్రంధి మల్లికా మనోజ్‌కుమార్, కళాభారతి అధ్యక్షులు రాజు తదితరులు

భారతీయ సంస్కృతిని ఆరు దశాబ్దాలుగా దేశ, విదేశాల్లో నాట్య రంగం ద్వారా ప్రదర్శిస్తున్న యామిని కృష్ణమూర్తిని సత్కరించడం అంటే మన కళలను మనం గౌరవించుకోవడమే నన్నారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ యామిని కృష్ణమూర్తిని సత్కరించడం అకాడమీ అదృష్టంగా పేర్కొన్నారు. వైభవ్ జ్యూవెలర్స్ చైర్‌పర్సన్ గ్రంధి మల్లికా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. కళలను ప్రోత్సహించడంలో భాగంగా తమ సంస్థ గత 15 ఏళ్లుగా విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ప్రదానం చేసే ప్రముఖులను స్వర్ణకమలంతో సత్కరిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో కళలను ప్రోత్సహించడానికి 'వైభవ్' సహకారం ఉంటుందన్నారు. ట్రస్టీ కార్యదర్శి జీఆర్‌కె ప్రసాద్, రాంబాబు, సీపీ రామారావు, సూరపనేని విజయ్‌కుమార్, మంతెన సత్యనారాయణరాజు, అన్నంరాజు రమాదేవి, సుసర్ల లలిత, ఏయూ థియేటర్ ఆర్ట్స్ ఆచార్య సరస్వతీ విద్యార్థి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యామిని కృష్ణమూర్తి జీవిత విశేషాలను పేరాల బాలమురళీకృష్ణ వివరించారు. దేశంలోని ఏడుగురు రాష్ట్రపతులు, మదర్ థెరెసా, విదేశాల్లో ప్రముఖులు యామిని కృష్ణమూర్తిని సత్కరించిన నృత్యాంశాలను లఘు చిత్రంగా ప్రదర్శించారు. అనంతరం సన్మానగ్రహీత, నృత్య విద్యాభారతి యామిని కృష్ణమూర్తి మాట్లాడుతూ తన తండ్రి ఆశీర్వాదం, ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానన్నారు. అభిమానులకు కృతజ్ఞతగా ఆమె శిష్య బృందం ప్రదర్శించిన నృత్య రీతులకు ఆహూతులు పులకించిపోయారు.



నృత్య ప్రదర్శన ఇస్తున్న డాక్టర్ యామిని కృష్ణమూర్తి శిష్య బృందం



చెస్ పురుషుల విభాగం విజేతలు..

ముగిసిన ఎల్ఐసీ సౌత్‌జోన్ సెంట్రల్ జోనల్ క్యారమ్, చెస్ టోర్నీ

విజేతలకు బహుమతులు అందజేసిన సంస్థ ఆర్ఎం విద్యానాథ్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 12: ఎల్ఐసీ సౌత్ జోన్ సెంట్రల్ జోనల్ క్యారమ్, చెస్ పోటీలు ముగిశాయి. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి రీజనల్ మేనేజర్ (హెచ్ఆర్‌డీ) కె.విద్యానాథ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ పి.రమేశ్‌బాబు, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి డీవీఎస్‌వై శర్మ, మేనేజర్ పర్సనల్ ఎ.నాగేంద్ర కుమార్, కిశోర్‌కుమార్, జీఏ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు: చెస్ పురుషుల విభాగంలో పి.పద్మనాభన్ (కడప), ఎస్ఎం రవిప్రకాశ్ (మైసూరు), కె.భట్ నారాయణన్ ఆర్.శ్రీధర్ (నెల్లూరు), మహిళల విభాగంలో వి.రాధాకుమారి (రాజమండ్రి), బి.రేణుకా కుమారి (హైదరాబాద్), సీహెచ్ రాధికాదేవి (మచిలీపట్నం), సీహెచ్ రాజ్యలక్ష్మి (విశాఖ) గెలుపొందారు.

క్యారమ్స్ పురుషుల విభాగంలో కె.బాల గురవయ్య (బెంగళూరు), బి.వీరలింగ్ (హైదరాబాద్), కె.రఘునాథరావు (హైదరాబాద్), బి.అజయ్‌కుమార్ (హైదరాబాద్), మహిళల కేటగిరిలో ఎస్.అపూర్వ (హైదరాబాద్), పి.నిర్మల (హైదరాబాద్), అనలాదేవి (బెంగళూరు), వీకే కాగినెల్లి విజేతలుగా నిలిచారు.



క్యారమ్స్ మహిళా విభాగం విజేతలు

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

● కాలువల్లో పేరకుపోయిన చెత్త, మురుగు

జీవీఎంసీ 17వ వార్డుపరిధి పెదవాల్తేరు జంక్షన్ నుంచి బస్టాపు వరకు రోడ్డుకు ఓ వైపు ఉన్న కాలువలో చెత్త పేరుకుపోవడంతో మురుగు ఎక్కడిదక్కడ నిలిచిపోయింది. కాలువలో చెత్త, వ్యర్థాలు, ప్లాస్టిక్, పాలిథిన్ సంచులు వంటివి పేరుకుపోయాయి. వారం రోజులైనా జీవీఎంసీ సిబ్బంది వీటిని తొలగించక పోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. మురుగు నుంచి దుర్వాసన వెలువడుతున్నది. దోమలు విపరీతంగా వృద్ధిచెంది స్వైరవిహారం చేస్తున్నాయి. స్థానికులను రోగాల భయం వెంటాడుతోంది. జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ఎస్.లత, పెదవాల్తేరు

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

'హస్త కళ'తో మహిళా సాధికారత

లయన్స్ కమ్యూనిటీ సెంటర్‌లో ఆకట్టుకుంటున్న ప్రదర్శన...ఆదరిస్తున్నారంటున్న నిర్వాహకులు






ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల వస్తువులు

రామ్‌నగర్: మహిళలు ఆర్థిక స్వావలంబన ద్వారా సాధికారత సాధించాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన హస్తకళ ప్రదర్శన నగరవాసులను ఆకట్టుకుంటోంది. రామ్‌నగర్ లయన్స్ కమ్యూనిటీ సెంటర్‌లో లయన్స్ కో ఆర్డినేటర్ పి.మణి ఆధ్వర్యంలో ఇదే సెంటర్‌లో ప్రతి నెలా మూడు రోజులపాటు వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలకు శిక్షణ అందజేస్తున్నారు. శిక్షణలో పాల్గొనే మహిళలకు గృహోపకరణాలుగా ఉపయోగించే వివిధ వస్తువులు, మహిళలు వాడే వస్తువుల తయారీలో శిక్షణ అందజేస్తుంటారు. ఈ విధంగా శిక్షణ అందజేసే సమయంలో పలువురు మహిళలు రూపొందించిన వస్తువులతో లయన్స్ కమ్యూనిటీ సెంటర్‌లో ప్రదర్శన ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రారంభమైన ఈ ప్రదర్శనకు సందర్శకులు బాగానే వస్తున్నారు. ప్రదర్శనలో ఉంచిన వస్తువులను చూడడమేకాక నచ్చిన వాటిని కొనుగోలు చేస్తుండడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్లాస్ పెయింటింగ్స్, లిక్విడ్ ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, క్రిస్టల్ ఆర్ట్, ఫొటో ఫ్రేమ్స్, జూట్‌బ్యాగ్స్, జీన్ క్లాత్ బ్యాగ్స్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. కొందరు ప్రత్యేక వస్తువుల తయారీకి ఆర్డర్లు కూడా ఇస్తున్నారు. ఏడాదికోసారి ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేస్తుంటామని, దీనివల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం ఇనుమడించి తమ పనిలో మరింత నైపుణ్యం చూపించే అవకాశం ఉంటుందని నిర్వాహకురాలు మణి తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

శిక్షణార్థులు తయారీ వస్తువులే



ప్రతినెలా ఉచిత శిక్షణ పొందుతున్న మహిళలు తయారు చేసిన వస్తువులతోనే ప్రదర్శన ఏర్పాటు చేశాం. వీటిని ప్రజలు ఆదరించి కొనుగోలు చేస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

- పి.మణి, కో ఆర్డినేటర్

సందర్శకులు మెచ్చుకుంటున్నారు



మేము తయారు చేసిన వస్తువులను సందర్శకులు చూసి మెచ్చుకోవడం ఆనందంగా ఉంది. కొన్నింటిని కొనుగోలు చేస్తుండడంతో మాలో ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తోంది.

- శాంతి, శిక్షణ పొందిన మహిళ

పెయింటింగ్ ఆకర్షిస్తోంది



పలు వస్తువుల తయారీతోపాటు చీరలు, బ్లౌజ్‌ల పెయింటింగ్ నేర్చుకున్నాను. ఇవి మహిళలను ఆకర్షిస్తుండడం, కొనుగోలుకు ఆసక్తి చూపడం ఆనందంగా ఉంది. **- దివ్య, శిక్షణ పొందిన మహిళ**

నిశ్చితార్థపు ఉంగరాలు తయారీ



నిశ్చితార్థపు ఉంగరాలు, ట్రేలు, పసుపు, కుంకుమ ప్యాకెట్లతో ట్రేలు, కీ చైన్‌లు తయారు చేసి అమ్ముతున్నాను. సందర్శకుల నుంచి ఆదరణ బాగుండడంతో ఆనందంగా ఉంది.

- జయలక్ష్మి, శిక్షణ పొందిన మహిళ

ఫణీంద్ర వినయ్‌కు ఏయూ డాక్టరేట్



ఎంవీపీ కాలనీ: ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన నిర్వహించిన కొక్కిలిగడ్డ ఫణీంద్రవినయ్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య డి.వి.రామకోటిరెడ్డి, ఆచార్య పి.రాజేష్ కుమార్‌ల సంయుక్త పర్యవేక్షణలో 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైక్రోస్ట్రిప్ యాంటెనా యూజింగ్ డిఫెక్టెడ్ గ్రౌండ్ స్ట్రక్చర్స్ అండ్ ఎలక్ట్రోమాగ్నటిక్ బ్యాండ్ గ్యాప్ ఫర్ అల్ట్రా వైండ్ బాండ్ అప్లికేషన్' అనే అంశంపై వినయ్ చేసిన పరిశోధనలకు ఈ డాక్టరేట్ దక్కింది. ఫణీంద్రను పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

తెలుగు శోభాయాత్ర రేపు

విశాఖపట్నం: తెలుగుభాష పరిరక్షణకు కృషి చేస్తున్న పండితులు, భాషాభిమానులతో ఈ నెల 13న ఉదయం ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుంచి వుడా పార్కు వరకు ర్యాలీ నిర్వహించనున్నట్టు ఉపాధ్యాయ ఉద్యమనేత జి.సింహాద్రిఅప్పడు తెలిపారు. ప్రజా, ఉపాధ్యాయు, విద్యార్థి సంఘాలు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

సింహాచలం : వరాహలక్ష్మీ నృసింహస్వామికి శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ సేవ చేశారు. ఆర్జిత సేవల్లో భాగంగా వారానికి ఒకసారి ప్రతి శనివారం సాయంత్రం ఆలయ ఆస్థాన మండపంలో దీనిని నిర్వహిస్తారు. దీనిలో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సింహాసనంపై ఉంచారు. గోత్రనామాలతో సంకల్పం చెప్పి స్వామి వారికి షోడశోపచారాలతో పూజలు చేసి నృసింహ అష్టోత్తర శతనామావళితో అర్చనలు చేశారు. స్వామివారికి హారతలు అర్పించిన అనంతరం భక్తులు ఆస్థానమండపం స్తంభాలకు ఏర్పాటు చేసిన దీపపు కుందెలలో వేయి దీపాలను వెలిగించారు.

అంతరించిపోతున్న ఏనుగుల జాతిని సంరక్షించాలి



విద్యార్థులకు పలు అంశాలు వివరిస్తున్న జూ సిబ్బంది

ఆరిలోవ: జీవవైవిధ్యంలో ఏనుగుల పాత్ర కీలకమని, అటువంటి ఏనుగుల జాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాల క్యూరేటర్ విజయకుమార్ అన్నారు. మానవుల చర్యల వల్లే ఏనుగులకు నష్టం జరుగుతోందన్నారు. జూ, పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థలు, విశాఖ జూ లవర్స్ సంయుక్తంగా శనివారం జూలోని ఏనుగుల మోటువద్ద 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూరేటర్ మాట్లాడుతూ ఏనుగులు అటవీ ప్రాంతంలో చాలా దూరం ప్రయాణిస్తాయని చెప్పారు. రకాల పండ్లు, ఆకులు ఆహారంగా తీసుకుంటాయని చెప్పారు. ఏనుగుపేడలోని రకరకాల పండ్ల గింజలు, చెట్ల గింజలు ఏనుగు తిరిగే ప్రాంతాల్లో పడడం వల్ల పచ్చదనం పెంపుకు దోహదపడతాయని చెప్పారు. ఈ విధంగా ఏనుగులు పర్యావరణానికి మేలు చేస్తాయని, అటువంటి ఏనుగులను కాపాడుకోవాలని చెప్పారు. ఏనుగుజాతి సంరక్షణ అవసరాన్ని ప్రపంచ ప్రజలకు తెలియజెప్పే లక్ష్యంతోనే థాయ్‌లాండ్‌కు చెందిన 'ఎలిఫెంట్ రీ ఇంట్రడక్షన్' అనే సంస్థ ఏటా ఆగస్టు 12 తేదీని ఏనుగుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించిందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 65కి పైగా అంతర్జాతీయ వన్య ప్రాణి సంరక్షణ సంస్థలు, ఇత సంస్థలు ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నాయని తెలిపారు. ఏనుగు 70 ఏళ్లపాటు జీవిస్తుందని చెప్పారు. ఇంటర్నేషనల్ యూనియన్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచరల్ రిసోర్స్ (ఐయూసీఎస్) సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం ఆసియా, ఆఫ్రికా ఖండంలోని ఏనుగులు అంతరించిపోయే దశకు చేరుకున్నాయని, ఈ పరిస్థితుల్లో ఏనుగు జాతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం 40 వేల కంటే తక్కువ ఏనుగులు ఉన్నాయన్నారు. ఆసియాలోని ప్రతి మూడు ఏనుగుల్లో ఒకటి మానవుని ఆధీనంలో ఉందనిచెప్పారు. దీనివల్ల అవి ఒత్తిడికి గురవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూ వైద్యుడు శ్రీనివాస్, ఏసీ-2 రాజారావు, పర్యావరణ మార్గదర్శి వైశాఖి ప్రతినిధులు విష్ణుతేజ, రాజేశ్వరి, శిరీష, రాగసుధ, విశాఖ జూ లవర్స్ ప్రతినిధులు రవితేజ, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ఉల్లి, తగ్గిన ఆనప ధరలు

ఈ వారం మార్కెట్ సమీక్ష

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లోని ఈ వారం విక్రయించిన కూరగాయల్లో ఉల్లి ధర పెరిగింది. ఈ సరకు మహారాష్ట్ర నుంచి దిగుమతి అవుతోంది. ప్రస్తుతం తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో పండుతున్న ఈపంటకు ప్రస్తుతం సీజన్. అయితే ఈ ఏడాది ఈ పంటరైతుల చేతికందలేదు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు మహారాష్ట్ర సరకునే తరలిస్తున్నారు. కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు కొద్దిరోజులుగా అంతంత మాత్రంగానే ఉల్లి దిగుమతి అవుతోంది. ఈ శనివారం 50 టన్నుల ఉల్లిపాయలు దిగుమతి అయ్యాయి. వాస్తవానికి కనీసం 100 టన్నుల సరకు అవసరం. అందుకు భిన్నంగా సగానికి సగం సరకు మాత్రమే దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ ఏర్పడింది. పదికిలోల ఉల్లిపాయల ధర 280గా పలికింది. విజయనగరం జిల్లాకు చెందిన మానాపురం, రామభద్రపురంతో పాటు రాజమండ్రి, హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఆనపకాయపాదులు జోరందుకున్నాయి. గత కొద్దిరోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు ఆనపకాయలు విరివిగా పండడంతో రై తులు వీటిని ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. దీనిలో భాగంగా జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు శనివారం 50 కిలోలు పట్టే వంద బస్తాల ఆనపకాయలను రైతులు తరలించారు. ఇతర కూరగాయలు యథావిధిగా దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ లేక విక్రయ ధర తగ్గింది. శనివారం పదికిలోల ధర వంద రూపాయలు దాటలేదు.



ఇతర కూరగాయల ధరలిలా ఉన్నాయి...

25కిలోల టమాటా రూ.1,000, పదికిలోల కాలీఫ్లవర్ రూ.200, క్యాబేజీ రూ.100, వంకాయలు రూ.150, మరోరకం రూ.200, చేమ రూ.250, కంద రూ.300, క్యారెట్ రూ.300, బీట్‌రూట్ రూ.300, పచ్చిమిర్చి రూ.350, అల్లం రూ.450, దొండ రూ.350, బెండకాయలు రూ.200, బీన్స్ రూ.450, బరబాటీ రూ.360, బీర రూ.350, పొటల్స్ రూ.400, కాకర రూ.250, ఆగాకర రూ.350, దోసకాయలు రూ.150, మునగకాడలు రూ.400 ధర పలికింది.

ఆంధ్రజ్యోతి
విశాఖ దక్షిణం
4
విశాఖ సిటీ । ఆదివారం 13 ఆగస్టు 2017
వన్‌టౌన్ । జగదాంబ సెంటర్ । జ్ఞానాపురం । డాబాగార్డెన్స్
। అల్లిపురం । పూర్ణామార్కెట్ । మహారాణిపేట

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి
మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

పౌరాణిక నాటక ప్రదర్శనకు అధిక సమయం ఇవ్వాలి

కళాకారుల సంక్షేమ సంఘం వినతి

జగదాంబ సెంటర్: పౌరాణిక నాటకాల ప్రదర్శనకు అధిక సమయం ఇవ్వాలని ఉత్తరాంధ్ర రంగస్థల కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ సలహాదారు కురిటి సత్యనారాయణ పోలీసు అధికారులను కోరారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీ యోగానంద్ రాత్రి 10 గంటల తర్వాత స్టేజీ షోలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు అనుమతి ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేశారన్నారు. కాని పౌరాణిక నాటకాలకు ఇది చాలా ఇబ్బందికర విషయమన్నారు. పౌరాణిక నాటకాలు రాత్రి ఎనిమిదిన్నర గంటలకు మొదలు పెట్టి తెల్లవారు జాము వరకు ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. సంఘం ప్రతినిధి బాదంగీర్ సాయి మాట్లాడుతూ జాతరలు, పండగల సమయంలోనే నాటకాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారన్నారు. కళాకారులున్నా ఆదరణ లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ఇప్పుడు రాత్రి పది గంటల లోపు ప్రదర్శన పూర్తి చేయాలనే నిర్దిష్ట సమయం విధించడం సరికాదన్నారు. సీపీ పెద్ద మనసు చేసుకుని పౌరాణిక నాటక ప్రదర్శనలు రాత్రి అంతా ప్రదర్శించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు శ్రీరాములు, గోపాలరావు, దండు నాగేశ్వరరావు, వి.ఎం.ప్రసాద్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు


వృద్ధులకు చీరలు, దుప్పట్లు, పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధులకు చీరలు, దుప్పట్ల వితరణ

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అనాథ వృద్ధాశ్రమంలో నగరంలోని పిల్లా సతీష్‌కుమార్ ట్రస్టు వారు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థలోని వృద్ధులకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు ప్రతినిధి పిల్లా సత్తిరాజు మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో పదేళ్లగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావుతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు

కనక మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

వన్‌టౌన్: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. సుమారు 50మంది ఉభయదాతలు ఈ ప్రత్యేక పూజను జరిపించుకున్నారు. అలాగే ఆలయంలో లక్ష్మీ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అమ్మవారికి విశేష పంచామృతాభిషేక సేవ జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి ఏర్పాట్లు చేశారు.

భక్తిశ్రద్ధలతో దేవమాత తేరు ఊరేగింపు

జ్ఞానాపురం: దేవమాతమోక్షారోపణ ఉత్సవంలో భాగంగా శనివారం రాత్రి దేవమాత తేరును భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. భక్తులు దేవమాతను స్మరిస్తూ, భక్తి గీతాల ఆలపిస్తూ ముందుకు కదిలారు. అంతకుముందు చర్చిలో దివ్య పూజాబలులు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి గ్రామానికి చెందిన టి.వెంకటేశ్వరరావు దంపతులు రూ.లక్షా11వేలు విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని దాత కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం ఆలయ ఏఈవో ఆర్వీవీఎస్ ప్రసాద్‌కు నగదు రూపంలో అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అంతరాలయంలో స్వామివారి ఉచిత దర్శనం, వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదం అందజేశారు.


కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

రవీంద్ర భారతిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

డాబాగార్డెన్స్: అస్సాంగార్డెన్స్ రవీంద్ర భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ శ్రీశాంతి శ్రీకృష్ణుడి జన్మవిశేషాలు, కృష్ణావతారం విశిష్టత తెలియజేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారులు ఆలపించిన శ్రీకృష్ణుడి గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ంలో జోనల్ డీన్ వసంత, డివిజనల్ డీన్ రవిప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నుంచి మూడు రోజులు పాటు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులు పాటు విశేష పూజలు జరుగుతాయన్నారు. స్వామివారికి సహస్రనామార్చనలు, మహిళచే సాముహిక గీతా పారాయణ జరుగుతా యన్నారు. శ్రీకృషుడు, గోపికల వేషధారణలు, కోలాటం, ఉట్టికొట్టుట వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: అల్లిపురం బలిగిరి వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి నాగేశ్వరరావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బోటు ఆపరేటర్ల అధ్యక్షుడిగా అప్పారావు

పూర్ణామార్కెట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.సి. అప్పారావు ఎన్నికయ్యారు. ఫిషింగ్ హార్బర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం బోటు యజమానులతో శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడి పదవీ కాలం ముగియడంతో బోటు యజమానులందరూ ఇప్పటివరకు అధ్యక్షుడిగా కొనసాగిన అప్పారావును మరోమారు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అప్పారావు మాట్లాడుతూ తనను వరసగా 13వసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న బోటు యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. బోటు యజమానుల సంక్షేమానికి కృషిచేస్తానని చెప్పారు. మరోమారు అధ్యక్ష పదవిని చేపట్టిన అప్పారావును బోటు యజమానులు సన్మానించారు.


అప్పారావును సన్మానిస్తున్న దృశ్యం

53వ రోజుకు చేరుకున్న మద్యం దుకాణం తరలింపు ఉద్యమం

జ్ఞానాపురం: జనావాసాల నుంచి మద్యం దుకాణాలను తరలించాలని కోరుతూ జ్ఞానాపురం వాసులు చేపట్టిన ఉద్యమం శనివారం నాటికి 53వ రోజుకు చేరుకుంది. దుకాణం తరలించాలని మహిళా మండలి ప్రతినిధులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉద్యమం కొనసాగిస్తామని రెవరెండ్ ఫాదర్ రాయం జయకుమార్ తెలిపారు.

వేయి చేతుల గణపతి విగ్రహం పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

జగదాంబ సెంటర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకో ఫ్రెండ్లీ వేయి చేతుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు రాఖేష్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన వేయి చేతుల వినాయక విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాఖేష్ మాట్లాడుతూ దేవరాపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వవహిస్తున్నామన్నారు.పర్యావరణ సహిత మట్టి విగ్రహం రూపొందిస్తున్నామన్నారు. ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించడమే తమ ధ్యేయమన్నారు. ఏపీఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నియంత్రణలో ప్రతి ఒక్కర్ని భాగస్వామ్యం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. దీనిని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీ సాయంత్రం 7గంటల నుంచి 8గంట వరకు ప్రజలందరూ విద్యుత్ వాడకం నిలిపివేసి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకునే వారు 7095233883 నంబరులో సంప్రతించాలని కోరారు.

యథావిధిగా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు

అల్లిపురం: నగరంలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు 13నుంచి 15వ తేదీవరకు యథావిధిగా తెరిచి ఉంటాయని సంబంధిత వైద్యాధికారులు తెలిపారు. 13న ఆదివారంతో పాటు 14న కృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. అయినప్పటికీ నగరంలోని ఈ వైద్యకేంద్రాలకు ఈ సెలవులు వర్తించవని, రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

సీతమ్మధార	9440190878	మురళీనగర్	9885388552
అక్కయ్యపాలెం	9177967694	మద్దిపాలెం	9948416655
కంచరపాలెం	7386125891	సీతంపేట	9440190878
తాటిచెట్లపాలెం	9393114030	మాధవధార	9951558663

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● వంతెనపై దీపాలు వెలగడం లేదు

కంచరపాలెం వంతెనపై లైట్లు వారం రోజులుగా వెలగడం లేదు. లైట్లకు సంబంధించిన ఆన్ ఆఫ్ స్విచ్‌లో సాంకేతిక లోపాలు ఎదురయ్యాయని సిబ్బంది చెబుతున్నారు. లైట్లు వెలగకపోవడంతో రాత్రి అయ్యేసరికి బ్రిడ్జి అంతా చీకటిమయంగా ఉంటున్నది. దీని మీదుగా రాక పోకలు సాగించే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో మహిళలు వంతెన మీదుగా వెళ్లేందుకు భయపడుతున్నారు. బ్రిడ్జిమీద లైట్లు వెలగడం లేదని జీవీఎంసీ వీధి దీపాల నిర్వహణ విభాగం సిబ్బందికి ఫిర్యాదు చేస్తే వారు వచ్చి పరిశీలించి వచ్చారు. సమస్య మాత్రం పరిష్కరించలేదు. ఇప్పటికైనా స్పందించి వంతెనపై దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- మధు, కంచరపాలెం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413




తాటిచెట్లపాలెం : ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేలాడుతున్న వైర్లు, తలుపులు తెరచుకుని ఉన్న ఫ్యూజ్‌బాక్స్



మురళీనగర్ : తీగలు అల్లుకున్న ఫ్యూజ్‌బాక్స్

ప్రమాదకరంగా ఫ్యూజ్‌బాక్సులు

● రక్షణ ఏర్పాట్లు లేని ట్రాన్స్‌ఫార్మర్లు
● పొదులు అల్లుకున్నా పట్టించుకోని అధికారులు

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34వ వార్డులోని సోనియాగాంధీ నగర్, సంతోషిమాత కాలనీల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చేతికి అందే ఎత్తులో ఉండడంతో ప్రమాదకరంగా మారాయి. వీటి చుట్టూ కంచె కూడా లేకపోవడంతో ఎవరు ఎప్పుడు ప్రమాదానికి గురవుతారోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. వర్షాలు పడినపుడు ప్రమాద స్థితి అధికంగా ఉంటుందని వాపోతున్నారు. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లకు సమీపం నుంచే రహదారి ఉండడంతో పలువురు రాకపోకలు సాగిస్తుంటారు. కొన్నిసార్లు అకస్మాత్తుగా మంటలు చెలరేగుతుండడంతో తీవ్ర భయాందోళనలకు గురవుతుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చిమ్మచీకటిగా ఉంటుందని, ఆ సమయంలో ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న విషయం తెలియని వారెవరైనా అటుగా వెళితే ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు. కొన్నిసార్లు పశువులు అటుగా వెళ్లి విద్యుదాఘాతానికి గురై మరణిస్తుంటాయని చెబుతున్నారు. ఫ్యూజ్‌బాక్స్‌లు బాగా కింద భాగంలో ఉండడం, రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో పిల్లలు అటుగా వెళ్లి ప్రమాదానికి గురవుతారోననే భయం వెన్నాడుతుంటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ, జీవీఎంసీ అధికారులకు ఎన్నిసార్లు వినతులు సమర్పించినా ఫలితం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫ్యూజ్‌బాక్స్‌కు అల్లుకున్న పొదులు

మద్దిపాలెం : జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పార్వతీనగర్‌కు వెళ్లే రహదారిలోని గ్రీన్‌బెల్ట్‌లో ఏర్పాటు చేసిన ఫ్యూజ్‌బాక్స్‌కు పొదులు అల్లుకున్నాయి. వీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. పొదులు క్రమేపీ పెరుగుతుండడంతో ఫ్యూజ్‌బాక్స్‌కు ఏర్పాటు చేసిన రక్షణ తలుపులు తెరచుకుని ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అనేకసార్లు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



స్వీపర్ పనితీరును పరిశీలిస్తున్న జడ్సీ రమణమూర్తి

పారిశుధ్య పనిముట్ల పరిశీలన

మద్దిపాలెం : నగరంలో పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు జీవీఎంసీ కొనుగోలు చేసిన అధునాతన యంత్రాల పనితీరును శనివారం జోన్-4 కమిషనర్ రమణమూర్తి, సహాయ వైద్యాధికారి మురళీమోహన్‌రావు పరిశీలించారు. శనివారం బిర్లా జంక్షన్ నుంచి ఆర్ అండ్ బీ జంక్షన్ వరకు పారిశుధ్య సిబ్బంది యంత్రాలతో చేపడుతున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ ఆధునిక స్వీపింగ్ యంత్రాలతో పనిచేయడం వల్ల కార్మికులకు ప్రజలు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని, పని వేగవంతంగా పూర్తవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో 40వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ, మేస్త్రీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

విశాఖపట్నం : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి గ్రామానికి చెందిన టి.వెంకటేశ్వరరావు దంపతులు రూ.లక్షా11వేలు విరాళంగా సమర్పించారు.

విరాళం మొత్తాన్ని దాత కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం ఆలయ ఏఈవో ఆర్వీఎస్ ప్రసాద్‌కు నగదు రూపంలో అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అంతరాలయంలో స్వామి వారి ఉచిత దర్శనం, వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదం అందజేశారు.

కొట్లాటలో విద్యార్థి మృతి దురదృష్టకరం

సీతమ్మధార : మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాటలో పదో తరగతి విద్యార్థి సిద్దాది చిన్నా మృతి చెందడం దురదృష్టకరమని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. ఆ విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చిన్న తల్లిదండ్రులు రాము, సత్యవతి సీతమ్మధారలో గల కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. తన కుమారుడు చదువుకుంటూనే పనులకు వెళతూ తమ కుటుంబానికి ఎంతో చేయూతగా ఉండేవాడని, బాగా చదువుకునేవాడన్నారు. చిన్నా మృతి తర్వాత తమ కుటుంబ పరిస్థితి మానసికంగా, ఆర్థికంగా అస్తవ్యస్తంగా మారిందని, తమను ఎలాగైనా ఆదుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ ఉదంతాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యేకు గోడు వెళ్లబోసుకుంటున్న చిన్నా తల్లిదండ్రులు



భూమి పూజ చేస్తున్న సురేష్‌సోమయాజులు

రూ.10 లక్షలతో ప్రహరీ నిర్మాణం

మాధవధార : నగర పరిధి 39వ వార్డు మాధవధారలోని వుడా కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించనున్న ఈస్ట్ పార్కు ప్రహరీ పనులకు శనివారం బీజేపీ నేత సురేష్ సోమయాజులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ గుప్తా, బీజేపీ నేతలు రోణంకి విజయచంద్రుడు, వార్డు అధ్యక్షుడు సనపల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్.మోహనరావు, సీహెచ్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పాపాహోమ్‌కు బియ్యం, వంట పాత్రలు వితరణ



పాపాహోమ్‌కు విరాళం అందిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు

సీతమ్మధార : రాంకీ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం, రాంకీ ఫార్మశీ లిమిటెడ్ చైర్మన్ అళ్ల అయోధ్యరామిరెడ్డి జన్మదినం సందర్భంగా సీతమ్మధారలో గల పాపాహోమ్‌కు 300 కిలోల బియ్యం, పిల్లలకు సైకిల్, మిక్సీ, వంట పాత్రలు, నోట్ బుక్స్‌లను శుక్రవారం వితరణ చేశారు. వీటిని పాపాహోమ్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి జీవీ లక్ష్మికి రాంకీ ఫార్మశీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీపీ లాల్‌కృష్ణ అందచేశారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్డీవో ఎర్రయ్య, రాధాకృష్ణ సాయి, రాజేంద్రప్రసాద్, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధి ఎం.శ్రీకాంత్, పి.కె. లింగేశ్వరరావు, శారద, రాధ తదితరులు పాల్గొన్నారు.

● అలరించిన చిన్నికృష్ణులు..



స్థానిక ఆనంద విద్యాలయం జూబ్లీ ఇంగ్లీషు మీడియం స్కూలులో శనివారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నికృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు

- మురళీనగర్

● రహదారి గతుకులమయం



జీవీఎంసీ 72వ వార్డు పరిధి ప్రహ్లాద పురం సమీప భరత్‌నగర్ వీధిరోడ్లు గోతుల మయంగా తయారయ్యాయి కాలనీ ఏర్పాటు దశలో వేసిన అప్రోచ్ రోడ్లు పూర్తిగా పాడయ్యాయి. రోడ్లు గోతులు పడి రాళ్లు తేలాయి. ఈ రోడ్ల నుంచి రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఏమాత్రం వర్షం పడినా రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. ఈ అప్రోచ్ రోడ్లను పక్కా రోడ్లుగా అభివృద్ధి చేయాలని జీవీఎంసీ అధికారులకు అనేక మార్లు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- స్థానికులు, భరత్‌నగర్


విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో లైబ్రేరియన్స్ డే



గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది

నరవ : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం లైబ్రేరియన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా లైబ్రేరియన్స్ డే నిర్వహిస్తారు. వేడుకల్లో భాగంగా కళాశాల కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ప్రసన్నకుమార్‌లు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ కె.రామకృష్ణ, లైబ్రేరీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మల నరికివేత



చెట్టు కొమ్మలను తొలగిస్తున్న దృశ్యం

వేపగుంట : వేపగుంట, నాయుడుతోట, ప్రహ్లాదపురం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను శనివారం నరికివేశారు. వేపగుంట నాయుడతోట పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసి పని పూర్తి చేశారు.

పెద స్వయంభూవరంలో వరి నాట్లు



వరి ఆకును తీస్తున్న రైతులు



వరి నాట్లు వేసిన దృశ్యం

పరవాడ: మండలంలోని కలపాక పంచాయతీ పరిధి పెదస్వయంభూవరం రైతులు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి నాట్లు వేయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 20 శాతం వరి నాట్లు వేసినట్లు రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో మండలంలో అడపాదడపా మాత్రమే వరి నాట్లు పడ్డాయి. మండల వ్యాప్తంగా పెద స్వయంభూవరంలోనే వరి నాట్లును వేస్తున్నారు. ఇక్కడ పొలాలకు అతి సమీపంలో రెండు సాగునీటి చెరువులు ఉండటం రైతులకు బాగా కలిసోస్తోంది. రైతులంతా మోటార్‌లను వినియోగించుకొని చెరువుల్లో నీరును పొలాలకు మళ్లించుకుంటున్నారు. ఓ పక్క రైతులు వరి ఆకును తీసి కట్టలు కడుతుండగా మరో పక్క నాట్లు వేస్తున్నారు. మరో పది రోజుల్లో ఇక్కడ పూర్తిస్థాయిలో వరి నాట్లు పడతాయని పెదస్వయంభూవరం రైతులు తెలిపారు.

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ముమ్మర దర్యాప్తు



రికార్డులు పరిశీలిస్తున్న ప్రమీలాగాంధీ

సబ్బవరం,రూరల్ : సబ్బవరం మండల పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ల్యాండ్ ప్రొటెక్షన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీలాగాంధీ శనివారం సబ్బవరం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి రికార్డులు పరిశీలించారు. కొద్ది రోజులుగా భూ కబ్జాలపై పత్రికల్లో వస్తున్న కథనాలు, సిట్‌కు అందిన ఫిర్యాదుల మేరకు ఆమె చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ పైల రామారావు నుంచి వివరాలు సేకరించి క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లారు. సబ్బవరం సర్వే నెంబరు 255లో 9.74 సెంట్ల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అక్కడ జరిగిన ఆక్రమణలుపై ఆరా తీశారు. ఇదే గ్రామం సర్వే నెంబర్లు 264, 260, 271, 286, 334/1, 449/9లలో ఉన్న ప్రభుత్వ భూములను ఆమె పరిశీలించారు. ఆయా భూములకు సంబంధించి సర్వే చేసి వారం రోజుల్లోగా ఓ నివేదిక ఇవ్వాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆక్రమణల్లో ఉన్నా నిర్మాణాలను కూల్చివేస్తామని, ఖాళీగా ఉన్న భూములు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆక్రమణదారులుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఆర్ఐ వేణుగోపాలరాజు, సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్ఏ ముదపాక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులను సంస్థలో విలీనం చేయాలి'



మాట్లాడుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

వేపగుంట : ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు ఉద్యోగులు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నాయుడుతోటలోని కృష్ణాద్రి కల్యాణమండపంలో శనివారం విశాఖపట్నం జిల్లా, నగర సర్వసభ్య సమావేశం జరిగింది. తెలంగాణ తరహాలో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులను సంస్థలో విలీనం చేయాలని, నేరుగా జీతాలు చెల్లించే విధానాన్ని ప్రవేశపెట్టాలని సభ్యులంతా తీర్మానం చేశారు. దాదాపు 300 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శాశ్వత ఉద్యోగుల సంఘాల నాయకులు వీరికి మద్దతు ప్రకటించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సముచిత న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 1104యూనియన్ నుంచి ఎంవీ రమణ, సుందర్ బహుదూర్, అప్పారావు, 327 యూనియన్ నుంచి బాలసుబ్రహ్మణ్యం, కేటీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వేయి చేతుల గణపతి విగ్రహం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

జగదాంబ సెంటర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకో ఫ్రెండ్లీ వేయి చేతుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు రాఖేష్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన వేయి చేతుల వినాయక విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాఖేష్ మాట్లాడుతూ దేవరాపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏపీఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ సాయంత్రం 7గంటల నుంచి 8గంట వరకు ప్రజలందరూ విద్యుత్ వాడకం నిలిపి వేసి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకునే వారు 7095233883 నంబరులో సంప్రతించాలని కోరారు.

నష్టపరిహారం పంపిణీ



చెక్కు అందిస్తున్న పైలా సన్యాసిరాజు

పరవాడ: ఫార్మాసిటీలోని సినర్జీన్ ఫార్మా కంపెనీలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు దిగమర్తి గోపి కుటుంబానికి యాజమాన్యం రూ.5 లక్షలు నష్టపరిహారం సమకూర్చింది. మృతుని భార్య దేవికి జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు శనివారం కంపెనీలో ఇచ్చిన రూ.5లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ కేంద్ర సలహా మండలి సభ్యుడు పైలా సన్యాసిరాజు, మాజీ సర్పంచ్ పైలా రామారావు, కంపెనీ ప్రతినిధులు భాస్కర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మహిళకు గాయాలు

వేపగుంట : వేపగుంట దరి సేనాతివాని పాలెం వద్ద బీఆర్‌టీఎస్ రహదారి దాటుతుండగా ఓ మహిళను ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా నివాసముంటున్న లక్ష్మి శనివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో రోడ్డు దాటుతుంది. అదే సమయంలో నగరం నుంచి అరకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆమెను ఢీకొంది. అటుగా వెళుతున్న లయోలా వృద్ధ ఆశ్రమ నిర్వాహకుడు దొడ్డి ప్రకాశరావు ప్రమాదాన్ని గమనించి గాయపడిన లక్ష్మిని, బస్సు డ్రైవర్ సాయంతో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు.

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలని వినతి

వేపగుంట : శిష్ట కరణాలను ఓబీసీలో చేర్చాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోదీకి వినతి పత్రం అందజేసిన జాతీయ ఓబీసీ సాధన సమితి కన్వీనర్ నౌపాడ సత్యనారాయణను విశాఖ జిల్లా శిష్టకరణ ఓబీసీ సాధన సమితి అధ్యక్షుడు బీఆర్ఎం పాత్రో అభినందించారు. జాతీయ ఓబీసీ సాధనలో ఇదే తరహాలో కృషి జరిగితే శిష్టకరణాలను ఓబీసీలో చేర్చుతారని వారు అభిప్రాయపడ్డారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న శిష్టకరణాలను ఓబీసీలో చేర్చి ఉన్నతి సహకరించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. జాతీయ ఓబీసీ సాధన సమితి చేసే ప్రతి పనికి తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : లై -10.45; 5.45,

స్క్రీన్ 1 : జయజానకీ నాయకా : 1.45; 8.45

స్క్రీన్ 2 : ఫిదా

- 10.45; 5.45, 1.45; 8.45

పెరిగిన ఉల్లి, తగ్గిన ఆనప ధరలు

విశాఖపట్నం: కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లోని ఈ వారం విక్రయించిన కూరగాయల్లో ఉల్లి ధర పెరిగింది. ఈ సరకు మహారాష్ట్ర నుంచి దిగుమతి అవుతోంది. ప్రస్తుతం తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో పండుతున్న ఈపంటకు ప్రస్తుతం సీజన్. అయితే ఈ ఏడాది ఈ పంటరైతుల చేతికందలేదు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు మహారాష్ట్ర సరకునే తరలిస్తున్నారు. కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు కొద్దిరోజులుగా అంతంత మాత్రంగానే ఉల్లి దిగుమతి అవుతోంది. ఈ శనివారం 50 టన్నుల ఉల్లిపాయలు దిగుమతి అయ్యాయి. వాస్తవానికి కనీసం 100 టన్నుల సరకు అవసరం. అందుకు భిన్నంగా సగానికి సగం సరకు మాత్రమే దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ ఏర్పడింది. పదికిలోల ఉల్లిపాయల ధర 280గా పలికింది. విజయనగరం జిల్లాకు చెందిన మానాపురం, రామభద్రపురంతో పాటు రాజమండ్రి, హనుమాన్ జంక్షన్ తదితర

ఈ వారం మార్కెట్ సమీక్ష

ప్రాంతాల్లో ఆనపకాయపాదులు జోరందుకున్నాయి. గత కొద్దిరోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు ఆనపకాయలు విరివిగా పండడంతో రై తులు వీటిని ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. దీనిలో భాగంగా జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు శనివారం 50 కిలోలు పట్టే వంద బస్తాల ఆనపకాయలను రైతులు తరలించారు. ఇతర కూరగాయలు యథావిధిగా దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ లేక విక్రయ ధర తగ్గింది. శనివారం పదికిలోల ధర వంద రూపాయలు దాటలేదు.

ఇతర కూరగాయల ధరలిలా ఉన్నాయి...

25కిలోల టమాటా రూ.1,000, పదికిలోల కాలీఫ్లవర్ రూ.200, క్యాబేజీ రూ.100, వంకాయలు రూ.150, మరోరకం రూ.200, చేమ రూ.250, కంద రూ.300, క్యారెట్ రూ.300, బీట్‌రూట్ రూ.300,



పచ్చిమిర్చి రూ.350, అల్లం రూ.450, దొండ రూ.350, బెండకాయలు రూ.200, బీన్స్ రూ.450, బరబాటీ రూ.360, బీర రూ.350, పొటల్స్ రూ.400, కాకర రూ.250, ఆగాకర రూ.350, దోసకాయలు రూ.150, మునగకాడలు రూ.400 ధర పలికింది.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



నగదు అందజేస్తున్న కొరిబిల్లి రాము

మల్కాపురం: గ్రేటర్ విశాఖ 48వ వార్డు ప్రకాశ్‌కాలనీ, జనతాకాలనీలలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు వ్యక్తులకు సంబంధించి చంద్రన బీమా ద్వారా అందిన పరిహారాన్ని వార్డు టీడీపీ అధ్యక్షుడు కొరిబిల్లి రాము శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్' గృహం ప్రారంభం



ఎన్టీఆర్ పథకంలో నిర్మించిన గృహాన్ని ప్రారంభించిన నాయకులు

శ్రీహరిపురం: గ్రేటర్ విశాఖ 47వ వార్డులో ఎన్టీఆర్ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇంటిని వార్డు టీడీపీ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి రేవల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహపథకంను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకరరావు, దేవర ఈశ్వరరావు, నక్కా లక్ష్మణరావు, మహేష్, కుమారి, మంజూ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థిక సాయం



సాయం అందజేస్తున్న కిరణ్

గోపాలపట్నం : సేవా కార్యక్రమాల్లో అందరూ ముందంజలో ఉండాలని వైసీపీ 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ పిలుపునిచ్చారు. వెంకటాపురం గ్రామానికి చెందిన సీరం పైడిరాజు కుమార్తె వివాహానికి దొడ్డి కిరణ్ రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపునకు చకచకా పనులు



యంత్రం సహాయంతో పని చేస్తున్న సిబ్బంది



పూర్తి అయిన నిర్మాణం

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం స్మార్ట్ సిటీ దిశగా దూసుకెళుతుంది. రహదారుల సుందరీకరణకు పనులు నిర్వహిస్తున్నారు. జింక్ గేటు నుంచి సింధియా వరకు ఉన్న రహదారి మధ్యలో మొక్కలు పెంచనున్నారు. మొక్కల పెంపకం కోసం రోడ్డు మధ్యలో ఓ గోడను నిర్మిస్తున్నారు. ఆధునిక యంత్రం సాయంతో క్షణాల్లో ఈ పని పూర్తి చేస్తున్నారు. సిమెంట్, పిక్క, ఇసుకను వేసి యంత్రాన్ని ఆన్ చేయగానే అది గోడను నిర్మించేస్తోంది. ఈ యంత్రం సాయంతో ఇప్పటికే జింక్ గేటు నుంచి శ్రీహరిపురం వరకు పని పూర్తి చేశారు. ఈ పనులు పూర్తయితే వాటికి రంగులు వేసి గోడల మధ్యలో మొక్కలు పెంచుతారు.

పంద్రాగస్టు సందడి



వ్యాపారులు విక్రయిస్తున్న బ్యాడ్జిలు

గోపాలపట్నం : గోపాలపట్నం, పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ సందడి మొదలయ్యింది. ఇప్పటికే పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తరగతి గదులను ముస్తాబు చేస్తున్నారు. అలకంరణ సామగ్రి విక్రయించే దుకాణాలు రద్దీగా ఉంటున్నాయి. వివిధ ఆకారాల్లో త్రివర్ణ పతాకంతో రూపొందించిన బ్యాడ్జిలు ఆకర్షణ మారాయి.


వేయి చేతుల గణపతి విగ్రహం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

జగదాంబ సెంటర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకో ఫ్రెండ్లీ వేయి చేతుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు రాఖేష్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన వేయి చేతుల వినాయక విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాఖేష్ మాట్లాడుతూ దేవరాపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వవహిస్తున్నామన్నారు.పర్యావరణ సహిత మట్టి విగ్రహం రూపొందిస్తున్నామన్నారు. ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కల్పించడమే తమ ధ్యేయమన్నారు. ఏపీఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నియంత్రణలో ప్రతి ఒక్కర్ని భాగస్వామ్యం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. దీనిని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీ సాయంత్రం 7గంటల నుంచి 8గంట వరకు ప్రజలందరూ విద్యుత్ వాడకం నిలిపి వేసి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకునే వారు 7095233883 నంబరులో సంప్రతించాలని కోరారు.

వ్యర్థాలు తొలగించరూ



వ్యర్థాల వల్ల మూసుకుపోయిన కాలువ

మల్కాపురం: మల్కాపురం ప్రాంతంలోని కాలువలపై ఉన్న ఆక్రమణలను జీవీఎంసీ సిబ్బంది నాలుగు రోజులుగా తొలగిస్తున్నారు. అయితే ఆక్రమణలు తొలగించే క్రమంలో కాలువల్లో పడిన వ్యర్థాలను తొలగించడం లేదు. దీంతో పలు చోట్ల కాలువలు జామయ్యాయి. మురుగునీరు దారి లేక రహదారిపైకి వచ్చేస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువల్లో పడిన వ్యర్థాలను తక్షణమే తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఆ గోడలు కూల్చివేయండి..

శ్రీహరిపురం: రహదారి పొడవనా మొక్కల పెంపకం కోసం శ్రీహరిపురం ప్రాంతంలో నిర్మిస్తున్న గోడ రాకపోకలకు ఆటంకంగా మారిందని పలువురు మహిళలు శనివారం ఆందోళన చేశారు. ఈ ప్రాంత ప్రజలు ఇన్నాళ్లు సులువుగా రోడ్డు దాటే వాళ్లమని ఇప్పుడు ఆ వీలు లేకుండా పోయిందని మహిళలు వాపోయారు. వెంటనే గోడ నిర్మాణాన్ని ఆపాలని, లేదంటే కూల్చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

నేడు తెలుగు శోభాయాత్ర

మురళీనగర్ : తెలుగుభాష పరిరక్షణకు కృషి చేస్తున్న పండితులు, భాషాభిమానులతో ఈ నెల 13న ఉదయం ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుంచి వుడా పార్కు వరకు ర్యాలీ నిర్వహించనున్నట్టు ఉపాధ్యాయ ఉద్యమనేత జి.సింహాద్రిఅప్పడు తెలిపారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

గోతులు పడిన బీసీ రోడ్డు

గాజువాక జంక్షన్ నుంచి కాకతీయ జంక్షన్ వరకు ఉన్న బీసీ రోడ్డు గోతుల మయంగా మారింది. రోడ్డు మధ్యలో పెద్ద గోతులు పడ్డాయి. రాళ్లుతేలి ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా అంచులు కొట్టుకుపోయాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు ఈ పరిస్థితిలో ఉండటం వల్ల రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గోతుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ద్విచక్ర వాహనచోదకులు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. రోడ్డుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలని జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగానికి రెండుసార్లు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

పిట్టా రెడ్డి, సిద్ధేశ్వరం

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 7013642413

ప్రాణాంతక వ్యాధుల నివారణకు టీకాలు

పర్యవేక్షణకు 30 బృందాలు
ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో క్యాంపులు

గాజువాక టౌన్: తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షించడంతోపాటు భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటివరకు 6000మందికి పైగా పిల్లలకు టీకాలు వేశారు. తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్ల వయసు పిల్లలందరికీ టీకాలు వేసేలా వైద్య శాఖ పక్కాగా చర్యలు చేపట్టింది. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో 30కిపైగా బృందాల పర్యవేక్షణలో టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతోంది. గాజువాక, నడుపూరు, అక్కిరెడ్డిపాలెం, కణితి జిల్లా పరిషత్ ఉన్నత


టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

పాఠశాలల్లో 1000 నుంచి 1500పైగా విద్యార్థులుండడంతో ఈ పాఠశాలలో ఎక్కువ మంది బృందాలతో టీకాలు వేయిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రతినిధులు తెలిపారు.

బాధ్యతగా టీకాలు వేయించాలి

అరుణకుమారి, వైద్యాధికారి, గాజువాక పీహెచ్‌సీ



తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యగా ప్రభుత్వం టీకాలు అందుబాటులోకి తెచ్చింది. ఖరీదైన ఈ టీకాలు ప్రభత్వం ఉచితంగా పిల్లలకు అందిస్తోంది. పిల్లలకు తల్లిదండ్రులు విధిగా ఈ టీకాలు వేయించాలి.

ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు


గోపిక, చిన్ని కృష్ణుల వేషధారణలో చిన్నారులు

కూర్మన్నపాలెం: గ్రీన్ సిటీ స్కూల్, కె.కె.ఆర్ గౌతమ్, రవీంద్ర భారతి స్కూల్‌లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు రమ్యంగా జరిగాయి. చిన్నారులు ఉట్టికొట్టడం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్లు బండి సురేష్ కుమార్, వీవీ కృష్ణారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● **గాజువాకటౌన్:** చలపతి పబ్లిక్ స్కూల్‌లో శ్రీ కృష్ణజన్మష్టమి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు కృష్ణుని వేషదారణలో పాఠశాలకు వచ్చి సందడి చేశారు.

● **పెదగంట్యాడ:** స్థానిక చలపతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలో అలరించారు. ఉట్టి కొడుతూ సందడి చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. కాగా.. పరిసర ప్రాంతాల్లో బాలకృష్ణుడి విగ్రహాలను తయారుచేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు.

పెరిగిన ఉల్లి, తగ్గిన ఆనపకాయల ధరలు

విశాఖపట్నం: కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లోని ఈ వారం విక్రయించిన కూరగాయల్లో ఉల్లి ధర పెరిగింది. ఈ సరకు మహారాష్ట్ర నుంచి దిగుమతి అవుతోంది. ప్రస్తుతం తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో పండుతున్న ఈపంటకు ప్రస్తుతం సీజన్. అయితే ఈ ఏడాది ఈ పంటరైతుల చేతికందలేదు. ఈ శనివారం 50 టన్నుల ఉల్లిపాయలు దిగుమతి అయ్యాయి. వాస్తవానికి కనీసం 100 టన్నుల సరకు అవసరం. అందుకు భిన్నంగా సగానికి సగం సరకు మాత్రమే దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ ఏర్పడింది. పదికిలోల ఉల్లిపాయల ధర 280గా పలికింది. గత కొద్దిరోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు ఆనపకాయలు విరివిగా పండడంతో రై తులు వీటిని ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. దీనిలో భాగంగా జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు శనివారం 50 కిలోలు పట్టే వంద బస్తాల ఆనపకాయలను రైతులు తరలించారు. ఇతర కూరగాయలు దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ లేక విక్రయ ధర తగ్గింది. శనివారం పదికిలోల ధర వంద రూపాయలు దాటలేదు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించను

ఉక్కుఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు బి.జగ్జీవన్‌రామ్


మాట్లాడుతున్న జగ్జీవన్‌రామ్

ఉక్కుటౌన్‌షిప్: నిరంతరం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న తనపై అసత్య ఆరోపణలు చేయడం యునైటెడ్ ప్యానల్‌కు తగదని స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జగ్జీవన్‌రామ్ అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఎన్నికలు నిర్వహించాలని గత ఏడాది డిసెంబర్ 2నే లేఖ ఇచ్చానని, అయితే ఎన్నికల ఆలస్యానికి బాధ్యుడని చేసి మాట్లాడడం తగదన్నారు. పదవిలో ఉన్న లేకపోయిన ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్నాన్నారు.

'అదనపు పన్ను వేయొద్దు'

అగనంపూడి: అద్దెకు ఇచ్చిన ఇళ్లకు అదనంగా పన్ను వేసే విధానాన్ని జీవీఎంసీ రద్దు చేయాలని స్థానిక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం కొండయ్యవలసలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉక్కు పునరావాస కాలనీల్లో నిర్వాసితులకు ఇచ్చిన 107 గజాల పట్టాల్లో అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నారని అన్నారు. వాటికి ఇంటి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ కొన్ని ఇళ్లల్లో అద్దెకు నివాసముంటున్నా వారి పేరుతో మరో సారి పన్ను వేసేందుకు జీవీఎంసీ సిబ్బంది గ్రామాల్లో వివరాలు సేకరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బలిరెడ్డి సత్యనారాయణ, కొలిపాక అప్పారావు, విందుల వరహాలు, తోకాడ రాము, తాతారావు, బైలపూడి అప్పారావు, విందుల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లైబ్రేరియన్ డే

గాజువాకటౌన్: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం గ్రంథపాలకుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఆర్.రంగానాథణ్ గ్రంథాలయ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. దేశంలో గ్రంథాలయాలను ప్రవేశపెట్టిన ఘనత రంగనాథన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పదవీకాంక్షతో ఫలితాలను అడ్డుకోవద్దు'

ఉక్కుటౌన్‌షిప్: పదవీ కాంక్షతో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెలేర్‌అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు విడుదల కాకుండా కుట్ర చేశారని యూనైటెడ్ ప్యానల్ ఐక్యవేదిక ప్రతినిధులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ సీడబ్ల్యూసీ-1లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఈ ఏడాది మే 20న ఎన్నికలు జరిగినప్పటికీ ఫలితాలు విడుదలలో అడ్డంకులు రావడంతో పలు సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు. గతంలో ఉన్న అసోసియేషన్ కాలపరిమితి ముగిసినప్పటికీ పాలకవర్గంలో కీలక పదవులు అనుభవిస్తున్న వారు పదవీ కాంక్షతో ఫలితాలు విడుదల కాకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల్లో ఐక్యత లోపించడం వల్ల ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరగద


మాట్లాడుతున్న ఐక్యవేదిక ప్రతినిధులు

లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.బోసుబాబు, లాలు, ములకలపల్లి సింహాచలం మాటూరి శ్రీనివాసరావు, వైటి.దాసు, మార్టుపూడి పరదేశి, సంపూర్ణం, పెద్దిరాజు, సంపూర్ణం, రమేష్, హనుమ, టిర్కి, అప్పలరాజు, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు ఖాయం

శ్రీనగర్: క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, కృషితో ఉజ్వలు భవిష్యత్తు ఉంటుందని గాజువాక సీఐ ఇమ్మానియేల్‌రాజు అన్నారు. శ్రీనగర్‌లోని టిఎస్ఆర్‌టిబికె కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాగింగ్, మత్తుమందులు, రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు, ర్యాగింగ్ దూరంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టే బాధ్యత విద్యార్థులదేనని అన్నారు. అతివేగం ప్రమాదకరం అని, రహదారి భద్రత నియమాలని పాటించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధనరావు, బి.సింహాద్రినాయుడు, ప్రసాదరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకీ నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్క్రీన్3:** లై

ఆంధ్రజ్యోతి
విశాఖ తూర్పు
5
విశాఖ సిటీ। ఆదివారం 13 ఆగస్టు 2017
ఎంవీపీ కాలనీ । ఆరిలోవ । ఏయూ క్యాంపస్। ఆశీల్‌మెట్ట। బీచ్‌రోడ్
మద్దిలపాలెం । పెదవాల్తేరు । చినవాల్తేరు । విశాలాక్షినగర్ । వెంకోజీపాలెం। రామ్‌నగర్। సిరిపురం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599

అంతర్జాతీయ యువజన దినోత్సవ ర్యాలీ



విద్యార్థులతోపాటు ర్యాలీలో పాల్గొన్న వీసీ నాగేశ్వరరావు

ఎంవీపీ కాలనీ: అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఉపకులపతి జి.నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత దేశభవితవ్యాన్ని నిర్దేశించే విధంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు బానిస కాకూడదని, డ్రగ్స్, తీవ్ర వాదం, ఉగ్రవాదంవైపు మరలకుండా ఉండాలన్నారు. యువత మంచి లక్ష్యాలను అందుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.ఎ.డి.పాల్, డాక్టర్ సిరి, ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, ఎస్.హరనాథ్, సిహెచ్.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో నేడు అపోలో వాక్‌థాన్

అవయవ దానంపై అవగాహన కార్యక్రమం

ఆరిలోవ: ప్రపంచ అవయవతాన దినోత్సవం సందర్భంగా బీచ్‌రోడ్డులో ఆదివారం ఉదయం వాక్‌థాన్ (నడక కార్యక్రమం) నిర్వహిస్తున్నట్లు ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలో ఆసుపత్రి సీఈఓ డాక్టర్ సందీప్ చత్రత్ తెలిపారు. అవయవదానం, దానివల్ల ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఉదయం ఆరు గంటలకు మూడు కిలోమీటర్ల దూరం మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన్‌దాన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రవిరాజ్ పాల్గొంటారని చెప్పారు. భారత్‌లో అవయవాలు దెబ్బతిని ఏటా మూడు లక్షల మంది చనిపోతున్నారని, అదే సమయంలో అవయవాలు దానం చేసే వారి సంఖ్య ఒక శాతాన్ని మించి ఉండడం లేదన్నారు. మనిషి చనిపోయాక అవయవాలు వృథాగా కాలిబూడిదయ్యే కంటే రోగులకు అమర్చినట్లయితే వారికి ప్రాణదానం చేసినట్లవుతుందని చెప్పారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి సమాచారం బంధువులు ఇవ్వగలిగితే ఒకరి వల్ల ఎనిమిది మంది ప్రాణాలు కాపాడిన వారవుతారని తెలిపారు. అవయవ మార్పిడిలో అపార అనుభవాన్ని సొంతం చేసుకున్న అపోలో వైద్యశాలలు అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు 50మందితోపాటు మూడువేల మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

'రవీంద్ర భారతి'లో శ్రీకృష్ణ జన్మాష్టమి



బాలకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

పెదవాల్తేరు: లాసన్స్‌బే కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని బాలలు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో సందడి చేశారు. పలువురు విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని జననం, గొప్పతనం, హిందూ సంస్కృతీ సంప్రదాయాలను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తలిదండ్రులు, సిబ్బంది, డీన్ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ వివిఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం స్థలం...ప్రైవేటు వ్యక్తుల నిర్మాణం

ప్రభుత్వ జాగాపై ఇరువర్గాల మధ్య వివాదం.... అధికారుల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగిన సమస్య

ఆరిలోవ: రవీంద్రనగర్ సమీపంలోని బీఎన్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వం స్థలంపై వివాదం నెలకొంది. ఈ స్థలంలో సామాజిక భవన నిర్మాణం కోసం ఇటీవల ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. అయితే ఈ స్థలంలో తమకు ఎప్పుడో కేటాయించిందని, ఆర్థిక సమస్యల కారణంగా ఇన్నాళ్లు ఇంటి నిర్మాణం జరపలేదని చెబుతూ ఆ ప్రాంతానికి చెందిన వరదరాజు, చిట్టిలక్ష్మిలు శనివారం పునాదులకు తవ్వకాలు ప్రారంభించారు. దీన్ని చూసిన మరో వర్గం జోనల్ కమిషనర్ సత్యవేణికి ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు ఘటనాస్థలికి వచ్చిన బిల్డింగ్ శ్రీలక్ష్మిని, చైన్‌మన్‌లు పనులు ఆపాలని వరదరాజును కోరారు. ఇక్కడ సామాజిక భవనాన్ని నిర్మించాల్సి ఉందని తెలిపారు. దీనిపై వరదరాజు, చిట్టిలక్ష్మిలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమకు కేటాయించిన స్థలంలో ఎలా సామాజిక భవనాన్ని నిర్మిస్తారని, నిర్మిస్తే తాము వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. తాము పునాదులు నిర్మిస్తామని స్పష్టం చేశారు.



వివాదానికి కారణమైన స్థలం ఇదే

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 81వ వార్షికోత్సవం

ఎంవీపీ కాలనీ: అఖిల భారత విద్యార్థి సమాఖ్య 81వ వార్షికోత్సవం శనివారం ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏయూ ఆచార్యులు దేవర వేణు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణతో నడుచుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.లోవరాజు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సమస్యలపట్ల అనేక ఉద్యమాలు చేసిందన్నారు. అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి మహాత్ములను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులలో చైతన్యం నింపుతోందన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆచార్య దేవర వేణు

కొట్లాటపై పరస్పరం ఫిర్యాదులు

ఆరిలోవ: తోటగరువు సమీపంలోని గాంధీనగర్‌లో ఇరువర్గాల మధ్య శుక్రవారం సాయంత్రం జరిగిన ఘర్షణపై పరస్పర పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారని ఆరిలోవ పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న వాసుపల్లి గణేష్ అనే యువకుడిని (22) రావాడకుమార్, గణేష్, పవన్, వారి తండ్రి సోంబాబులు దాచేశారు. దీంతో వాసుపల్లి గణేష్ తల్లి లీలావతి ఆరిలోవ పోలీసులకు దీనిపై శనివారం ఫిర్యాదు చేశారు. దీంతో రెండో వర్గానికి చెందిన వారు కూడా తమపై గణేష్ దాడి చేశాడని ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మోటారు సైక్లిస్ట్‌కు గాయాలు



ఆరిలోవ: మోటారు సైకిల్‌ను కారు ఢీకొట్టిన ప్రమాదంలో మోటారు సైక్లిస్ట్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సింహాచలం నుంచి నగరంలోకి వెళ్తున్న కారు అదుపుతప్పి నగరం నుంచి సింహాచలం వైపు వెళ్తున్న మోటారు సైక్లిస్ట్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో మోటారు సైకిల్ కారు ముందు భాగంలోకి దూసుకుపోయింది. గాయపడిన వ్యక్తి ఎక్కడి వాడన్నది తెలియరాలేదు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న అధికారులు

విశాఖపట్నం: సత్యం కూడలి నుంచి గురుద్వార్‌కు వెళ్లే జాతీయ రహదారిపై నాలుగున్నరేళ్ల బాలుడు శనివారం ఉదయం ఆందోళనగా తిరుగుతుండడంతో ఓ ఆటోడ్రైవర్ గమనించి ఆ చిన్నారిని ద్వారకా పోలీసులకు అప్పగించారు. ఆ బాలుడు తన పేరు తప్ప ఇతర విషయాలేవీ చెప్పలేకపోవడంతో సీఐ రాంబాబు వాట్సప్ ద్వారా అన్ని పోలీసుస్టేషన్లకు ఫొటో, వివరాలు పంపారు. అలాగే చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జిల్లా బాలల సంరక్షణ అధికారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ బాలుడు మద్దిలపాలెంలోని మంగాపురం కాలనీకి చెందిన మదీనా వల్లీ, వభునీషా దంపతుల కుమారుడు సబ్బీగా తెలిసింది. దీంతో తల్లిదండ్రులు పీఎస్‌కు చేరుకోగా బాలుడిని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం సమక్షంలో పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. తన కుమారుడిని పిఠాపురం కాలనీలోని స్కూలు వద్ద దించి వచ్చానని, ఎలాగో తప్పిపోయాడని సబ్బీ తండ్రి వల్లీ తెలిపారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అడపా సత్యరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

ఆరిలోవ: క్రీడల వల్ల శారీరక దృఢత్వం సమకూరి తద్వారా మానసికోల్లాసం కలుగుతుందని రెండో వార్డు మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు అన్నారు. తోటగరువు మురళీకృష్ణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు శనివారం ఆయన బహుమతులు ప్రదానం చేశారు. తోటగరువు ఉన్నత పాఠశాల మైదానంలో గ్రేటర్ ఒకటి, రెండు, మూడు వార్డులకు చెందిన 12 జట్ల మధ్య కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో తోటగరువు ఎ, బి టీమ్‌లు రన్నర్, విన్నర్‌గా నిలిచాయి. మూడో స్థానంలో బాలాజీ నగర్‌కు జట్టు నిలిచింది. ఈ సందర్భంగా సన్యాసి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆసక్తి ఉన్న క్రీడాల్లో రాణించాలని సూచించారు.

నిర్వాహకుడు మొల్లి అప్పలరాజు మాట్లాడుతూ మంచి క్రీడాకారు లను ఎంపి చేసి వివిధ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందజేస్తున్నట్లు చెప్పారు. తోట గరువుతోపాటు జిల్లాకు గుర్తింపు తెచ్చే లక్ష్యంతోనే ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తోటగరువు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డానియల్ కుమార్ పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న సన్యాసిరావు

శిక్షణతో స్వయం ఉపాధి

లయన్స్ కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో నిర్వహణ
తయారీ, విక్రయాల ద్వారా ఆర్థిక ఆసరా

రామ్‌నగర్ : రామ్‌నగర్ లయన్స్ కమ్యూనిటీ సెంటర్ ప్రోత్సాహంతో లయన్స్ కో-ఆర్డినేటర్ పి.మణి ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఉపాధి శిక్షణ అందిస్తున్నారు. వస్తు తయారీలో వారికి శిక్షణ అందించడమే కాకుండా ప్రదర్శనశాల ఏర్పాటు చేసి విక్రయాల ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూతనందిస్తున్నారు. ఈ సెంటర్‌లో ప్రతి నెలా మూడురోజుల పాటు వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలకు ఇంట్లో వినియెగించే అలంకార వస్తువుల తయారీ, కుట్టు అల్లికల ఉచిత శిక్షణ అందించి, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నారు.వీటితో పాటు శిక్షణ పొందిన గ్లాస్ పెయింటింగ్, లిక్విడ్ ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ ,క్రిస్టల్ ఆర్ట్స్, ఫొటో ఫ్రేమ్స్, వాటర్ ఫాల్స్, జ్యూట్ బ్యాగ్స్, జీన్ క్లాత్ బ్యాగ్స్ తయారు చేయడంలో శిక్షణ అందించి, ప్రదర్శన ద్వారా వాటి విక్రయాలు జరుపుతున్నారు. ఏటా లయన్స్‌క్లబ్ సంస్థ సౌజన్యంతో మహిళలు తయారు చేసిన వస్తువులను హస్తకళా ప్రదర్శన పేరుతో ప్రదర్శనలో వుంచుతారు. మూడు రోజుల ప్రదర్శనలో వారు తయారు చేసిన వస్తువులు అమ్మకాలు జరుపుతారు.







ఆనందంగా ఉంది



శిక్షణ ద్వారా వస్తు తయారీ నేర్చుకున్నాను. వాటిని ప్రదర్శన లో కొనుగోలు చేయడమే కాకుండా వస్తువుల తయా రీని మెచ్చుకోవడం ఆనం దంగా ఉంటుంది.

-శాంతి, శిక్షణ పొందిన మహిళ

మహిళలకు ఆర్థిక చేయూత



ప్రతి నెలా ఉచితంగా శిక్షణ అందిస్తాం. వారు తయారు చేసిన వస్తువులతో హస్తకళా ప్రదర్శన ఏర్పాటు చేస్తాం. వస్తువుల విక్రయం ద్వారా వారికి ఆర్థిక చేయూతతో పాటు వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందుతుంది.

-పి.మణి, కో-ఆర్డినేట్

అమ్మకాలు బాగుంటున్నాయి..



నిశ్చ తార్థం ఉంగరాల ట్రే, పుసుపు, కుంకుమ ప్యాకెట్ల ట్రేల తయారీ, కీచైన్ లు తయారు చేస్తున్నాను. వాటి అమ్మకాలు బాగుంటున్నాయి.

- జయలక్ష్మి, శిక్షణ పొందిన మహిళ

కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు



అనేక వస్తువుల తయారీతో పాటు చీరలు, బ్లౌజ్‌లపై పెయింటింగ్ వేయడం నేర్చుకున్నాను. వాటిని కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు.

- దివ్య, శిక్షణ పొందిన మహిళ

నేడు ఎర్నిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలోని అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు అమ్మవారి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గవర రమణ తెలిపారు. ఆదివారం అమ్మవారికి ప్రీతికరమైనరోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నందున ఉదయం 5గంటలకే ఆలయం తెరిచి ఉంచుతున్నామన్నారు. భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, రద్దీకి అనువుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

18న లక్ష కుంకుమార్చనలు

జ్ఞానాపురం: దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని 18వ తేదీన అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించనున్నట్టు ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం కాను న్న అర్చనల్లో ఏ ప్రాంతం మహిళలైనా హాజరుకావ చ్చునన్నారు. వంద రూపాయలు చెల్లించే భక్తులకు పూజసామ గ్రిని దేవస్థానం సమకూరుస్తుం దన్నారు. ఆసక్తి గల భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

నేడు తెలుగు శోభాయాత్ర

మురళీనగర్ : తెలుగుభాష పరిరక్షణకు కృషి చేస్తున్న పండితులు, భాషాభిమానులతో ఆదివారం ఉదయం ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుంచి వుడా పార్కు వరకు ర్యాలీ నిర్వహించనున్నట్టు ఉపాధ్యాయ ఉద్యమనేత జి.సింహ్రాదిఅప్పడు తెలిపారు. ప్రజా, ఉపాధ్యాయు, విద్యార్థి సంఘాలు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

సింహాచలం : వరాహలక్ష్మీ నృసింహస్వామికి శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ సేవ చేశారు. ఆర్జిత సేవల్లో భాగంగా వారానికి ఒకసారి ప్రతి శనివారం సాయంత్రం ఆలయ ఆస్థాన మండపంలో దీనిని నిర్వహిస్తారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సింహాసనంపై ఉంచారు. స్వామివారికి హారతలు అర్పించిన అనంతరం భక్తులు ఆస్థానమండపం స్తంభాలకు ఏర్పాటు చేసిన దీపపు కుందెలలో వేయి దీపాలను వెలిగించారు.



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న సీఐ రాంబాబు, జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

సీతంపేట : సత్యం కూడలి నుంచి గురుద్వార్‌కు వెళ్లే జాతీయ రహదారిపై నాలుగున్నరేళ్ల బాలుడు శనివారం ఉదయం ఆందోళనగా తిరుగుతుండడంతో ఓ ఆటోడ్రైవర్ గమనించి ఆ చిన్నారిని ద్వారకా పోలీసులకు అప్పగించారు. ఆ బాలుడు తన పేరు తప్ప ఇతర విషయాలేవీ చెప్పలేకపోవడంతో సీఐ రాంబాబు వాట్సప్ ద్వారా అన్ని పోలీసుస్టేషన్లకు ఫొటో, వివరాలు పంపారు.

అలాగే చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జిల్లా బాలల సంరక్షణ అధికారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ బాలుడు మద్దిలపాలెంలోని మంగాపురం కాలనీకి చెందిన మదీనా వల్లీ, వభునీషా దంపతుల కుమారుడు సబ్బీగా తెలిసింది. దీంతో తల్లిదండ్రులు పీఎస్‌కు చేరుకోగా బాలుడిని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం సమక్షంలో పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. తన కుమారుడిని పిఠాపురం కాలనీలోని స్కూలు వద్ద దించి వచ్చానని, ఎలాగో తప్పిపోయాడని సబ్బీ తండ్రి వల్లీ తెలిపారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అడపా సత్యరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెరిగిన ఉల్లి, తగ్గిన ఆనప ధరలు

ఈ వారం మార్కెట్ సమీక్ష

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న హోల్ సేల్ కూరగాయల మార్కెట్లోని ఈ వారం విక్రయించిన కూరగాయల్లో ఉల్లి ధర పెరిగింది. ఈ సరకు మహారాష్ట్ర నుంచి దిగుమతి అవుతోంది. ప్రస్తుతం తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లో పండుతున్న ఈపంటకు ప్రస్తుతం సీజన్. అయితే ఈ ఏడాది ఈ పంటరైతుల చేతికందలేదు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు మహారాష్ట్ర సరకునే తరలిస్తున్నారు. కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు కొద్దిరోజులుగా అంతంత మాత్రంగానే ఉల్లి దిగుమతి అవుతోంది. ఈ శనివారం 50 టన్నుల ఉల్లిపాయలు దిగుమతి అయ్యాయి. వాస్తవానికి కనీసం 100 టన్నుల సరకు అవసరం. అందుకు భిన్నంగా సగానికి సగం సరకు మాత్రమే దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ ఏర్పడింది. పదికిలోల ఉల్లిపాయల ధర 280గా పలికింది. విజయనగరం జిల్లాకు చెందిన మానాపురం, రామభద్రపురంతో పాటు రాజమండ్రి, హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఆనపకాయపాదులు జోరందుకున్నాయి. గత కొద్దిరోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు ఆనపకాయలు విరివిగా పండడంతో రై తులు వీటిని ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. దీనిలో భాగంగా జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు శనివారం 50 కిలోలు పట్టే వంద బస్తాల ఆనపకాయలను రైతులు తరలించారు. ఇతర కూరగాయలు యథావిధిగా దిగుమతి అవడంతో వేలం మధ్య పోటీ లేక విక్రయ .దర తగ్గింది. శనివారం పదికిలోల ధర వంద రూపాయలు దాటలేదు.

ఇతర కూరగాయల ధరలిలా ఉన్నాయి...

25కిలోల టమాటా రూ.1,000, పదికిలోల కాలీఫ్లవర్ రూ.200, క్యాబేజీ రూ.100, వంకాయలు రూ.150, మరోరకం రూ.200, చేమ రూ.250, కంద రూ.300, క్యారెట్ రూ.300, బీట్‌రూట్ రూ.300, పచ్చిమిర్చి రూ.350, అల్లం రూ.450, దొండ రూ.350, బెండకాయలు రూ.200, బీన్స్ రూ.450, బరబాటీ రూ.360, బీర రూ.350, పొటల్స్ రూ.400, కాకర రూ.250, ఆగాకర రూ.350, దోసకాయలు రూ.150, మునగకాడలు రూ.400 ధర పలికింది.




ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా నియమక పత్రం అందుకుంటున్న సురేష్ సోమయాజులు

బీజేపీ కన్వీనర్‌గా సురేష్ సోమయాజులు

సీతమ్మధార : బీజేపీ ఉత్తర నియోజకవర్గం కన్వీనర్‌గా డాక్టర్ సురేష్ సోమయాజులు నియమితులయ్యారు. ఆయన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. బీజేపీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు, ఎంపీ కె.హరిబాబు, బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్రకు సురేష్‌సోమయాజులు కృతజ్ఞతలు తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు

మురళీనగర్ : మురళీనగర్ పరిసర ప్రాంతాల్లోని వైష్ణవ ఆలయాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కప్పరాడ వైభవవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం నుంచి స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం ఉట్టి కొట్టె కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. జీవీఎంసీ 38వ వార్డు శ్రీనివాసనగర్‌లోని శ్రీకృష్ణ భగవానుడి ఆలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీకృష్ణని కాలనీలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించనున్నారు. మురళీనగర్ వర్మ కాంప్లెక్స్‌బ్రహ్మకుమారి ఈశ్వరవిశ్వవిద్యాలయం ప్రాంగణం వద్ద వేడుకలను నిర్వహించనున్నట్టు మురళీనగర్ బ్రాంచ్ ఇన్‌చార్జి బీకే అపరంజి తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5:30 గంటలకు చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు ఉంటాయని, ప్రతిభ చూపిన బాలబాలికలకు చిరుకానుకలు అందజేస్తామని తెలిపారు.

నేడు సిమెంటు రేకుల పంపిణీ

తాటిచెట్లపాలెం : హుద్‌హుద్ తుఫాన్ బాధితులకు 35వ వార్డులో టీఎస్సార్ సేవాపీఠం ఆధ్వర్యంలో పలువురికి ఆదివారం సిమెంటు రేకులు అందజేయనున్నట్టు కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. తుఫాన్ బాధితులు తగిన ఆధారాలు చూపి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బాలుడికి గాయాలు

తాటిచెట్లపాలెం : జాతీయ రహదారిపై కప్పరాడ వద్ద శనివారం ఉదయం ఆటో ఢీకొనడంతో బాలుడు గాయపడ్డాడు. ప్రయాణికులతో వస్తున్న ఆటో రోడ్డు దాటుతున్న కె.శేఖర్ (8)ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

అక్కయ్యపాలెం.. దుర్గంధ భరితం



డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలు

అక్కయ్యపాలెం : వివిధ హోటళ్ల నుంచి వెలువడుతున్న వ్యర్థాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోవడంతో మురుగు నీరు ప్రవహించే అవకాశం లేక దుర్గంధం వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలో ఉన్న భోజన హోటళ్లు, టిఫిన్ దుకాణాల నిర్వాహకులు వ్యర్థాలను కాలువల్లోనే పడేస్తున్నారు. జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది కాలువల్లో పూడికలు తీయకపోవడంతో వ్యర్థాలు రోజుల తరబడి ఉండిపోవడంతో కుళ్లి దుర్వాసన వెలువడుతున్నది. దీంతో మురుగు నిలిచిపోయి ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయని, వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంతేగాకుండా డ్రైనేజీల్లో వస్తున్న వ్యర్థాలతో పాటు వనస్పతి, నూనె రోడ్డుపైకి రావడంతో వాహనాలు అదుపుతప్పి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు అంటున్నారు. పాదచారులు కూడా రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలోనే కాకుండా మిగతా ప్రాంతాల్లో ఉన్న హోటళ్ల నిర్వాహకులు రహదారులుపై, కాలువలో వ్యర్థాలు పడేస్తున్నారని ఆయా ప్రాంతాల వాసులు అంటున్నారు. దీన్ని అధికారులు నియంత్రించాలని కోరుతున్నారు.

వైశాఖీస్పోర్ట్సు పార్కులో నడక పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న స్పోర్ట్సు కమిటీ సభ్యులు

మురళీనగర్ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైశాఖీస్పోర్ట్సు పార్కులో శనివారం నిర్వహించిన నడక పోటీలు ఉత్సాహంగా సాగాయి. నాలుగు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 80మందికి పైగా వాకర్స్ పాల్గొన్నారు. ఈ పోటీలను పోందురూ మునిరెడ్డి, పార్కు ఉపాధ్యక్షుడు సనపల వరప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. 65 ఏళ్లకు పైబడిన వారి విభాగంలో ఐసీ శర్మ, బీఎస్ఎన్ రెడ్డి, జేజే నాయుడు, 60 ఏళ్లకు పై బడిన విభాగంలో బీవీ శ్రీరామ్మూర్తి, ఎన్.హరనాథ్, ఎం.రామకృష్ణ, 45 ఏళ్లకు పై బడిన విభాగంలో బి.శ్రీనివాస్, ఎ.రమణమూర్తి, బి.సత్యం, 35 ఏళ్లకు పైబడిన వారి విభాగంలో ఆర్.జయభీమ్, ఎల్వీ సుధాకర్, ఆర్వీకె చక్రవర్తి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి మంగళవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్టు వరప్రసాద్ తెలిపారు. ఈ పోటీలను జోగినాయుడు, కె.త్రిపురసుందరరావు, జయకృష్ణ, నారాయణరావు పర్యవేక్షించారు.

సీతంపేటలో నేలకొరిగిన వృక్షం


సీతంపేట బజార్‌రోడ్డులో నెలకొరిగిన వృక్షం

సీతంపేట : నగర పరిధి 13వ వార్డులోని సీతంపేట బజార్ రోడ్డులో శ్రీకృష్ణమందిరానికి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన గల పెద్ద చెట్టు శనివారం తెల్లవారుజామున నెలకొరిగింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. విద్యుత్తు వైర్లు తెగిపోయాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో జీవీఎం సీ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ డేవిడ్ జీవరత్నం ఆధ్వర్యంలో చెట్టు కొమ్మలను తొలగించారు. విద్యుత్తు శాఖ సిబ్బంది సరఫరాను పునరుద్ధరించారు.


చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

చంద్రన్న బీమా పేదలకు వరం

సీతమ్మధార : చంద్రన్న బీమా పథకం పేదలకు మంచి వరమని, ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. నగర పరిధి 13వ వార్డులో ఇటీవల మృతి చెందిన ఇ.అప్పయ్యమ్మ, షేక్ నాగూర్ కుటుంబ సభ్యులకు శనివారం సీతమ్మధారలో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఈ పథకం ద్వారా లభించిన పరిహారం రూ.25 చొప్పున అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టిన బృహత్తర పథకం ఇది అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు సుహాసినీఆనంద్, బీజేపీ ఉత్తర నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ సురేష్ సోమయాజులు, టీడీపీ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి మోహన్, నారల బాలకృష్ణ, ఇసరపు వెంకట లక్ష్మి, బార్నాన సంజీవ్‌కుమార్, కమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న సీఐ రాంబాబు, జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

సీతంపేట : సత్యం కూడలి నుంచి గురుద్వార్‌కు వెళ్లే జాతీయ రహదారిపై నాలుగున్నరేళ్ల బాలుడు శనివారం ఉదయం ఆందోళనగా తిరుగుతుండడంతో ఓ ఆటోడ్రైవర్ గమనించి ఆ చిన్నారిని ద్వారకా పోలీసులకు అప్పగించారు. ఆ బాలుడు తన పేరు తప్ప ఇతర విషయాలేవీ చెప్పలేకపోవడంతో సీఐ రాంబాబు వాట్సప్ ద్వారా అన్ని పోలీసుస్టేషన్లకు ఫొటో, వివరాలు పంపారు.

అలాగే చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జిల్లా బాలల సంరక్షణ అధికారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ బాలుడు మద్దిలపాలెంలోని మంగాపురం కాలనీకి చెందిన మదీనా వల్లీ, వభునీషా దంపతుల కుమారుడు సబ్బీగా తెలిసింది. దీంతో తల్లిదండ్రులు పీఎస్‌కు చేరుకోగా బాలుడిని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం సమక్షంలో పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. తన కుమారుడిని పిఠాపురం కాలనీలోని స్కూలు వద్ద దించి వచ్చానని, ఎలాగో తప్పిపోయాడని సబ్బీ తండ్రి వల్లీ తెలిపారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అడపా సత్యరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తెలుగు శోభాయాత్ర

మురళీనగర్ : తెలుగుభాష పరిరక్షణకు కృషి చేస్తున్న పండితులు, భాషాభిమానులతో ఈ నెల 13న ఉదయం ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుంచి వుడా పార్కు వరకు ర్యాలీ నిర్వహించనున్నట్టు ఉపాధ్యాయ ఉద్యమనేత జి.సింహాద్రిఅప్పడు తెలిపారు. ప్రజా, ఉపాధ్యాయు, విద్యార్థి సంఘాలు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాకు న్యాయం చేయండి

- డీ పట్టా భూముల వేలంపై కృష్ణరాయపురం రైతుల గగ్గోలు
- హౌసింగ్‌బోర్డు తీరుపై ఆవేదన
- గతంలో సేకరించిన భూమికి ఇప్పటికీ అందని పరిహారం

పెందుర్తి : హౌసింగ్ బోర్డు అధికారుల తీరుతో కృష్ణరాయపురం రైతులు గగ్గోలు పెడుతున్నారు. భూసేకరణ చేపట్టి పరిహారం చెల్లించకుండానే ఆ స్థలంలో ఇళ్లు నిర్మించి విక్రయించేశారు. ఇప్పుడు రైతుల డీ పట్టా భూములను స్వాధీనం చేసుకుని వాటిని వేలం వేశారు. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పైసా పరిహారం చెల్లించకుండానే కోర్టులో భూసేకరణ సొమ్ములు చెల్లించామని మభ్యపెట్టి విలువైన స్థలాలు కొట్టేసిన హౌసింగ్ బోర్డు తమకు అన్యాయం చేసిందని, తమకు న్యాయం చేయాలని కృష్ణరాయపురం రైతులు ప్రాధేయపడుతున్నారు.

కృష్ణరాయపురంలోని సర్వే సంఖ్య 28లో ఉన్న 1 నుంచి 6 వరకు సబ్ డివిజన్ కలిగిన సుమారు 3 ఎకరాల 50సెంట్లు వ్యవసాయ భూమిని ఇళ్ల నిర్మాణం కోసం 1986లో రైతుల నుంచి సేకరించారు. అయితే ఈ భూసేకరణను రైతులు వ్యతిరేకించడంతో హౌసింగ్ బోర్డు అధికారులు సేకరించిన భూముల హక్కుదారులకు ఇవ్వవలసిన నష్ట పరిహారాన్ని కోర్టుకు చెల్లించింది. అయితే బాధిత రైతులు ఈ పరిహారాన్ని తీసుకోలేదు. హౌసింగ్ బోర్డు స్వాధీనం చేసుకున్న భూములను వెనక్కు ఇచ్చేయాలని రైతులు న్యాయపోరాటం చేస్తున్నారు. హౌసింగ్ అధికారులు మాత్రం ఆ స్థలంలో ఇళ్లు నిర్మాణం చేపట్టి విక్రయించేశారు.

డీ పట్టా భూముల వేలం

పైసా పరిహారం చెల్లించకుండా వ్యవసాయ భూముల్లో ఇళ్లు నిర్మించి విక్రయించిన హౌసింగ్ అధికారులు ఇప్పుడు సాగు కోసం ఇచ్చిన డీ పట్టా భూములను కూడా వేలం వేశారు. కృష్ణరాయపురంలోని సర్వే సంఖ్య 28-1028-11లో 0-50 సెంట్లు 1978లోనే స్థానికంగా కొందరి రైతులకు డీపట్టా భూమి ఉంది. ఈ భూమిని హౌసింగ్ అధికారులు వేలం వేశారు. ఈ భూమిని ప్లాట్లుగా విభజించి గజం 33వేల బహిరంగ వేలం వేయడాన్ని రైతులు తప్పుపడుతున్నారు. రైతుల స్వాధీనంలో ఉన్న భూమిని హౌసింగ్ బోర్డు అధికారులు ఏవిధంగా వేలం వేస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్, సిట్‌కు ఫిర్యాదు చేస్తామని బాధిత కృష్ణరాయపురం రైతులు తెలిపారు.


పత్రాలు చూపుతున్న బాధిత రైతులు


హౌసింగ్ బోర్డు వేలం వేసిన భూమి

పైసా పరిహారం దక్కలేదు



కృష్ణరాయపురంలో మా స్వార్జితమైన భూమిని స్వాదీనం చేసుకున్న హౌసింగ్ బోర్డు అధికారులు ఇప్పటివరకు పైసా పరిహారం చెల్లించలేదు. భూసేకరణను వ్యతిరేకించడంతో మాకు నోటీసులు జారీ చేయకుండానే కోర్టులో మీ పరిహారం సొమ్ము చెల్లించేశామన్నారు. అప్పటి నుంచి న్యాయపోరాటం చేస్తున్నాం.

– నంబారి పైడయ్య, బాధిత రైతు

డీ పట్టా భూమి వేలం వేశారు



రైతులకు సాగు హక్కు ఉన్న డీపట్టా భూములను హౌసింగ్ బోర్డు బహిరంగ వేలం వేసింది. గజం 33 వేలకు విక్రయించే ప్రయత్నం చేసింది. గతంలో సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించలేదు ఇప్పుడు మా అనుభవంలో ఉన్న డీ పట్టా భూములను వేలం వేశారు. రైతులు అన్యాయం అయిపోయారు.

– దాక పెదఅప్పలనాయుడు, బాధిత రైతు

రైతులకు న్యాయం చేయండి



హౌసింగ్ బోర్డు తీరుతో అన్ని విధాల రైతులు అందరం నష్టపోయాం. భూ సేకరణ వల్ల నష్టపోయిన రైతుల వారసులకు కూడా ఇప్పటికి పరిహారం లేదు. కోర్టులో చెల్లించామంటున్నారు. న్యాయస్థానంలో సంప్రదిస్తే అటువంటి ఏమిలేదంటున్నారు. ఇప్పుడు డీపట్టా భూములను వేలం వేశారు

– దాకారపు.రాజు, బాధిత రైతు

చురుగ్గా రహదారి విస్తరణ


పనులు నిర్వహిస్తున్న దృశ్యం

లంకెలపాలెం : జీవీఎంసీ 56వార్డు పరిధి లంకెలపాలెం కూడలిలో చేపట్టిన రహదారి విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. జాతీయ రహదారి కావడంతో కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో విస్తరణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా 20 రోజులు కిందట రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించారు. విద్యుత్ స్తంభాలను కూడా తొలగించి వేరే చోట ఏర్పాటు చేశారు. విస్తరణ పనులను త్వరతిగతిన పూర్తి చేసి రహదారిని అందుబాటులోకి తెస్తామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు.

పాల దిగుబడి పెంచే బాధ్యత సొసైటీ అధ్యక్షులదే

విశాఖ డెయిరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి

సబ్బవరం,రూరల్ : పాలు దిగుబడులు పెంచే బాధ్యతను సొసైటీ అధ్యక్షులు తీసుకోవాలని ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్, విశాఖ డెయిరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి అన్నారు. మండలంలోని ఇరువాడలో ఉన్న బల్క్‌కూలర్ సెంటర్‌లో శనివారం పాడి రైతులకు బీమా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమాకుమారి మాట్లాడుతూ ప్రతి పాల సేకరణ కేంద్రం వద్ద నోటీసు బోర్డు పెట్టి డెయిరీ రోజు వారీ కార్యక్రమాలు దానిపై రాయాలన్నారు. అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలన్నారు. పాడి పశువుల ఆరోగ్యం పట్ల రైతులు శ్రద్ధ వహించాలన్నారు. కొత్తగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశువులు చనిపోయిన రైతులు 31 మందికి 'జనశ్రీ' పథకంలో రూ.7.94 లక్షలు, మృతి చెందిన రైతుల కుటుంబా సభ్యులుకు 'పాడి రైతుల సంక్షేమ పథకం' నుంచి 14 మందికి రూ.3.15 లక్షలు, మరో రైతుకు రూ.50 వేలు చెక్కులను ఆమె అందజేశారు. శరగడం శంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం కేవీ ప్రసాద్, యూనిట్ మేనేజర్ భూలోకనాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు ఆదిరెడ్డి పోతుబాబు తదితరలు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న పిల్లా రమాకుమారి

పరవాడ ప్రాంతంలో భారీ వర్షం

పరవాడ: మండల కేంద్రం పరవాడ, పరిసర ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటకుపైగా వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కొద్ది రోజులుగా ఎండలతో అల్లాడిపోయిన ప్రజానీకం వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. భారీ వర్షం కురవడంతో పలు చోట్ల రహదారులపై నుంచి నీరు పారింది. బంగ్లా జంక్షన్, మండల పరిషత్ జంక్షన్ కూడళ్లలో ఉన్న గోతుల్లో నీరు చేరి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. శనివారం కురిసిన వర్షం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


పరవాడలో వర్షం కురుస్తున్న దృశ్యం

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



సబ్బవరం,రూరల్ : మండల కేంద్రం గోపాలనగర్‌లో కృష్ణాష్టమి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 14న కృష్ణాష్టమిని పురస్కరించుకుని స్థానిక గోపాలకృష్ణ మందిరాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు సుందరంగా అలంకరిస్తున్నారు. 13వ తేదీ ఆదివారం రాత్రి కలశ ప్రతిష్ట, 9 గంటలకు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 14న ఉదయం ఆరు గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. శ్రీ రేజేటి అప్పలనర్సింహాచార్యులతో గోపూజ, శ్రీకృష్ణ లీలలు ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు శ్రీ కృష్ణ వేషధారణ పోటీలు, ఆరు గంటలకు ఉట్టి సంబరం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

గరుడాళ్వర్ విగ్రహ పునఃప్రతిష్ఠ


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పెందుర్తి : స్థానిక వెంకటాద్రి శిఖరంపైన వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ధ్వజస్తంభం ప్రాంగణంలో నిర్మించిన ఆలయ మడపంలో గరుడాళ్వార్ విగ్రహం పునఃప్రతిష్ఠ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎంఎస్ రాజు నేతృత్వంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానాజుచార్యులు శాస్త్రోక్తంగా కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు వెంకటేశ్వరుని మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు చేశారు. విశేష అర్చనలు చేసి అఖండ హారతులిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఘనంగా ఖడ్గమాల పంచోపచార పూజ


పూజ చేస్తున్న మహిళలు

పెందుర్తి : మండలంలోని గుర్రమ్మపాలెంలో సమరసత ఫౌండేషన్, శ్రీవిద్యా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలొ శనివారం ఖడ్గమాల పంచోపచార పూజలు నిర్వహించారు. స్థానిక సీతారామాలయంలో జరిగిన కార్యక్రమంలో దేవీపురం నుంచి విచ్చేసిన ఎన్ మహేశ్వరి అమ్మ, కందర్ప రమ, అనంతలక్ష్మి, ఎం. రాధ పర్యవేక్షణలో 60 మంది మహిళలు సామూహిక ఖడ్గమాల పంచోపచార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరీఅమ్మ శ్రీచక్ర విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ఎన్ మూర్తి, ధర్మప్రచారక్ ఎ.రామకృష్ణ, సర్పంచ్ అక్కిరెడ్డి అర్జునమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుఖవాసి అశ్విని పాల్గొన్నారు.

శ్రీకృష్ణ వేషధారణ పోటీలు రేపు

పెందుర్తి : కృష్ణాష్టమి సందర్భంగా బాలగోకులం కమిటీ ఆధ్వర్యంలో పెందుర్తిలోని గౌరీ కల్యాణ మండపంలో ఈనెల 14న బాల గోకులం శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నారు. ఐదు, ఆరు, తొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు కమిటీని సంప్రదించవలెను.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

ఎంఆర్ వ్యాక్సిన్‌కు పడిగాపులు

వైద్య సిబ్బంది కొరతతో ఇబ్బందులు

ఆస్పత్రుల్లోనూ జాప్యం



ఎంఆర్ వ్యాక్సిన్ కిట్

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో వ్యాక్సిన్లు వేయించుకోవడం కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి తట్టు, రుబెల్లా వ్యాధుల నియంత్రణకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేయాలని నిర్ణయించాయి. కానీ అధికారుల పర్యవేక్షణ లో పం వలన ఈ వ్యాక్సిన్లు ఆస్పత్రులకు పరిమితమవుతున్నాయి అయితే కొన్ని ఆస్పత్రుల్లో కూడా ఈ వ్యాక్సిన్లు వేయడంలో జాప్యం చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వారికి ఈ వ్యాక్సిన్ వేయాలి. అంగన్‌వాడీ కేంద్రాలు, సామాజిక భవనాలలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచాలి. అయితే సిబ్బంది కొరత వలన అంగన్‌వాడీ కేంద్రాలలో, సామాజిక భవనాలలో ఈ వ్యాక్సిన్లు ఉంచడం లేదు. ఈ ప్రాంతంలో ఉన్న శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రిలో మాత్రమే ఉంచారు. అయితే ఇ క్కడ కూడా సమస్య ఉండడం వలన ఈ వ్యాక్సిన్ల కోసం వచ్చిన వారికి సకాలంలో వేయడం లేదు. ఈ వ్యాక్సిన్ వేయడానికి ప్రత్యేక సిబ్బంది లేకపోవడం వలన ఉన్న సిబ్బందితోనే ఈ వ్యాక్సిన్ వేయించాలి. కానీ ఆ సిబ్బంది ఆస్పత్రిలో వివిధ పనులు ఉండడం వలన వచ్చిన వారికి వ్యాక్సిన్ వేయలేకపోతున్నారు. దీంతో వ్యాక్సిన్‌కు వచ్చిన వారికి పడిగాపులు తప్పడం లేదు.

అధికారులు దృష్టి సారించాలి



ఎంఆర్ వ్యాక్సిన్లు ప్రతి ఏరియాలో వేయాల్సి ఉండగా ఆస్పత్రికే పరిమితం చేసి వేస్తున్నారు. అక్కడికి వెళ్లి వ్యాక్సిన్ వేసుకోవాలంటే చాలా సమయం పడుతుంది. సమయం పట్టినప్పటికీ ఆ రోజుకు వ్యాక్సిన్ వేస్తారో లేదో కూడా తెలియని పరిస్థితి. అందువలన అధికారులు దీనిపై దృష్టి సారించాలి.

సత్యవతి, ఏకేసీ కాలనీ

ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాం



తట్టు, రుబెల్లా వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ అందని ద్రాక్షలా ఉంది. ఈ వ్యాక్సిన్‌ను తమ పిల్లలకు వేయించడానికి ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాం. మళ్లీమళ్లీ తిరగాల్సి వస్తున్నది.

వరపల మహేష్, ఏకేసీ కాలనీ

సామాజిక భవనాల్లో ఉంచాలి



తట్టు, రుబెల్లా వ్యాధి నిరోదక టీకాలు అన్ని చోట్ల అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. అన్ని సామాజిక భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటా యి. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి.

పల్లేటి సత్తిబాబు, ఏకేసీకాలనీ

తరువాత రమ్మంటున్నారు..



ఎంఆర్ వ్యాక్సిన్ కోసం మా పిల్లను పట్టుకొని రెండు, మూడు రోజులుగా ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాం. కానీ వ్యాక్సిన్ వేయలేదు. ఎందుకని ప్రశ్నిస్తే సిబ్బంది కొరత ఉందని...తరువాత రమ్మని పంపేస్తున్నారు. ఇది దారుణంగా ఉంది.

టాంకాల బారతి ఏకేసీ కాలనీ



ర్యాలీలో పాల్గొన్న పొదుపు సంఘాల మహిళలు

పద్మనాభనగర్‌లో స్వచ్ఛభారత్ ర్యాలీ

గోపాలపట్నం: స్థానిక పద్మనాభనగర్‌లో ఎస్ఎల్ఎఫ్-2 డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీ శనివారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల గౌరవ అధ్యక్షుడు ఎన్.సోములు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం, డ్రై పాటిండచం, తడిపొడి చెత్త వేరుచేయడం వంటి విషయాల్లో మహిళలు పూర్తిగా అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా శ్రద్ధ చూపడంతోపాటు బాధ్యతగా చేపట్టడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యాధుల నివారణకు ముఖ్య కారణమైన దోమల వ్యాప్తిని అరికట్టాలంటే పరిసరాల పరిశుభ్రతే ముఖ్యమని, ముఖ్యంగా మహిళలు పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పర్చుకుని పరిసరాల పరిశుభ్రతకు నడుంబిగిస్తే స్వచ్ఛనగరాల్లో విశాఖ ప్రథమస్థానం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఏ.నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు కనకలక్ష్మి, ఏ.పద్మావతి, వరలక్ష్మి, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఆడిటోరియం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తున్న టీడీపీ నాయకులు

66వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం: నగర పరిధి 66వ వార్డు ఇందిరానగర్ మోద కొండమ్మ ఆలయ ప్రాంగణంలో రూ.13 లక్షలతో నిర్మించనున్న ఆడిటోరియం నిర్మాణం పనులను వార్డు టీడీపీ నేతలు శనివారం శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి కేవీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు కృషితో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారని, కొండవాలు ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

సింహాచలం : వరాహలక్ష్మీ నృసింహస్వామికి శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ సేవ చేశారు. ఆర్జిత సేవల్లో భాగంగా వారానికి ఒకసారి ప్రతి శనివారం సాయంత్రం ఆలయ ఆస్థాన మండపంలో దీనిని నిర్వహిస్తారు. దీనిలో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక సింహాసనంపై ఉంచారు. దేవస్థానం నిర్ణయించిన రూ.250 చెల్లించి పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి స్వామివారికి షోడశోపచారాలతో పూజలు చేశారు.




ఆటోను ప్రారంభిస్తున్న గణబాబు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు

గోపాలపట్నం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. నగర పరిధి 68వ వార్డుకు చెందిన పలువురు నిరుద్యోగులకు బీసీ కార్పొరేషన్ నుంచి మంజూరైన ఆటోలను గణబాబు చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్ని విధాల ఆదుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేస్తుందని, అదేవిధంగా ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

గెడ్డల ఆధునికీకరణతో సత్ఫలితాలు

నాగేంద్రకాలనీ గెడ్డ పనులు పూర్తి

మెరుగుపడిన డ్రైనేజీ వ్యవస్థ


ఆధునికీకరణకు ముందు దుర్భరంగా ఉన్న గెడ్డ(ఫైల్)


ఆధునికీకరణ తరువాత..

గోపాలపట్నం: దశాబ్దాల కాలంగా దుర్భరంగా ఉన్న కొత్తపాలెం గ్రామంలోని నాగేంద్రకాలనీ ప్రధాన గెడ్డ ఆధునికీకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. దశాబ్దాల క్రితం కొండవాలు నీరు వెళ్లే గెడ్డవాగు గోపాలపట్నం పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో మురుగునీటి గెడ్డగా మారింది. అయితే దశాబ్దాల కాలం నుంచి ఉన్న ఈ గెడ్డను ఆధునీకరించే పనులు చేపట్టకపోవడంతో పూడికతో నిండి గెడ్డ దుర్భరంగా మారింది. గెడ్డ పరిసర ప్రాంతాల్లో గల మంచినీటి బావులు కూడా మురుగునీటి బావులుగా మారాయి. దీంతో గెడ్డ పరిసర ప్రాంతాల్లో గల మంచినీటి బావుల నీరు వినియోగించే వారికి చర్మ వ్యాధులు కూడా రావడంతో చాలా కాలంగా జనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో గెడ్డ ఆధునీకరణ చేపట్టాలని చాలా ఏళ్లుగా జనాలు కోరుతున్నా అధికారులుగాని, నేతలు గాని స్పందిచలేదు. కాగా ఏడాది క్రితం పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు గ్రామంలో పర్యటించిన సమయంలో గెడ్డ ఆధునీకరణ చేపట్టాలని స్థానికులు విన్నవించిగా దశలవారీగా ఆధునికీకరణ చర్యలు చేపట్టనున్నట్టు హామీఇచ్చారు. ఈ మేరకు కొత్తపాలెం అండర్‌పాత్‌వే నుంచి నాగేంద్రకాలనీ కూడలి వరకూ గత ఏడాది రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టి కొంతమేర ఆధునీకరణ పనులు చేపట్టారు. కాగా నాగేంద్రకాలనీ కూడలి నుంచి సుమారు 75 మీటర్ల వరకూ రూ.17లక్షలతో ఇటీవల ఆధునీకరణ పనులు చేపట్టారు. ప్రస్తుతం ఈ పనులు పూర్తికావచ్చాయి. అయితే గతంలో వర్షా కాలంలో చాలా ఇబ్బందులు పడిన స్థానికులు గెడ్డ ఆధునికీకరణ తరువాత ఇబ్బంది లేకపోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కుటౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటోనగర్	9030939948

భౌ బోయ్ కుక్కలు



ప్రజలు బెంబేలు
వెంటపడి మరీ గాయపరుస్తున్న వైనం

చొరవ చూపని అధికారులు

అగనంపూడి: జీవీఎంసీ 56, 57 వార్డుల పరిధి అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీలతోపాటు పరిసర ప్రాంత గ్రామాల్లో వీధి కుక్కలు విజృంభిస్తున్నాయి. గుంపులు, గుంపులుగా సంచరిస్తూ కంటపడితే దాడి చేసి గాయపరుస్తున్నాయి. వెంటపడి తరుముతున్నాయి. దీంతో ఇళ్లల్లో నుంచి బయటకు రావాలంటే ప్రజలు హడలిపోతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు జీవీఎంసీ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపడుతుండడంతో కుక్కలు ఆగడాలకు హద్దే లేకుండాపోయింది. ముఖ్యంగా అగనంపూడి, పెదమడక, సాయినగర్‌కాలనీ, శాంతినగర్, శ్రీనువాసనగర్, కొండయ్యవలస, దిబ్బపాలెం, డొంకాడ, పినమడక, గల్లావానిపాలెం, శనివాడ, ఉప్పర కాలనీ, ఫార్మాసిటీ పునరావాస కాలనీల్లో కుక్కలు తాకిడి ఎక్కువగా వుంది. గత ఏడాది ఫార్మాసిటీ కాలనీలో కుక్కలు ఒకే రోజు పదిమంది చిన్నారులపై దాడి చేసి గాయపరిచిన సంగతి తెలిసిందే. చిన్నారులను, వృద్ధులను బయటకు పంపాలంటే భయమేస్తుందని స్థానికులు హడలిపోతున్నారు.

చీకటి పడితే ప్రధాన కూడళ్లల్లో గుంపులు, గుంపులుగా కుక్కలు సంచరిస్తూ దారిన వచ్చే పోయే వారిని గాయపరుస్తున్నాయి. దీనికి తోడు పూర్తి స్థాయిలో వీధిలైట్లు వెలగకపోవడంతో తమ ఇళ్లకు వెళ్లాలంటే భయమేస్తుందని పలువురు పేర్కొన్నాంటున్నారు. కుక్కల నియంత్రణకు అధికారుల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

దాడిచేసి గాయపరుస్తున్నాయి

గొల్లవిల్లి అప్పారావు, పాతఅగనంపూడి



గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తూ వెంటపడి దాడి చేసి గాయపరుస్తున్నాయి. నిత్యం కాలనీల్లో ఎక్కడో ఒక చోట కుక్కలు దాడి చేస్తున్నాయి.

అధికారులు చర్యలు తీసుకోవాలి

తలారి సన్యాసిరావు, అగనంపూడి



వీధి కుక్కల నియంత్రణకు జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో కుక్కల సంఖ్య పెరిగిపోయింది. ఎక్కడ చూసినా కుక్కల గుంపులే కనిపిస్తున్నాయి.

ఆరాధన

సత్తెమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పెదగంట్యాడ: బానోజీ కాలనీ గ్రామ దేవత సత్తెమ్మతల్లి అమ్మవారు పండుగ ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో అమ్మవారికి మంగళస్నానం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు దొడ్డి రమణ, సూరిశెట్టి శివ, మద్దాల అప్పారావు, డీవీ జగదీష్, రొయ్య విశ్వనాథం, మంత్రి మంజుల, కోటి, సన్యాసి నాయుడు, నరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వెంకటేశ్వరుడుకి శ్రావణమాస పూజలు



పెదగంట్యాడ: వెంకటాద్రి కొండపై కొలువైయున్న కల్యాణవెంకటేశ్వరాలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని స్వర్ణాభరణాలతో అలంకరించి నిత్యపూజలతోపాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త తిప్పల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని కాలభైరవ ఆలయంలో శనివారం భైరవస్వామికి మకరతోరణం, నేత్రాలంకరణ పూజలు నిర్వహించారు. కొన్ని ఏళ్ల క్రితం స్వయంగా ఏర్పడిన కాలభైరవ స్వామి ఆలయంలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించుకునేందుకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. అమావాస్య, పౌర్ణమి రోజుల్లో విశేష పూజలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి టి.కనకమహాలక్ష్మినాయుడు, కె.శ్రీనివాసరావు, పి.కృష్ణ, ఎస్.కార్తీక్, వి.సింహాచలం, ఎస్ఎస్.బెహరా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో స్వాతంత్ర దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్టు యాజమాన్యం ప్రకటించింది. స్టీల్‌ప్లాంట్ సెక్టర్-2లోని త్రిష్టా మైదానంలో వేడుకలను నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని యాజమాన్యం ప్రకటించింది. ఉక్కు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు హాజరుకావాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

నేడు నిర్వాసితుల సమావేశం

అగనంపూడి: జీవీఎంసీ 56వ వార్డు పరిధి ఫార్మాసిటీ పునరావాస కాలనీలో నిర్వాసితుల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసినట్టు నిర్వాసిత నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారని చెప్పారు ఫార్మాసిటీ పునరావాస కాలనీల నుంచి నిర్వాసితులంతా హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

అగనంపూడి: పెదమడక, ఉక్కు నిర్వాసిత గ్రామాల ఆరాధ్య దైవం పైడిమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి విశేష వస్త్రాలంకరణ, విశేష పుష్పార్చన, సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశామని వివరించారు.

ఊరటనిచ్చిన వర్షం

గాజువాక టౌన్: వేడివాతావరణంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్న తరుణంలో శనివారం మధ్యాహ్నం వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో ప్రజలు ఊరట చెందారు. కొద్దిరోజులుగా ఎండతీవ్రత అధికంగా ఉండడంతో వేడివాతావరణాన్ని తట్టుకోలేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇటువంటి తరుణంలో వర్షం పడడంతో సంతోషించారు.

ఉన్నత ఆలోచనలతో బంగారు భవిష్యత్తు

అగనంపూడి: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించి రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లవ్‌యో పుష్ అధినేత లక్ష్మణన్‌కృష్ణమూర్తి పేర్కొన్నారు. విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అండ్ ప్లానింగ్ అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు లక్ష్మణన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. విజ్ఞాన్ సీఈవో పవన్‌కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడంలో విజ్ఞాన్ సంస్థలు ముందున్నయన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ సౌత్ రీజియన్ చైర్మన్ అఖిలేశ్, ప్రదీప్, ప్రిన్సిపాల్ శేషారావు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణన్‌కృష్ణమూర్తి

ప్లాంట్ ప్రగతిలో ఉద్యోగులు కీలకం

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల నిరంతర శ్రమ వల్లే ప్లాంట్ ప్రగతిపథంలో పయనిస్తోంది. సీఎంఎం విభాగాధిపతి బీకే మహంతి అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో చేరి పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు శనివారం విభాగాధిపతి లాంగ్ సర్వీసు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సీనియర్ ఉద్యోగులు జూనియర్ ఉద్యోగులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిరికి వెంకట చిన్నంనాయుడు, వాసు, కెఎంఎల్.రావు తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న బీకే మహంతి

వేయి చేతుల గణపతి విగ్రహం పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకో ఫ్రెండ్లీ వేయి చేతుల భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు రాకేష్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన వేయి చేతుల వినాయక విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాకేష్ మాట్లాడుతూ దేవరాపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏపీఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నియంత్రణలో ప్రతి ఒక్కర్నీ భాగస్వామ్యం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. 29న సాయంత్రం 7గంటల నుంచి 8గంట వరకు ప్రజలందరూ విద్యుత్ వాడకం నిలిపివేసి సహకరించాలని పిలుపునిచ్చారు. భాగస్వామ్యం కావాలనుకునే వారు 7095233883 నంబరులో సంప్రతించాలని కోరారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

పాతఅగనంపూడి కోనేరు అభివృద్ధి చర్యలు

అగనంపూడి: కోనేరు అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పాతఅగనంపూడి సమీపంలోని కోనేరును శనివారం నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరు అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేశామన్నారు ఈఈ వెంటబలిరెడ్డి నాగేశ్వరరావు, చిత్రా కనకరాజు, మామిడి నరసింగరావు, కడవల వెంకటరమణ, పలకా అచ్యుత్, లోవరాజు, తదితరులు వున్నారు.

'గుర్తింపు ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి'

అగనంపూడి: ఉక్కు గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని టీఎన్‌టీయూసీ శ్రామిక సంఘం అధ్యక్షుడు కరణం సత్యారావు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన టీఎన్‌టీయూసీ శ్రామిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు యూనియన్‌కు కాలం చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డ పైడిరాజు, కత్తి ముత్యాలు, నర్సింగరావు, బొడ్డ రమణ, కోన సత్యం, మహలక్ష్మినాయుడు, శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అప్పారావు జన్మదిన వేడుకలు

కూర్మన్నపాలెం: వడ్లపూడిలో జిల్లా టీడీపీ బీసీ సెల్ కోశాధికారి డీవీ అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు అభిమానిగా 1976 నుంచి టీడీపీలో ఉంటూ సేవలు అందిస్తున్నానన్నారు. పేదల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.